27-7Pg1exHMNWJQE.qxd:27-7Pg1exHMNWJQE.qxd 1/1/02 7:04 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

27-7-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 178 పేజీలు: 12 వెల: 6.50



సైన్యం బలోపేతానికే అగ్నిపథ్: ప్రధాని మోడీ

యేటా 2.5% పెరుగుతున్న కేన్సర్ కేసులు: నడ్డా

5లో




శుక్రవారం లడఖ్‌లో కార్గిల్ అమరవీరుల యుద్ధస్మారకం వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# ఆ కుట్రలు తిప్పికొడతాం

## కార్గిల్ నుంచి పాక్‌కు ప్రధాని మోడీ హెచ్చరిక

## విజయ్ దివస్ సందర్భంగా అమర జవాన్లకు నివాళులు

**లడఖ్, జులై 26:** గత చరిత్ర నుంచి పాకిస్థాన్ ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని ప్రధాన మంత్రి దుయ్యబట్టారు. ఉగ్రవాదాన్ని అణచివేసి శత్రువు లకు ధీటైన బదులిస్తామని హెచ్చరించారు. దేశం కోసం ప్రాణాలను పణంగాపెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కార్గిల్ 25వ విజయదివస్‌ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లడఖ్‌వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించిన అమరజవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. 'గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృతప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణ పాఠాలు నేర్చుకోలేదు. సరికదా..ఉగ్రవాదం,

>>2

# ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేటి సాయంత్రం ఢిల్లీ వెళ్లారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం సాయంత్రంతో ముగియడటంతో ఆయన డిల్లీకి వెళ్లారు. రాత్రి 8 గంటలకు వన్ జన్ పథ్ రోడ్డుకు చేరుకుంటారు. రాత్రి అక్కడే బస చేస్తారు. ఈ నెల 27న డిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి అయోగ్ సమావేశం జరగనుంది. ఈ సమావేశం సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. ఏపీకి సంబంధించిన అంశాలపై సమావేశంలో చంద్రబాబు ప్రస్తావించనున్నారు. పోలవరం ప్రాజెక్టు, కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణంపై చంద్రబాబు మాట్లాడనున్నట్లు సమాచారం సమావేశం ముగిసిన తరువాత ప్రధాని నరేంద్ర మోడీ సహా, పలువురు కేంద్ర మంత్రులతో చంద్రబాబు భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఎవరెవరితో భేటీ అవుతారనే విషయంపై అధికారిక సమాచారం లేదు. శనివారం సాయంత్రం చంద్రబాబు తిరిగి విజయవాడ చేరుకోనున్నారు.



శుక్రవారం అర్ధరాత్రి తర్వాత (భారత కాలమాన ప్రకారం) ప్యారిస్‌లో అట్టహాసంగా జరిగిన ఒలింపిక్ క్రీడల ప్రారంభోత్సవ దృశ్యాలు

# అట్టహాసంగా ఒలింపిక్స్ ఆరంభం

## ప్యారిస్ వీధుల్లో ఒలింపిక్ క్రీడాభిమానుల సంబరాలు

**ప్యారిస్,జులై 26:** ప్రపంచవ్యాప్తంగా వచ్చిన దేశాల క్రీడాకారుల పతాక మార్చ్‌తో ఒలింపిక్స్ క్రీడలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ ఇతర క్రీడాభిమానులు, క్రీడాప్రముఖులతో ప్యారిస్‌లోని ఒలింపిక్స్ స్టేడియం నిండిపోయింది. ముందుగా ప్రపంచదేశాలను చుట్టివచ్చిన ఒలింపిక్‌క్రీడాజ్యోతితో వేదికవద్ద ఉన్న ఒలింపిక్స్ టార్చ్‌ను వెలిగించారు. అనంతరం ఆయా దేశాలక్రీడాకారుల బృందాలు ఒకదాని వెంట ఒకటిరావడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. 16 రోజులపాటు జరిగే ఈక్రీడలను తిలకించేందుకు కూడా భారీ సంఖ్యలోనే క్రీడాభి మానులు వచ్చారు. మొత్తం 10,500

PARIS 2024

>>2

# ఆర్థిక అరాచకం సృష్టించిన వారిని వదలం

## గత ఐదేళ్లలో లెక్కకు మించిన ఆర్థిక నేరాలు: డి.సిఎం పవన్



**విజయవాడ.జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆర్థికంగా అరాచకత్వాన్ని సృష్టించిన ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు.గత అయిదేళ్ళకాలంలో అవకాశం ఉన్న అన్నిరంగాల్లో లెక్కకు మించిన ఆర్థిక నేరాలు జరిగాయన్నారు. ఇసుకదోపడి.మైనింగ్ తవ్వకాలు,ఇతరరత్రా అనేక ఆర్థిక నేరాలు జరిగాయన్నారు. ఇసుకను అడ్డుపెట్టుకుని రూ.కోట్లు సంపాదించుకునారన్నారు.యంత్రాలను వినియోగించడంతప్పని ప్రశ్నించిన వారిని చిత్రహింసలుకు గరిచేసిందన్నా ప్రతి ఆర్థిక నేరానికి బాధ్యులుగా ఉన్న ఏ ఒక్కరిని వదిలిపెట్టమన్నారు.నేరస్తులు ఏ స్థాయిలో ఉన్నా వారిపై ఉపేక్ష ఉండదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికి ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసారు.పవన్ ఈ అంశాలపె మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు

>>2

# లక్షలకోట్ల అప్పుల్లో మునిగాం

## గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ధ్వంసం చేసి వెళ్లింది..

## అమరావతిలో అభివృద్ధి కొనసాగి ఉంటే రూ.3 లక్షల కోట్ల ఆస్తి

## సూపర్‌సిక్స్‌లోని అన్ని హామీలు అమలు చేస్తాం

## ఎపికి పూర్వవైభవం తెస్తాం: సిఎం చంద్రబాబు

## గత ఆర్థిక అవకతవకలపై శ్వేతపత్రం విడుదల



**విజయవాడ.జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల అభిష్టానికి అనుగుణంగా, వారికిచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ దేశంలో అత్యంత శక్తివంతమై రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌ను నిలుపుతామని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. వైకాపా హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై శాసనసభలో ఆయన శ్వేతపత్రం విడుదల చేశారు. పలు అంశాలను ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్: ద్వారా వివరించారు. తమపై ప్రజల పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయబోమని చంద్రబాబు తెలిపారు.విభజన జరిగినప్పుడు చాలా సమస్యలు వచ్చాయి. గతంలో పింఛన్లు కూడా రావనే పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో ఆదాయం తక్కువ వస్తోంది. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఏపీకి 46శాతం, తెలంగాణకు 54 శాతం ఆదాయం వచ్చింది. కంపెనీలు, ఆస్తులు హైదరాబాద్‌లో ఉన్నాయి. పునర్వి భజన చట్టంలోని షెడ్యూల్ 9,10 సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. సేవల రంగం అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. సేవల రంగం తెలంగాణకు వెళ్తే ఏపీకి వ్యవసాయం వచ్చింది. రాష్ట్రానికి సుదీర్ఘ తీర ప్రాంతం ఉండటం కలిసొచ్చే అంశం. అభివృద్ధి చేస్తే ఏపీ కూడా తెలంగాణతో సమానంగా ముందుకెళ్తుంది. నాకు పేరొస్తుందని పట్టిసీమను సరిగా నిర్వహించలేదు. పోలవరం పూర్తిచేస్తే ప్రతి ఎకరాకు సాగు నీరందుతుంది. రూ. 1.667 కోట్లు ఖర్చు చేసి పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేశాం. పట్టిసీమ పూర్తి చేయడం వల్ల రూ.44 వేల కోట్ల ఆదాయం వచ్చింది. నాకు పేరొస్తుందని వైకాపా పాలనలో పట్టిసీ మను కూడా సరిగా నిర్వహించలేదు. విజయవాడ, రాజమహేంద్రవరం, తిరువతి, కడప విమానాశ్రయాలు అభివృద్ధి చేశాం. రాష్ట్రంలో 8 లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చాం. విశాఖ-చెన్నై, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేశాం. ఎన్ని ఇబ్బందులున్నా గతంలో సంక్షేమానికి బడ్జెట్‌లో 34 శాతం ఖర్చు చేశాం పోలవరం ప్రాజెక్టు కోసం రూ.11,762 కోట్లు కేటాయించాం. తెదేపా అధికారంలో కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది. పోలవరంపై కేంద్రం నిపుణుల కమిటీ వేసింది. ప్రాజెక్టుకు ఇబ్బందులు లేకుండా ఉండాలంటే కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని వారు సూచించారు. ఇప్పుడు రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ కట్టాల్సిన పరిస్థితి.న్యూ ఎపిక్ సెంటర్ ద్వారా అమరావతి అభివృద్ధి చేస్తాం. గత అభివృద్ధి కొనసాగితే ఏపికి రాజధాని నిలయంగా మారేది. అమరావతికి 30 వేల మంది రైతులు 34,400 ఎకరాలు ఇచ్చారు. రాజధానిలో అభివృద్ధి కొనసాగి ఉంటే రూ.3 లక్షల కోట్ల ఆస్తి, 7లక్షల ఉద్యోగాలు వచ్చేవి. అమరావతికి పూర్వ వైభవం తీసుకొస్తాం. గతంలో పరిశ్రమల ద్వారా 7.72 లక్షల ఉద్యోగాలు సృష్టించాం. వేగంగా అభివృద్ధి చెందే రాష్ట్రాల్లో రెండో స్థానంలో నిలిచాం. తలసరి ఆదాయం 13.2 శాతానికి తీసుకురాగలిగాం. గత ఐదేళ్లలో వ్యవసాయంలో వృద్ధి రేటు 5.7 శాతం, సేవల రంగంలో 2 శాతం తగ్గింది. వృద్ధి రేటు 13.5 నుంచి 10.5 శాతానికి పడిపోయింది.దీంతో జీఎస్‌డీపీ కంట్రిబ్యూషన్

>>2

# అసెంబ్లీ నిరవధిక వాయిదా

## సభ్యుల సహకారానికి స్పీకర్ ధన్యవాదాలు



**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు శుక్ర వారం నిరవధికంగా వాయిదా పడ్డాయి,16వ శాసనసభ మొదటి సమా వేశాలు ఈ నెల 22న ప్రారంభమయ్యాయి.తొలిరోజు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడారు.తొలి రోజు సమావేశాలకు ఎన్డీఏ కూటమి విపక్షంగా ఉన్న వైకాంగ్రెస్ పార్టీ నల్లకండువాలతో హాజ రయి,కొద్ది సేపు గవర్నర్ ప్రసంగం జరుగుతుండగా ప్రభుత్వ హింసాత్మక విధానాలకు పాల్పడుతుండంటూ నినాదాలను కొద్దిసేపటి తరువాత వాకౌట్ చేసారు. తరువాత సమావేశాలకు హాజరు కాలేదు.సమావేశాలను నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థికంశాలపై శ్వేత పత్రం విడుదల చేసిన అనంతరం ఆయనతో పాటు పలువురు శాసనసభ్యులు,మంత్రులు ఆ అంశంపై చర్చిం చారు. అనంతరం సభను నిరవధికవాయిదా వేస్తున్నట్లు స్పీకరు అయ్యన్న పాత్రుడు ప్రకటించారు.సభ అయిదు రోజులు జరిగితే రెండవ రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెబుతూ ప్రతిపాదించిన తీర్మానంపై చర్చించారు.ల్యాండ్ టైటిలింగ్ రద్దు, ఆరోగ్య విశ్వవిద్యాలయానికి డాక్టర్ ఎన్టీఆర్ పేరును తిరిగి మార్చు చేసే తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. వీటీనీ సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. సభలో మద్యం పాలసీ,శాంతి భద్రతలు,ఆర్థికశాఖలపై చంద్రబాబు శ్వేత పత్రాలు విడుదల చేసారు. గత అయిదేళ్ళలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని రాష్ట్ర ప్రజలకు తెలిపేందుకే శ్వేత పత్రాలు విడుదల చేసినట్లు ప్రకటించారు.సభ నిరవధిక వాయిదా సందర్భంగా స్పీకరు అయన్నపాత్రుడు ఈ సమాచారాన్ని వెల్లడించారు.మొత్తం 27గంటల 28 నిమిషాలపాటు సభ కార్యక్రమాలు జరిగాయని వెల్లడించారు. శాసనసభలో సభ్యులు 26 ప్రశ్నలు ప్రభుత్వానికి సంధించారు. అందులో స్వల్పవ్యవధి ప్రశ్న

>>2

# నీతి ఆయోగ్ భేటీ నేడే

## బిజెపియేతర సిఎంలు డుమ్మా

**న్యూఢిల్లీ,జులై 26:** స్వాతంత్ర్యం సిద్ధించి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా మార్చే లక్ష్యంతో ఉన్న మోడీ సర్కారు మూడోసారి పాలనచేపట్టిన తర్వాత మొదటిసారిగా జరగనున్న నీతి ఆయోగ్ పాలకవర్గ సమావేశానికి బిజెపియేతర ముఖ్యమంత్రులు డుమ్మా కొడుతున్నారు. ఎక్కువగా ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ఆధ్వర్యంలో ఉన్న రాష్ట్రాల సిఎంలే గైర్హాజరు అవుతున్నారు. ఒక్క బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాత్రమే ఈ సమావేశంలో పాల్గొంటామని రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తామని చెపుతున్నారు. ఇప్పటికే ఆమె ఢిల్లీకి చేరుకున్నారు. ఇక కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సిఎం సుఖ్వీందర్‌సింగ్ సుఖు,తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిలు కూడా తాము నీతి ఆయోగ్ సమావేశా నికి హాజరుకావడంలేదని ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాలపట్ల పక్షపాతం చూపించారని వారు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా

>>2

# పాఠశాలలో గోడ కూలి విద్యార్థి మృతి

## బాధితులను ఆదుకుంటామని అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి లోకేష్



మహేంద్ర (ఫైల్)

**నెల్లూరు,జులై 26 ప్రభాతవార్త-విద్య:** పాఠశాల ఆవరణలో గోడ కూలి విద్యార్థి మృతి చెందిన విషాద సంఘటన శుక్రవారం నెల్లూరు నగరంలో చోటు చేసుకుంది. బాధితులు,పోలీ సులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు నగరంలోని ఇస్కాన్‌సిటీ ప్రాంతంలో అపార్ట్ మెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తూ కొత్తపాళెం గురవయ్య, రూపలు జీవనం సాగిస్తున్నారు. వీరికి కొత్తపాళెం సందీప్, మహీంద్ర ఇద్దరు పిల్లలు, మహీంద్రా నెల్లూరు నగరంలోని బివినగర్‌లో గత చిన్న కెవిఆర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం పాఠశాలకు వెళ్లిన మహీంద్ర తోటి స్నేహితులతో కలిసి ఆడుకుం టున్న సమయంలో పాఠశాల ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న అదనపు గదుల గోడ, సన్‌సెడ్ కూలి విద్యార్థి మహే ంద్ర తలపై పడటంతో సంఘటనా స్థలంలోనే విద్యార్థి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా సమ గ్రశిక్ష ఏపీసీ ఉషారాణి, ఆర్డీఓ మలోలా, తెలు గుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గును కుల కిషోర్‌లు సంఘటా స్థలాన్ని పరిశీలించి మృతుని కుటంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మృతుని కుటుంబానికి అన్నీ విదాలా ఆదుకునేల చర్యలు తీసుకుంటామని నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ సంఘటన

>>2



# హామీలు అమలు చేయని సిఎం చంద్రబాబు

## జగన్ విమర్శ

**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అసమర్థ స్థితిలో ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఉన్నారని వైకాంగ్రెస్ పార్టీ నేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.తమ పార్టీ ఇండియా కూటమితో జత కట్టడం లేదన్నారు.ఢిల్లీలో తాము జరిపిన

>>2

# గడపగడపలో కన్నీటి వ్యథలు

## గోదావరి-శబరి వరదలతో సర్వంకోల్పోతున్న నిర్వాసితులు

## పోలవరం పరిహారమే పరిష్కారం

## కుదేలైన వ్యవసాయం-యేటా వందల కోట్ల నష్టం

యస్.కె.యం.జాని/చింతూరు

**చింతూరు జూలై 26 ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురవుతున్న నిర్వాశితుల కన్నీటిగాథలు కోకొల్లలు. గోదావరి-శభరి నదుల వరదలతో ప్రతి ఏటా సర్వం కోల్పోతూ నరకం చూస్తున్న ఇక్కడి ప్రజల జీవితాల్లోకి పాలకులు ఒక్కసారి తొంగిచూసి,ఇక్కడ మీరు ఉండి ఉంటె మీకు ఎంత బాధ అనిపిస్తూందో ఒక్కసారి మానవత్వంతో ఆలోచించండి.వరదలు వచ్చి ఊళ్ళపై పడితె.పిల్లా పాపలతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకోని బ్రతుకుజీవుడా అంటూ ఎగువ ప్రాంతాలకు తరలిపోయి గుక్కెడి గంజి నీళ్ళకు కూడా గతిలేక బురదనీటితో ఆకలితీర్చుకున్న కుటుంబాల కన్నీటి గాథలెన్నో ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం కోల్పోయి,ఉన్న ఇంటిని,సాకిన ఊరిని,అన్నంపెట్టిన భూములను వదులుకోని ఎక్కడికో తరలివెళ్ళటానికి మానసికంగా సిద్దంగా ఉన్న ఒక్కో నిర్వాశిత కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించటం ఒక్కటే పరిష్కార మార్గం.నిత్యం వరదలతో నరకం చూస్తున్న నిర్వాశితులు కుటుంబాలకు న్యాయం చేయటం ,వారి జీవితాల్లో వెలుగులు నింపి వారికి పునఃజన్మ ప్రసాదించినట్టె .పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వీలిన మండలాలు అటంకా కూడదు అనే లక్ష్యంతో రాష్ట్రవిభజనలో పట్టుబట్టి ఏడు మండలాలను ఎపిలో కలుపుకున్న చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా



వరదలో సర్వం కోల్పోయిన ఓ గ్రామం(ఫైల్)

>>2

27-7pg2exHMNWJQE.qxd:27-7pg2exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1





శుక్రవారం సుల్తాన్‌పూర్‌లో జిల్లా కోర్టుకు హాజరవుతున్న కాంగ్రెస్ నేత రాహుల్

# అసెంబ్లీ నిరవధిక వాయిదా

>> ఒకటిగా పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు మూడు ప్రకటనలు చేసినట్లు తెలిపారు.రెండు బిల్లులు ప్రవేశపెట్టగా,అవి సవ్యల వర్గంతో ఆమోదం పొందినట్లు వివరించారు.మొత్తం శాసనసభలో 68 మంది సభ్యులు ప్రసంగించారని వెల్లడించారు.344 నిబంధన కింద ఒక చర్చ సాగిందన్నారు.ఇక ఏపీ శాసనసభలో ప్రశ్నోత్తర సమయంలో అత్యంత ఆసక్తికరంగా సాగింది.ప్రభుత్వ నిర్మాణాల్లో ఇక్కు అనే అంశంపై ఎంఎల్‌ఏ పెన్మెత్స విష్ణుకుమార్‌రాజు,విశాఖలో హుద్‌హుద్ తుఫాను బాధితులకు ఇళ్లపై ఎంఎల్‌ఏలు పిజివిఆర్ నాయుడు, వెలగపూడి రామకృష్ణబాబు, దేవాదాయ భూముల పరిరక్షణపై ఎంఎల్‌ఏ వంశీకృష్ణరాజు, నిత్యావసర వస్తువుల ధరలపై దాసరి సుధ,తాటిపర్తి చంద్రశేఖర్,రాష్ట్రంలో 50 ఏళ్ళుదాటిన ఎస్సీ,బీసీ,మైనార్టీలకు పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చెపట్టిందాదు,మల్లవల్లి పారిశ్రామికవాడపై ఎంఎల్‌ఏ యార్లగడ్డ వెంకట్రావు,ప్రభుత్వ ఆస్తుల్లో సిబ్బంది. ఆత్య వసర మందుల కొరతపై బత్తుల రామకృష్ణ, గ్రామ పంచాయతీలకు 14వ,15వ ఆర్థిక నిధులపై కూన రవికుమార్, చింతమనేని ప్రభాకర్, బీవీ విజయకుమార్, గొండు శంకర్, గౌరు చరితారెడ్డి. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల సదస్సుపై వెలగపూడి రామకృష్ణబాబు,పీజీవీఆర్ నాయుడులు ప్రశ్నించారు. ఇవేకాకుండా ఆయుదు రోజుల వివిధ అంశాలపై తీర్మానం చేసిన సందర్భంలోనే అనేకంశాల్లో స్పీకరు తెలు గును ఉపయోగించారు.తీర్మానాలకు ఆమోదం లభించినప్పుడు" అవునన్నారు.అవునన్నారు.అందరు అవునన్నారు,ఆమోదించడమైందంటూ "ఆయన వ్యాఖ్యానించడంతో సభ్యులు హర్షధ్వనాలు చేసారు.

## హామీలు అమలు చేయని సిఎం చంద్రబాబు

>> ధర్నాకు కాంగ్రెస్ రాలేదన్నారు.శుక్రవారం మాజీ సీఎం జగన్ తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ శ్వేతపత్రాలపై తీవ్రంగా స్పందించారు.వైటిపేపరు వ్యవహారం ఒక చేతగాని తనానికి నిదర్శనం అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నుంచి తప్పించుకోవడానికే రాష్ట్రం అప్పులు ఆయిందని కట్టుకథలు ఆజీవల చంద్రబాబు ఎక్కువగా చెబుతూ వస్తున్నారు. రాష్ట్రానికి రూ.14లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని గ్లోబెల్ తరహా ప్రచారం చేస్తూ సంక్షేమ పథకాలను పక్కకు పెట్టాలని చూస్తున్నారన్నారు.52 రోజులుగా రాష్ట్రం పూర్తిగా వైఫల్యం చెందిందా ? తిరోగమనంలో వెళ్లిందా ? అని ప్రశ్నించారు.ప్రశ్నించే స్వరం ఉండకూడదనే రీతిలో చంద్రబాబు పాలన ఉందన్నారు.బడ్జెట్ కూడా రెగ్యులర్ విధానంలో ప్రవేశపెట్టలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.

## అట్టహాసంగా ఒలింపిక్స్ ఆరంభం

>> మందికిపైగాక్రీడాకారులు రాగా మిలియన్లకొద్దీ అభిమానులుక్రీడలను వీక్షించేందుకు ముందునుంచే ప్యారిస్‌కు చేరుకున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం, ఇజ్రాయిల్ గాజిస్ట్రిప్ వివాదాలమధ్య భద్రత కొరవడుతుందని భావించారు. అందుకువిరుద్ధంగానే ఫ్రెంచ్ ఎలైట్ స్పెషల్ ఫోర్స్ సిబ్బంది మొత్తం ఆప్రాంతానిన తమ అదుపులోకి తీసుకుని భద్రతను పర్యవేక్షిస్తున్నారు. మొత్తంగా 3.20 లక్షల మందికిపైగా టికెట్లు టీసుకున్నారు. సీనీనది తీరంలో ఈఫిల్ టవర్‌వద్దనే వాలిబాల్‌నుప్రారంభిం చనున్నారు. ఈసారి ఒలింపిక్స్ లో రెఫ్యూజీ టీమ్‌కూడా పాల్గొంది.

# లక్షలకోట్ల అప్పుల్లో మునిగాం

>> రూ.6.94 లక్షల కోట్లు తగ్గింది. రాష్ట్రానికి వచ్చే ఆదాయం కూడా రూ.76,195 కోట్లు తగ్గిపోయింది.ఇసుక అక్రమాల ద్వారా రాష్ట్రానికి రూ.7వేల కోట్లు గనుల దోపిడీ ద్వారా రూ.9,750 కోట్ల నష్టం జరిగింది. పోలవరం పూర్తయి ఉంటే రూ.45 వేల కోట్ల ఆదాయం వచ్చేది. గత ప్రభుత్వం కేంద్రం పథకాలను సరిగా వినియోగించలేదు. స్థానిక సంస్థలకు కేంద్రం కేటాయించిన నిధులను మళ్లించారు. స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు చేశారు. 33 విభాగాల్లో ఉన్న రూ.4,700 కోట్లు మళ్లించారు. స్పెషల్ మార్జిన్ పేరుతో రూ.20,676 కోట్లు ఏపీఎస్‌బీసీఎల్‌కు మళ్లించారు. ఏలర్‌టీటీ పెట్టి రూ.14,275 కోట్లు మళ్లించారు. 15 ఏళ్ల ఆదాయం మళ్లించేందుకు ఏలర్‌టీటీ పెట్టారు. విశాఖపట్నంలో రూ.1,942 కోట్ల విలువైన ఆస్తులు తాకట్టు పెట్టారు. దాదాపు రూ.40 వేల కోట్ల విలువైన ఆస్తులను కబ్జా చేశారు. స్థానిక సంస్థల నుంచి రూ.3,142 కోట్లు, డిస్కంల నుంచి రూ.2,66 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగుల సేవింగ్స్ రూ.5,243 కోట్లు మళ్లించారు" అని చంద్రబాబు వివరించారు.ప్రజల జీవన ప్రమాణాలను ఏ విధంగా పెంచాలనేది ఆలోచిద్దామని సభ్యులను ఉద్దేశించి సీఎం అన్నారు. ప్రపంచంలోని ఉత్తమ విధానాలను అవలంబిద్దామని వినూత్నమైన విధానాలతో రాష్ట్రాన్ని బాగుచేద్దామని చెప్పారు. "ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్‌లోని అన్ని హామీలను అమలు చేస్తాం. అటు కేంద్రం ప్రభుత్వ సాయం. ఇటు మనం కూడా కష్టపడి ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ముందుకెళ్తాం. గత పాలకులు రాష్ట్రానికి ఎంత అన్యాయం చేశారో ప్రజలకు తెలియాలి. అందుకే శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఏపీని మళ్లీ రీబిల్డ్ చేయాలి. ప్రజలు పెట్టిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా మనమంతా అనునిత్యం పనిచేయాలి" అని సీఎం కోరారు. ఏపీ నుంచి తెలంగాణను విభజన సమయంలో ఏపీకి వస్తున్న రూపేణా అందిన ఆదాయం 46 శాతం అని వెల్లడించారు. అదే సమయంలో 58 శాతం జనాభా ఉంది. అక్కడినుంచి సమస్యలు ప్రారంభం అయ్యాయని, అప్పులు హైదరాబాదులో ఉండిపోయాయని వివరించారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10 లోని అంశాలు ఇప్పటికి పరిష్కారం చేసుకోలేకపోయామని చంద్రబాబు చెప్పారు. 2014 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తలసరి ఆదాయం రూ.95 వేలుగా ఉంది. విభజన తర్వాత ఏపీ తలసరి ఆదాయం రూ.93,903. అదే సమయంలో తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104కి పెరిగింది. ఆయా రంగాల్లో గత ప్రభుత్వం చేసిన అప్పులు మనమే తీర్చాలి.కొన్ని రంగాల్లో దశాబ్దన్నర పాటు బకాయిలు చెల్లిస్తునే ఉండాలన్నారు.2018 నాటికి ఇంధన మిగులు రాష్ట్రంగా ఏపీ ఉంది.2019-24 మధ్య ఏపీ ఇంధనరంగానికి రూ.1,29,503 కోట్లు నష్టం జరిగింది. ఇసుక,ఖనిజ సంపదను కొల్లగొట్టడం ద్వారా రూ.19వేల కోట్ల నష్టం వచ్చిం దన్నారు.అస్తవ్యస్త ఇసుక విధానంతో 20లక్షల మంది భవన నిర్మాణ కార్మికు ఉపాధి కోల్పోయారు. మునుపెన్నడు జరగని విధంగా బిల్లు చెల్లింపుల కోసం దాదాపు 25000 కేసులు దాఖలయ్యాయన్నారు.అనేక కేసుల్లో అధికారులపై వ్యక్తిగత హాజరు.అరెస్ట్ వారెంట్లతో కూడిన ధిక్కార కేసులు నమోదైన ఫలితంగా బ్యూరోక్రసీని అవమానించడం .వారిని బలిపశువులను చేయడంతో పాటు పరిపాలనా యంత్రాంగాన్ని పూర్తిగా నిరుత్సాహ పరిచారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మిళిత వృద్ధి రేటు 8.1శాతానికి పడిపోయిందన్నారు. రెవెన్యూ వ్యయం 7.8శాతం నుండి 10.5శాతానికి పెరిగిం దన్నారు.మూల ధన వ్యయం వృద్ధి దారుణంగా 26.4శాతం నుండి 3.4శాతానికి క్షీణించింది. ప్రజాస్వామ్యాన్ని పునస్థాపించడానికి,ఆర్థికవ్యవస్థను తీర్చుతో ప్రజాహిత ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి రాష్ట్రంలో 58లక్ష మంది ప్రజలు మాపైన సంకల్పానికి అభినందించాల్సి ఉందన్నారు.ఈ సంక్షోభసమ యంలో రాష్ట్రం తన పూర్వవైభవాన్ని తిరిగి పొందడంలో ఇది సహాయపడుతుందన్నారు.గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు సభలో ప్రకటించారు. తూర్పు, పశ్చిమగోదావరి, కోనసీమ అంబేద్కర్ జిల్లా,కాకినాడ, ఏలూరు జిల్లాలు వరద ప్రభావానికి గురైనట్లు వివరించారు.4,137 ఎకరాల్లో వరి పంట దెబ్బతిందన్నారు.1.06లక్షల ఎకరాల్లో వరి నాట్లు ముంపుకు గురైనట్లు తెలిపారు.మొక్కజొన్న, పత్తి లాంటి పంటలు కూడా దెబ్బతిన్నాయి.. అల్లూరి జిల్లాలోని కొన్ని చోట్ల వరద ప్రభావం ఉందన్నారు..ఇప్పుడిప్పుడే నీట మునిగిన బాధితులకు ప్రభుత్వ సహాయక శిబిరాలు ఏర్పాటు చేసిందన్నారు.శిబిరాల్లో ఉన్న వారికి రూ.3వేలు చొప్పున ఆర్థిక సాయం.25కేజీల బియ్యం, లీటరు పామాయిల్, కందిపప్పు,బంగాళ దుంపలు, ఉల్లిపాయలు కేజీ చొప్పున అందిస్తున్నామన్నారు. వ్యవసాయ,హార్టికల్చరల్ మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటన చేసి వరద బాధితులను పరామర్శించాలని ఆదేశించానన్నారు.ఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశం కారణంగా బాధితులను పరామర్శించేందుకు వెళ్ళలేక పోతున్నానని తెలిపారు.పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని మంత్రులు,అధికారులకు ఆదేశించామన్నారు.2014-19 మధ్య పెట్టుబడులకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపామని సీఎం చంద్రబాబు అన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించామని రూ. 16 లక్షల కోట్లకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని చెప్పారు. రూ. 5 లక్షల కోట్లతో పరిశ్రమల ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. వైకపా అధికారంలోకి వచ్చాక ఆదాయం తగ్గి అప్పులు పెరిగాయని చెప్పారు. రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. తలసరి అప్పు రూ.1.44 లక్షలుగా ఉందని చెప్పారు.




శుక్రవారం న్యూఢిల్లీలోని నేషనల్‌వార్ మెమోరియల్ వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

# ఆ కుట్రలు తిప్పికొడతాం

>> ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ రోజు నేను మాట్లాడే మాటలు.. ఉగ్రవాదులను తయారు చేస్తున్న వారికి నేరుగా వినపడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే.వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి శత్రువులకు తగిన జవాబిస్తాయి, అని మోడీ పాక్‌ను హెచ్చరించారు. 'కార్గిల్ యుద్ధానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్‌దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశంకోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్యన ఉండే అదృష్టం నాకు దక్కింది. దేశం కోసం వారు చేసిన పోరాటం నా మదిలో నిలిచిపోయింది. లడఖ్, జమ్ముకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుంది. మరికొన్ని రోజుల్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయి. ఇప్పుడు జమ్ముకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురు చూస్తున్నారు. పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాకు నిలయంగా ఉంది. ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరుగెడుతోంద్ది అని మోడీ తెలిపారు. అంతకుముందు, యుద్ధస్మారకం వద్ద కార్గిల్ అమరవీరులకు ప్రధాని నివాళులర్పించారు. వీర జవాన్ల కుటుంబాలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను ప్రధాని మోడీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలిబ్లాస్ట్ చేశారు. 4.1 కిలోమీటర్ల పొడవైన ఈ ట్విన్ ట్యూబ్ టన్నెల్‌కు 15, 800 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు.

## నీతి ఆయోగ్ భేటీ నేడే

>> తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్, కేరళ సిఎం సిపిఎం నేత పినరయి విజయన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్, ఢిల్లీప్రభుత్వ ప్రతినిధులు కూడా ఈ సమావేశాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు. బిజుజనతాదళ్ నాయకుడు సంసిత్‌పాత్రా కూడా ప్రతిపక్ష కూటమి పార్టీల సిఎంలు తీసుకున్న నిర్ణయాలను స్వాగతించారు. ఇక జార్ఖండ్‌ముక్తిమోర్చా ఎంపి మహువామాజీ మాట్లాడుతూ పార్టీ ఒక నిర్ణయం తీసుకుందని, రాష్ట్రప్రయోజనాలకు విఘాతం కలుగని విధంగా తమ నిర్ణయాలుంటాయని అన్నారు. జెఎంఎం కూడా ఇండియా కూటమిలో భాగస్వామిగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే శనివారం ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో వికసిత్‌భారత్ లక్ష్యసాధనకు అనువైన ప్రణాళికలపై సమగ్ర చర్చలు జరగనున్నాయి. నీతిఆయోగ్ పాలకవర్గ మండలిలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులు పాల్గొంటారు. ప్రధానిమోడీ నీతిఆయోగ్ ఛైర్మన్‌గా కొనసాగుతారు. కేంద్రం రాష్ట్రాలు పరస్పరం కలిసి పనిచేసే లక్ష్యంతో భాగస్వామ్య వ్యవస్థతోకూడిన పాలన సాగితేనే సత్వర అభివృద్ధి నమోదవుతుందని కేంద్రం భావిస్తోంది. అంతేకాకుండా గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజల జీవనశైలి మెరుగుపడేందుకు అవసరమైన ప్రణాళికలపైనా చర్చలు జరగనున్నాయి. వికసిత్ భారత్ లక్ష్యసాధనలో రాష్ట్రాల పాత్రపైనా సమగ్రచర్చలు ఉంటాయని అధికారిక ప్రకటన వెలువరించారు. అలాగే ఇదే సమావేశంలో గత డిసెంబరులోజరిగిన ప్రధాన కార్యదర్శుల సమావేశంలో చేసిన సిఫారసులపైనా చర్చలు జరుగుతాయి. తాగునీటి సరఫరా, విద్యుత్, ఆరోగ్యం, విద్య, భూమి రికార్డుల డిజిటైజేషన్, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ వంటివాటిపై చర్చలు జరగనున్నాయి. స్ఫూర్తిదాయక జిల్లాలు, బ్లాక్‌లపథకంపైనా చర్చలు జరుపుతారు. సైబర్‌సెక్యూరిటీపైనా రాష్ట్రాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చలుంటాయని అధికారికంగా ప్రకటించారు. వికసిత్‌భారత్ లక్ష్యాల్లో ముఖ్యంగా ఆర్థికవృద్ధి, సామాజిక ప్రగతి, పర్యావరణ సుస్థిరత, సుపరిపాలన వంటివి కీలకాంశాలుగా ఉన్న సంగతి తెలిసిందే.

# గడపగడపలో కన్నీటి వ్యథలు

>> ముంపు మండలాల ప్రజలకు న్యాయం చేసి వారి కన్నీళ్ళు తుడ వాల్సిన అవసరం ఉంది.పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా వర్షకాలం మూడు నెలలు ఇక్కడి ప్రజలు నరకం చూస్తున్నారు.సుముద్రాన్ని తలపిస్తున్న బ్యాక్‌వాటర్‌తో నదులు ఉప్పొంగి వ్యవసాయ భూములన్ని నీటమునిగి వ్యవసాయరంగం కుదేలు అయ్యింది.అన్ని చోట్ల తొలకరి జల్లులు కురవగానే వ్యవసాయం మొదలైతే ఇక్కడ మూడు నెలలు ఆలస్యంగా సెప్టెం బరు వ్యవసాయ పనులు ప్రారంభించి విత్తనాలు విత్తుకోవాల్సి న పరిస్థితి.ఏడాదంతా కష్టపడి సంపాదించింది అంతా గోదావరిలో కొట్టుకెల్లిపోవటమో లేక మూడు నెలలు పైసా సంపాదన లేక ఉన్నవి ఖర్చుపెట్టుకోవటమే మార్గంగా మారింది. ప్రతి ఎటా ఈ సమస్య అధికారులకు ,నిర్వాశితులకు నరకం చూపిస్తుండగా ప్రభుత్వానికి మాత్రం గుదిబండగా మారుతుంది.కోట్లది రూపాయల ప్రజా ధనం వృదా అవుతుంది.ఇది ప్రభుత్వానికి పెనుభారమే.మరో ప్రక్క 2004లో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పోలవరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినప్పుడు ఆర్ అండ్ ఆర్‌లో 18సం॥ నిండించిన ప్రతి ఒక్కరికి ఒక కుటుంభంగా గుర్తించి నష్ట పరిహారం చెల్లిస్తామని హామి ఇచ్చారు.ఆ తరువాత 2013 భూసేకరణ చట్టం వచ్చినా అదే అమలులో ఉంది.పోలవరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినప్పుడు పుట్టిన పిల్లలు ఇవాళ పెండ్లి చేసుకోవటానికి సిద్దంగా ఉండగా కొందరికి పెండ్లికూడా అయ్యి ఉంటది అనుకోండి.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల అప్పట్లో 276 గ్రామాలు ముంపునకు గురవుతాయని లెక్కలు కట్టారు.తరువాత ఆ సంఖ్య మరో 36 గ్రామాలకు పెరిగింది.ఇవిగాక తెలంగాణా,చత్తీస్‌ఘడ్,ఒరిస్సాలో గ్రామాలు అదనం.పోలవరం ప్రాజెక్టును 45.72మీటర్లు ఎత్తులో కడితె ఎపిలో నీటి అవసరాలు తీరటంతో పాటు రాయలసీమ,క్రిష్ణాడెల్టాకు సాగునీరు,విశాఖకు పారిశ్రామిక అవసరాలు,దాదాపు 611 గ్రామాలకు త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది.కాని పోలవరం వద్ద స్పిల్‌వేను 50లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా తట్టుకునేలా డిజైన్ చేశారు.కాని పోలవరం వద్ద 2022 లో వచ్చిన వరదలకు కూడా కేవలం స్పిల్‌వే వద్ద 35మీటర్లు మాత్రమే వచ్చింది,దీని ప్రభావం భద్రాచలం వద్ద గోదావరిలో 71.30 అడుగులు దాటి దాదాపు 21.78లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చింది.దాంతో వందలాది గ్రామాలు నీట మునిగి వందలకోట్ల ఆస్తినష్టం జరిగింది.గత ప్రభుత్వం ముంపు భూములకు రూ॥10లక్షలు ఇస్తామని ఆశ కల్పించారు,నిర్వాశితులకు 10లక్షలు అన్నారు.ఐదేళ్ళు గడిపారు.ఇచ్చిన ఒక్క వాగ్దానాన్ని ఇక్కడ నెరవేర్చలేదు.దాంతో వాస్తవాన్ని గ్రహించిన ప్రజలు మళ్ళీ చంద్రబాబు వైపే మొగ్గుచూపారు.తమ జీవితాలను పణంగా పెడుతున్న నిర్వాశిత ప్రజలను మోసం చేయకుండా వారి జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం జరగాలి.నిత్యంవరదలతో అనేమంది జీవితాలుచిన్నాభిన్నం కాగా ఎందరో చితికి పోయారు.పరిహారం వస్తుందన్న చిన్న ఆశతో కాలం వెళ్ళదీస్తున్న నిర్వాశితులకు న్యాయం జరగాలి.

## ఆర్థిక అరాచకం సృష్టించిన వారిని వదలం

>> భంగం కలిగించే వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు.ఏపీలో ఎక్సైజ్‌శాఖలో గుర్తింపులోకి రాని అక్రమాలు ఎక్కువగానే డిప్యూటీ సీఎం పవన్ అసెంబ్లీలో మాట్లాడుతూ సీఎం తెలిపినట్లు రాష్ట్ర ఖజానాకు ఎక్సైజ్ శాఖ వల్ల రూ.18వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు.మద్యం కుంభకోణం కారకాలను కచ్చితంగా శిక్షించాలన్నారు.అమరావతికి రూ.15వేల కోట్లు కేంద్రం కేటాయిస్తే ఎంతో సంబరపడ్డామన్నారు.అదే ఎక్సైజ్‌శాఖ నుంచి ఖజానాకు రావాల్సిన రూ.18వేల కోట్లు వచ్చుంటే పోలవరం ప్రాజెక్టుపూర్తయ్యేది.రూ.20వేలు లంచం తీసుకున్న ఓ సాధారణ ఉద్యోగిని శిక్షించగలు గుతున్నామన్నారు. ఇంత భారీ మొత్తంలో దోపిడికి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదన్నారు. ఆర్థిక పరంగా రాష్ట్రాన్ని దోచుకున్నవారి వివరాలు అన్ని ప్రభుత్వం వద్ద ఉన్నాయి.

## పాఠశాలలో గోడ కూలి విద్యార్థి మృతి

>> సాయంత్రం జరగటంతో పెను ప్రమాదం తప్పిందని, అదే పాఠశాల జరిగే సమయంలో జరిగిఉంటే మరింత పెద్ద ప్రమాదం జరిగేదని ఆందోళన వ్యక్తంచేశారు. సంఘటనపై విచారణ చేయిస్తున్నామని, దోషులకు తప్పకుండా శిక్షపడేలా చేస్తామన్నారు. కాగా పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న గదులు పూర్తి నాశిరకంగా నిర్మిస్తున్నారని, ఈ విషాద ఘటనకు సదరు నిర్మాణదారులే కారణమని వెంటనే వారిని శిక్షించాలని విద్యార్థి సంఘాలు పాఠశాల ఏదుట ఆందోళణ నిర్వహించారు. మృతుని మృతదేహాన్ని తరలిస్తున్న అంబులెన్స్‌ను అడ్డుకుని రాస్తా రోకో చేశారు. అక్కడే ఉన్న పోలీసులు విద్యార్థి సంఘ నాయకులను అడ్డుకుని మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా పాఠశాలకు వెళ్లిన తన కుమారుడు విగత జీవుడవ్వటంతో మృతుని తల్లిదండ్రుల ఆవేదనకు అవదులు లేకుండా పోయ్యాయి. విద్యార్థి మృతదేహాన్ని చూస్తూ ఆతల్లి చేసిన ఆర్థనాదాలతో పాఠశాల ఆవరణలో తీవ్ర విషాద చాయలు అలముకున్నాయి.

**మృతుని కుటుంబానికి అండగా ప్రభుత్వం: మంత్రి నారా లోకేష్**

నెల్లూరు నగరంలో పాఠశాల గోడ కూలి విద్యార్థి మృతి చెందిన సంఘట తెలుసుకున్న రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ ఈ అంశంపై అసెంబ్లీలో స్పందించారు. పాఠశాలలో ఇటువంటి విషాద సంఘటన చోటుచేసుకోవటం విచారకమన్నారు. దీనిపై విచారణ చేపట్టి నిందితులను శిక్షిస్తామని, అలాగే మృతుని కుటుంబానికి అన్నీ విదాల తమ ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన ప్రకటించారు.

**మృతుని కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం :**

గోడ కూలి విద్యార్థి మృతి చెందిన ఘటనలో బాధితులకు ప్రభుత్వం తరపున రూ.5లక్షల నష్టపరిహారాన్ని అందించనున్నామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. అలాగే రాష్ట్ర మంత్రుల ఆద్వర్యంలో నేడు (శనివారం)బాధిత కుటుంబానికి నష్టపరిహార చెక్‌ను అందించటం జరుగుతుందన్నారు. త్వరిగ గతిన ఈ ప్రమాద ఘటనపై విచారణ చేపతామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-07-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి రా.9.20
రేవతి మ.12.59
వర్జ్యం ఉ.7.59-9.30
దు.ఉ.ఉ.5.53-7.33
శుభసమయం : ఉ.10.40-12.15
సా.5.30-6.10
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

**వృషభం:** సన్నిహితుల నుండి కొత్త విషయాలు తెలుసుకొంటారు. మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది.

**మిథునం:** నిరుద్యోగులకు శుభవార్తలు అందుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** కొత్త పనులకు శ్రీకారం చుడతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**సింహం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**కన్య :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలిగిస్తుంది.

**తుల :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ముఖ్యమైన కార్యక్రమాలలో సన్నిహితుల సాయం అందుకొంటారు.

**వృశ్చికం:** విద్య ఉద్యోగవకాశాలు పొందుతారు. అప్రయత్న కార్యసిద్ధి. ఆకస్మిక ధనలాభం.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలిగిస్తుంది.

**మకరం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు.

**కుంభం:** మిత్రులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**మీనం :** శ్రమకు తగిన ఫలితం. ఆస్తి వివాదాలను పరిష్కరించుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND THE GOVERNMENT OF BODOLAND

Bodoland Territorial Council Secretariat ★ KOKRAJHAR ★

Results of 26/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 287098
2nd Prize Rs.7000/- 64324
3rd Prize Rs.3500/-
12701 17580 33539 38410 45688
47664 76237 87101 95940 97158
4th Prize Rs.200/-
0371 0527 0642 1092 2009
5173 6139 6279 6300 8502
5th Prize Rs.100/-
0671 0941 0995 1491 1969
5885 8066 8746 8777 9430
6th Prize Rs.50/-
0016 1143 3306 5384 6793 8373
0165 1203 3451 5623 6819 8454
0171 1261 3502 5735 6970 8517
0291 1398 3749 5861 6986 8606
0333 1418 3823 5872 7071 8898
0348 1490 3840 5999 7305 8934
0494 1559 4075 6011 7534 8988
0535 1583 4078 6072 7646 9042
0617 1653 4138 6117 7770 9075
0730 2060 4234 6348 7786 9102
0743 2118 4556 6379 7797 9368
0760 2143 4732 6464 7812 9729
0921 2248 4819 6495 7872 9806
0965 2792 4889 6594 7921 9829
0978 3026 5206 6619 8057 9866
0988 3070 5228 6622 8121
1086 3120 5271 6639 8158

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 493577
2nd Prize Rs.7000/- 34365
3rd Prize Rs.3500/-
04026 08916 14984 23998 35576
36259 48803 51721 84689 94684
4th Prize Rs.200/-
1219 1601 2625 5239 5554
6220 6802 7529 8099 9410
5th Prize Rs.100/-
1244 1410 2866 2896 2906
3138 3421 4719 6760 6855
6th Prize Rs.50/-
0045 1521 3810 5831 7487 8837
0055 1703 4156 5836 7601 8869
0081 1914 4188 5854 7672 8878
0167 1990 4201 6294 7699 8923
0267 2011 4327 6482 7837 8946
0364 2161 4431 6504 8069 9000
0389 2216 4593 6852 8209 9004
0531 2639 4727 6877 8213 9106
0580 2840 4803 6972 8262 9137
0714 2961 4874 6984 8291 9347
0957 3330 4944 6990 8393 9495
1145 3388 5002 7006 8459 9646
1174 3423 5215 7012 8662 9702
1267 3478 5511 7064 8760 9718
1406 3666 5626 7333 8764 9982
1416 3682 5635 7383 8790
1479 3719 5739 7447 8829

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 136840
2nd Prize Rs.7000/- 20399
3rd Prize Rs.3500/-
00862 02910 06886 19512 20967
33542 40117 51498 64378 97446
4th Prize Rs.200/-
1941 2130 3534 5624 6173
6654 6958 7234 8098 9414
5th Prize Rs.100/-
0481 0510 1348 1608 4107
6749 7866 9170 9353 9704
6th Prize Rs.50/-
0013 1987 3329 5325 7087 8840
0222 2057 3563 5401 7094 9025
0224 2123 3720 5430 7152 9095
0509 2300 4243 5482 7399 9126
0747 2601 4299 5646 7463 9146
0778 2758 4449 5668 7483 9242
0981 2769 4592 6035 7521 9266
0998 2770 4599 6068 7527 9272
1016 2817 4661 6191 7743 9470
1136 2924 4672 6236 7774 9577
1168 3000 4881 6248 7926 9681
1224 3017 4900 6619 8235 9765
1370 3040 4947 6648 8371 9785
1485 3117 4997 6658 8553 9881
1596 3133 5031 6717 8690 9966
1788 3214 5068 6993 8734
1811 3322 5092 7076 8837

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 879235
2nd Prize Rs.7000/- 23970
3rd Prize Rs.3500/-
10440 17130 18361 30042 32636
34764 41205 59589 78322 95000
4th Prize Rs.200/-
0106 1470 2036 3554 4229
5478 6178 7651 7992 9119
5th Prize Rs.100/-
0785 1693 2246 2862 4698
4803 4991 7239 7773 9064
6th Prize Rs.50/-
0115 2207 3858 5325 6570 9289
0211 2287 4070 5348 6639 9328
0271 2383 4163 5583 6651 9398
0323 2505 4367 5593 6688 9426
0492 2666 4408 5661 6915 9442
0517 2792 4602 5670 7031 9452
0628 2885 4674 5705 7280 9457
0687 2886 4691 5855 7391 9590
0867 2893 4694 5889 7729 9625
0880 3025 4724 5903 7781 9676
1330 3112 4787 5914 8150 9717
1349 3176 4890 5945 8342 9725
1363 3214 4986 6034 8567 9790
1754 3311 5107 6145 9033 9848
1766 3438 5120 6252 9124 9880
1808 3645 5271 6409 9143
2073 3660 5287 6458 9246

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 265302
2nd Prize Rs.7000/- 11342
3rd Prize Rs.3500/-
00671 03324 16870 20200 31261
51156 73017 82312 92550 98863
4th Prize Rs.200/-
0884 1269 1843 2767 2831
3501 4392 4610 5983 8519
5th Prize Rs.100/-
0772 1407 2674 2788 3934
4479 5030 5201 6290 9294
6th Prize Rs.50/-
0071 1591 2226 4087 5778 8638
0115 1612 2249 4119 5797 8786
0167 1648 2262 4320 6016 8869
0259 1681 2291 4391 6018 8930
0420 1692 2383 4411 6070 8945
0471 1725 2513 4529 6121 9229
0493 1777 2623 4553 6246 9252
0507 1861 2687 4571 6559 9299
0665 1922 2699 4574 6786 9414
0684 1943 2832 4876 7156 9451
0843 1959 3060 4929 7632 9712
1019 1963 3732 4946 8014 9782
1354 1998 3759 5040 8218 9840
1388 2132 3773 5070 8279 9843
1405 2185 3775 5400 8337 9879
1446 2204 3821 5736 8409
1553 2214 3985 5745 8462

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 975586
2nd Prize Rs.7000/- 94097
3rd Prize Rs.3500/-
01128 13690 34870 39825 40156
48955 55101 70244 73298 76200
4th Prize Rs.200/-
0976 1697 1976 3034 5614
6302 6460 9006 9078 9552
5th Prize Rs.100/-
0118 1881 2415 3619 3781
3991 5224 5275 6681 7747
6th Prize Rs.50/-
0016 2112 3645 4536 6592 8431
0092 2113 3735 4718 6757 8452
0226 2255 3759 4856 6804 8544
0322 2295 3817 4889 6878 8572
0369 2573 3862 4899 6880 8624
0373 2832 3897 4994 6943 8687
0643 2856 3927 5210 6958 8747
0801 2935 4025 5214 6969 8756
0981 2977 4089 5238 7105 8805
1012 3111 4143 5264 7225 8979
1540 3122 4151 5686 7251 9002
1675 3128 4164 5700 7505 9051
1809 3305 4215 5998 7664 9433
1859 3399 4390 6194 7772 9638
1967 3461 4421 6239 7850 9808
2017 3517 4459 6317 8009
2084 3644 4465 6358 8374

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 124983
2nd Prize Rs.7000/- 43640
3rd Prize Rs.3500/-
21609 34761 40499 52923 60711
72074 74406 74529 75850 92113
4th Prize Rs.200/-
0420 1723 2174 2891 3250
4390 4895 7175 7732 9474
5th Prize Rs.100/-
0413 0710 4887 5498 5841
6334 6883 7135 7916 8179
6th Prize Rs.50/-
0046 2342 3907 5780 7347 8375
0112 2423 3930 6003 7578 8383
0198 2545 3937 6045 7618 8407
0301 2662 3938 6123 7724 8443
0653 2817 3995 6126 7810 8448
0731 2975 4007 6206 7870 8524
0885 3026 4115 6266 7902 8552
1023 3076 4183 6272 7950 8699
1177 3263 4427 6377 7952 8813
1249 3359 4446 6862 8145 8874
1616 3430 4952 6901 8159 9224
1675 3502 5038 6943 8206 9287
1701 3523 5141 6976 8234 9495
1711 3609 5148 7139 8242 9579
1772 3733 5180 7187 8282 9690
2165 3841 5473 7193 8287
2170 3845 5513 7325 8331

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 975529
2nd Prize Rs.7000/- 63749
3rd Prize Rs.3500/-
01761 25501 30591 59114 59604
59979 61788 73139 82048 83028
4th Prize Rs.200/-
0673 1429 2671 2973 3294
3540 4516 6327 8186 9141
5th Prize Rs.100/-
1457 1605 1965 2174 2652
2685 4677 9005 9225 9630
6th Prize Rs.50/-
0125 2119 3904 5095 6859 9060
0214 2120 3921 5325 7011 9075
0293 2182 4177 5396 7014 9089
0316 2237 4184 5505 7352 9147
0339 2512 4193 5737 7440 9186
0373 2521 4359 5742 7486 9529
0486 2607 4367 5833 7645 9584
0654 2672 4427 5914 7684 9739
1127 2702 4448 6113 7855 9785
1310 2766 4684 6230 7882 9823
1397 3072 4732 6248 7887 9833
1405 3075 4756 6503 8027 9899
1459 3230 4792 6505 8162 9922
1483 3288 4823 6572 8163 9926
1688 3350 4831 6638 8438 9944
1863 3768 4832 6672 8461
2006 3851 4862 6693 8507

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 347359
2nd Prize Rs.7000/- 71702
3rd Prize Rs.3500/-
14249 25175 25840 36799 58232
58535 58807 69736 82309 93487
4th Prize Rs.200/-
0114 0313 0680 0691 1424
2891 4472 4531 5698 7929
5th Prize Rs.100/-
1922 2646 3413 5045 5836
6784 7392 7879 9597 9723
6th Prize Rs.50/-
0175 1768 3023 4520 6200 7888
0228 1855 3034 4591 6340 8094
0358 1872 3143 4629 6348 8305
0459 1877 3325 4694 6381 8340
0649 1883 3343 5107 6385 8415
0848 1901 3788 5109 6445 8685
0941 1953 3814 5280 6514 8707
0999 2008 3863 5396 6632 8977
1029 2014 3901 5514 6777 9043
1086 2046 3923 5553 6795 9101
1251 2189 3950 5561 7085 9237
1320 2216 4131 5842 7435 9262
1397 2358 4137 5845 7525 9740
1430 2527 4142 5902 7605 9822
1439 2676 4195 6043 7647 9917
1556 2872 4202 6080 7689
1616 2934 4475 6092 7833

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 135110
2nd Prize Rs.7000/- 79292
3rd Prize Rs.3500/-
13495 24460 24660 35934 46294
57244 57999 68280 79631 92682
4th Prize Rs.200/-
0541 2619 2653 2798 6208
6404 6910 7676 8975 8994
5th Prize Rs.100/-
0658 1022 1909 2899 4816
5426 5729 6996 7544 9656
6th Prize Rs.50/-
0129 1639 2832 4263 5966 8151
0185 1683 3102 4270 6017 8329
0258 1817 3277 4320 6115 8495
0437 1923 3298 4458 6222 8621
0488 2063 3367 4475 6298 8733
0538 2125 3467 4487 6469 8828
0714 2211 3487 4701 6546 8884
0733 2223 3617 4919 6771 8954
0804 2233 3698 5109 6828 9047
0865 2341 3787 5230 7240 9112
0901 2458 3820 5250 7309 9225
0966 2477 4001 5448 7511 9455
0974 2544 4031 5532 7579 9673
1029 2614 4116 5665 7645 9704
1159 2693 4153 5704 7933 9713
1180 2702 4182 5777 8031
1466 2797 4198 5889 8084

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:26/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 612979
2nd Prize Rs.1000000/- 611623
3rd Prize Rs.7000/- 43505
4th Prize Rs.3500/-
01905 28541 30082 42278 54735
66778 71910 80998 89391 95725
5th Prize Rs.200/-
1336 1537 2519 3161 3332
3991 5068 5461 6600 9553
6th Prize Rs.100/-
0928 2225 2796 2842 3944
6101 6177 7053 9040 9628
7th Prize Rs.50/-
080 198 295 355 437
539 656 732 863 938
8st Prize Rs.100000/- 612979
9st Prize Rs. 50000/- 12979
10st Prize Rs. 30000/- 2979
11st Prize Rs. 1000/- 979
12st Prize Rs. 100/- 79
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 750833
2nd Prize Rs.1000000/- 795129
3rd Prize Rs.7000/- 41584
4th Prize Rs.3500/-
00370 15173 27257 41377 52758
56040 57578 58734 64034 81231
5th Prize Rs.200/-
0616 0861 1419 2560 2768
4147 7179 8457 8519 8697
6th Prize Rs.100/-
2410 2643 2838 3339 3526
3726 7067 7676 7681 9401
7th Prize Rs.50/-
014 109 273 342 488
523 627 769 899 962
8st Prize Rs.100000/- 750833
9st Prize Rs. 50000/- 50833
10st Prize Rs. 30000/- 0833
11st Prize Rs. 1000/- 833
12st Prize Rs. 100/- 33
13st Prize Rs. 10/- 3

వార్త,విశాఖపట్నం, శనివారం 27, జులై 2024



# పుణ్యక్షేత్రం అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయండి

## మూత పడ్డ స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలకు మోక్షం కల్పించండి

## కళాశాల తెరుస్తాం: గోపాలన్న పేరు పెడదాం: సిఎం



సిఎం చంద్రబాబునాయుడుకు పరిస్థితులు వివరిస్తున్న ఎమ్మెల్యేన సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జూలై 26 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా లో తిరుమల పుణ్యక్షేత్రం తరువాత అంతటి ప్రాముఖ్యమున్న పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఈ దివ్యక్షేత్రం అభివృద్ధి నియోజకవర్గంపై ప్రభావం చూపుతుంది. అయితే గత ఐదేళ్ళలో ఆలయ పాలన అస్తవ్యస్తమైందని నియోజకవర్గంలో ప్రజలకు చెందాల్సి న ఇళ్ళను తన అనుచరులకు, పేదలకు చెందాల్సి న ప్రభుత్వ భూములను తన లెక్కల్లో వేసుకొని వైకాపా శాసనసభ్యుడు అరాచకాలు సృష్టించారని నియోజకవర్గం అభివృద్ధి మచ్చుకకు అయినా కనిపించటం లేదని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుదీర్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వివరించి నట్లు సమాచారం. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో కొంత సమయం దొరికినపుడు ముఖ్యమంత్రి ఛాంబర్లో కలసి శ్రీకాళహస్తి దుస్థితిని వివరించి ప్రత్యేక నిధులు మంజూరు చేయకుంటే కుదట పడదని వివరించినట్లు తెలిసింది. ఈ సమస్యలను విన్న చంద్రబాబు నాయుడు సుముఖంగా నిధులుమంజూరు చేయటానికి భరోసా ఇచ్చినట్లు సమాచారం. శ్రీకాళహస్తిలో గత ఐదేళ్ళ పాటు సాగిన పరిపాలన ఇక్కడ పరిపాలించిన వైకాపా శాసనసభ్యుడు చంద్రబాబునాయుడును ఆయన కుటుంబసభ్యుల గురించి వెటకారంగా చేసిన వ్యాఖ్యలుకు సంబంధించి యువ నాయకుడు లోకేష్ రెడ్‌బుక్‌లో నమోదు చేసి ఉన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నిరుపేదల పిల్లల ఉన్నత చదువుల కోసం 1999లో మంత్రిగా ఉన్న గోపాలకృష్ణారెడ్డి దేవస్థానం మ్యాచింగ్ నిధులతో ఉమ్మడి రాష్ట్రంలోనే మొట్టమొదటి విద్యాసంస్థగా స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసారు. కోట్ల రూపాయల ఆస్తిని కల్పించారు. 2014 వరకు సజావుగా సాగిన ఇంజనీరింగ్ కళాశాల తరువాత ఖాయిలా పడింది. 2014 నుంచి 2019 వరకు శాసనసభ్యుడుగా ఉన్న గోపాలకృష్ణారెడ్డి ఈ కళాశాలను అనంతపురంలోని జెయన్‌టియుకు అప్పగించాలని నిర్ణయించారు.అయితే జెయ న్‌టియు కళాశాల నిర్వహణకు సంబంధించి 99 సంవత్సరాల లీజు కోరారు.అయితే ఇందుకు దేవాదాయశాఖ అడ్డుపడింది.దాంతో ఈ ప్రతి పాదన ఆగింది. ఐదేళ్ల పరిపాలించిన వైకాపా ప్రభుత్వం శ్రద్ధ చూపలేదు. ఈ కళాశాలను తెరిపిస్తామని ఎన్నికల సమయంలో సుదీర్‌రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ విషయాన్ని సుధీర్‌రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ఆ ఫైల్‌ను కదిలించాలని జెయన్‌టియుకు అప్పగించటమే కాకుండా ఆ కళాశాలకు 'గోపాలన్న' పేరు పెడదామని వ్యాఖ్యానించినట్లు తెలిసింది.వచ్చే విద్యాసంవత్సరం నుంచి 'స్కిట్'ను నిర్వహించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిసింది. శ్రీకాళహస్తీశ్వ రాలయం సమగ్రాభివృద్ధికి 2016లో ముఖ్య మంత్రిగా మీరు మాస్టర్‌ప్లాన్‌ను ప్రకటించారని ఈ మేరకు దేవాదాయశాఖ నిధులు రూ. 100కోట్లు వెచ్చించి స్థల సేకరణ గావిం చారని కానీ ఐదేళ్ళ ఈ ప్రతిపాదన అటకెక్కించి వైకాపాకు లాభం చేకూర్చే విధంగా నిధులు వెచ్చించారని చంద్రబాబునాయుడు దృష్టికి సుధీర్‌రెడ్డి తీసుకొచ్చినట్లు సమాచారం. స్పందించిన చంద్రబాబునాయుడు వెంటనే చేపడదామని భరోసా ఇచ్చారు. అయితే ఇక్కడ ఒకే ఒక లాడ్జి యజమాని పేచి పెడుతున్నారని వివరించగా సంబంధిత అధికారులును సమావేశ పరచమని సూచించినట్లు సమాచారం.

# ఎస్వీప్రాణదానం ట్రస్ట్‌కు రూ.1.5కోట్లు విరాళం



**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు భారీగా తమవంతు విరాళా లందిస్తున్నారు. ట్రస్ట్‌లలో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ తరువాత అత్యంత ముఖ్యమైన ఎస్వీప్రాణదానం ట్రస్ట్‌కు గుంటూరు జిల్లా తెనాలికి చెందిన సత్యశ్రీనివాస్(నేషనల్ స్టీల్స్ సిఎఫ్‌ఓ) శుక్రవారం 1.5కోట్ల రూపాయలు చెక్కును టిటిడి ఇఒ జె.శ్యామలరావుకు అంద జేశారు. ఈ చెక్కును అందజేసిన దాత కుటుం బాన్ని ఇఒ శ్యామలరావు అభినందించారు.

# తిరుమల సమాచారం

## ఆగస్టు 5లోపు హోటళ్లలో నాణ్యతాప్రమాణాలు మెరుగుపడాలి

### - ధరల పట్టిక తప్పనిసరి: టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు సరసమైన ధరలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని, జనతా క్యాంటీన్లు, పెద్దహోటళ్ళు నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరచాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు స్పష్టం చేశారు. ఆగస్టు 5వతేదీ లోపు తిరుమలలోని హోటళ్ళ, ఫాస్ట్‌ఫుడ్ యజమానులు తప్పని సరిగా భద్రత,నాణ్యత ప్రమాణాలు అమలు చేయడంతో బాటు ధరల పట్టికను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. శుక్రవారం తిరుమలలోని గోకులం అతిధిగృహంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, డిప్యూటీ ఇఒలు ఆశాజ్యోతి, జయలక్ష్మి, ఇన్‌ఛార్జి ఆరోగ్య అధికారి డాక్టర్ సునీల్‌కుమార్, ఆహారభద్రత విభాగం డైరెక్టర్ పూర్ణచంద్రరావుతో కలసి హోటళ్ళలో, క్యాంటీన్‌లలో ఆహారభద్రత ప్రమాణాలు, నాణ్యత విషయంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ శ్యామల రావు మాట్లాడుతూ తిరుమలకు వచ్చిన శ్రీవారి భక్తులకు సరసమైన ధరలతో పరిశుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఆహారభద్రత ప్రమాణాలపై త్వరలో అన్నప్రసాదం సిబ్బంది,హోటళ్ళ యజమా నులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తిరుమలలోని పెద్ద,జనతా క్యాంటీన్‌లలో ప్రమాణాలను మెరుగుపరచుకునేందుకు ఆగస్టు5వ తేదీ వరకు సమయం ఇస్తు న్నామన్నారు. ఆహారం చెడిపోవడం వల్ల కలిగే భౌతిక రసాయన జీవప్రమాదాలు. ముడిసరుకులు నిల్వ చేసే పద్దతులు,వృధా నిర్మూలన ప్రణాళిక ,ఆహార భద్రత చట్టాలు ,ఉల్లంఘనలో శిక్షలు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల తొలి సర్వే పిసిసిఎంగా పద్మజ



**గుంతకల్లు రైల్వే, జులై 26 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వేలో అత్యంత కీలకమైన వాణిజ్య, వర్తక వ్యాపార, ఆదాయ తొలి మహిళా పిసిసిఎం (ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్) అధికారిణిగా కె.పద్మజ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న కె.ఆర్‌కె.రెడ్డి రైల్వే బోర్డు ట్రాఫిక్ విభాగం ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా బదిలీ అయిన విషయం తెలిసిందే. దీంతో ఆయన స్థానంలో పద్మజ పిసిసిఎంగా బాధ్యతలు స్వీకరించారు. 1991 ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీసెస్(ఐఆర్‌టిఎస్) బ్యాచ్‌కి చెందిన ఆమె హైదరాబాద్ డివిజన్‌లో ఎసిఎంగా తన కెరీర్‌ను ప్రారంభించిన ఆమె అంచెలంచెలుగా ఎదుగుతూ తెలుగు రాష్ట్రాలలో తొలి రైల్వే పిసిసిఎంగా బాధ్యతలు చేపట్టిన మొట్టమొదటి మహిళా అధికారిణి. బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ అండ్ బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో పట్టభద్రులైన ఆమె సిపిఓ (సిస్టం)గా పని చేశారు. సికింద్రాబాద్ డివిజన్‌లో ఏటిఎంగా, డిఓఎంగా, గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఎస్‌ఓగా, డిప్యూటీ చీఫ్ కమర్షియల్ మేనేజర్ (పిఆర్‌ఎస్0 సీనియర్ డివిజన్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజన్‌లో సీనియర్ డిఓఎంగా, తదుపరి జోనల్ ప్రధాన కేంద్రమైన రైల్ నిలయం ప్రధాన కార్యాలయంలో ఆమె డిప్యూటీ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్/కోచింగ్, చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్లానింగ్ మేనేజర్‌గా, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ జనరల్‌గా, చీఫ్ ప్యాసింజర్ ట్రాఫిక్ మేనేజర్‌గా, చీఫ్ ఫ్రైట్ ట్రాఫిక్ మేనేజర్, చీఫ్ కమర్షియల్ మ ఏనేజర్, ప్యాసింజర్ సర్వీసెస్ వంటి అనేక ఇతర కీలక పదవులు నిర్వహించారు. తన సుదీర్ఘ ఉద్యోగ ప్రస్తానంలో, సలహాలు (రవాణా) గోదావరి ఫర్టిలైజర్స్ కంపెనీ లిమిటెడ్, జనరల్ మ ఏనేజర్, కాంకర్, హైదరాబాద్‌గా కూడా పని చేశారు. దక్షిణ మధ్య రైల్వే స్కౌట్స్ అండ్ గైడ్స్‌కి రాష్ట్ర కమిషనర్‌గా, జోనల్ రైల్వే హ్యాండ్‌బాల్ విభాగానికి కార్యదర్శిగా, సికింద్రాబాద్‌లోని రైల్వే సాహిత్య, కళాసాంస్కృతిక లలిత కళా సమితి అధ్యక్షురాలిగా, దక్షిణ మధ్య రైల్వే జోనల్ ఆఫీసర్స్ అసోషియేషన్ ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే పిసిసిఎంగా నియమించబడి, బాధ్యతలు చేపట్టారు.

# క్రమశిక్షణ, నిబద్ధతలతో పనిచేయండి

## - ప్రయాణికుల అవసరాల మేరకు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నాం: రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్



కొత్తగా నిర్మించిన రైల్వే కంట్రోల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జులై 26 ప్రభాతవార్త:** రైల్వే ప్రయాణికుల, వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రైల్వే కార్మికుడు చిత్తశుద్ధి, నిబద్ధత, క్రమశిక్షణలతో తమ విధులను నిర్వర్తించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం గుంతకల్లు డివిజన్‌లో పర్యటించిన ఆయన స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో డిఆర్‌ఎం ఎం.విజయ్‌కుమార్, అదనపు డిఆర్‌ఎం సుధాకర్‌లతో కలిసి డివిజన్ పనితీరును విభాగాల వారిగా అడిగి తెలుసుకుంటూ సందర్భానుసారం పలుసలహా సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు. అనంతరం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూ.48 కోట్ల రూపాయల వ్యయంతో కొత్తగా నిర్మించిన డివిజనల్ కంట్రోల్ కార్యాలయాన్ని ఆయన డిఆర్‌ఎం విజయ్‌కుమార్తఓ కలిసి ప్రారంభించి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల డిమాండ్ మేరకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు డిఆర్‌ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు మనోజ్, శ్రావణకుమార్, రామిరెడ్డి, శ్రీనివాస్, సూర్యనారాయణ, మురళీకృష్ణ, జయశంకర్‌చౌహాన్, మంగాచార్యులు, చంద్రశేఖర్, సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు యాద్గీర్‌లో హాల్ట్

**గుంతకల్లు రైల్వే, జులై 26 ప్రభాతవార్త** ప్రస్తుతం బెంగుళూరు-గుల్బర్గా-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్ 22232/31 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం నేటి నుంచి (ఈ నెల 27 శనివారం నుంచి) గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని యాద్గీర్ రైల్వేస్టేషన్‌లో హాల్టింగ్ కల్పిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 22232 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రాత్రి 09-44/45 బయల్దేరి గుల్బర్గాకు రాత్రి 11:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 22231 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 28 ఆదివారం నుంచి ఉదయం 05-15 గంటలకు గుల్బర్గా నుంచి బయల్దేరి యాద్గీర్ 6-54/55కు బయల్దేరి రాయచూరు 06-53/55 గంటలకు బయల్దేరి బెంగుళూరు వెళ్తుంది.

# గల్ఫ్ నుండి స్వదేశానికి చేరుకున్న వీరేంద్ర కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 26, (ప్రభాతవార్త) :** జీవనోపాధి కోసం గల్ఫ్ దేశం కత్తర్ వెళ్లె ఏజెంట్ మోసంతో మరో దేశంలో ఒంటెల కాపరిగా నియమించబడి, ఇబ్బందులు ఎదుర్కొంటున్న సరెళ్ల వీరేంద్రకుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సౌది అరేబియా నుండి శుక్రవారం హైదరాబాద్ విమానాశ్రయం లో దిగినట్లు కుటుంబ సభ్యులు, స్నేహితులు తెలిపారు. వీరేంద్రకుమార్‌కు ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో హైదరాబాద్‌లో వైద్య పరీక్షలు చేయించుకుని అంబాజీపేట మండలం ఇసుక పూడి గ్రామ పంచాయతీ మేరకపేటకు చేరు కుంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

# అదనపు ఇఒగా వెంకయ్యచౌదరి బాధ్యతల స్వీకరణ



**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో గత ఐదేళ్లలో జరిగిన అనేక రకాల అవినీతి అక్రమాలపై నిగ్గుతేల్చేందుకు మరో సమర్ధ వంతమైన అధికారి సిహెచ్. వెంకయ్యచౌదరి అదనపు ఇఒగా వచ్చారు. ఆయనను తిరుమల అదనపు ఇఒగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో శుక్రవారం సాయంత్రం తిరుపతికి చేరుకున్నారు. టిటిడి ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నాయకులు చీర్లకిరణ్, వంకీపురం పవన్, గుంటూరు రేఖ,మణికంఠ, సునీల్‌కుమార్‌యాదవ్ ఆయ నకు ఘన స్వాగతం పలికారు. ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తులకు సౌకర్యాల కల్పన, మరింత సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం కల్పించడం, ఉద్యోగుల సంక్షేమంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

అదనపు ఇఒగా నియమితులైన వెంకయ్యచౌదరి నేడు(శని వారం) ఉదయం శ్రీవారి ఆలయంలో సాంప్రదాయంగా బాధ్యతలు చేపట్టనున్నారు. టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆయనకు బాధ్యతలు అప్పగించనున్నారు.

# అన్ని నియోజకవర్గాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు

## - త్వరలోనే రాజమండ్రిలో బ్లడ్ బ్యాంక్ ఇరవై యేళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్‌చే సేవా కార్యక్రమాలు : సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి



మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, తోపుడు బళ్లు పంపిణీ చేస్తున్న నారా భువనేశ్వరి

**కుప్పం, జూలై 26 ప్రభాతవార్త** ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుచేస్తామని సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం పిఇఎస్ ఆడిటోరియంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున శిక్షణ పొందిన 31మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, 11మందికి టిఫిన్, 15మంది చిరువ్యాపారులకు తోపుడు బళ్లను నారా భువనేశ్వరి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఇరవై ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్య, బ్లడ్ బ్యాంకులు, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటుచేయిస్తున్నామన్నారు. వైజాగ్, హైదరాబాద్, తిరుపతిలో బ్లడ్‌బ్యాంకులు నిర్వహిస్తున్నామన్నారు. రాజమండ్రిలో ఈనెలలోనే పూర్తిస్థాయిలో బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గండిపేటలో ఎన్టీఆర్ స్కూల్, జూనియర్ కాలేజ్, మహిళా డిగ్రీ కాలేజ్ నడుపుతున్నామని తద్వారా వచ్చే ఆదాయంతో చల్లపల్లిలో 6500మంది పేద పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని సిఎం చంద్రబాబు మహిళల గురించి ఆలోచించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఎన్టీఆర్ మహిళలకు తొమ్మిదిశాతం రిజర్వేషన్లు అమలు చేస్తే చంద్రబాబు వాటిని 33శాతానికి పెంచారన్నారు. మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు డా ్వక్రా సంఘాలు ప్రారంభించారన్నారు. దీపం పథకం ద్వారా మహిళలకు వంటగ్యాస్ ఉచితంగా అందించారన్నారు. ఈ ప్రభుత్వంలో కూడా మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు అందిస్తారన్నారు. పేదల కోసం లక్షలాది ఇళ్లను కట్టించి వాటిని మహిళల పేరుమీద ఇచ్చారన్నారు.

అలాగ దళిత మహిళ ప్రతిభా భారతిని దేశ చరిత్రలో తొలిసారి మహిళా స్పీకర్‌ని చేశారన్నారు. తనకు చంద్రబాబు హెరిటేజ్ బాధ్యతలు అప్పగించే సమయంలో తనకు ఏమీ తెలియదని అయితే అధైర్యపడకుండా ముందుకుసాగుతున్నట్లు తెలిపారు. మహిళలు నమ్మకాన్ని ఎప్పుడూ కోల్పోరాదని సూచించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సిఇఒ రాజే ంద్రకుమార్ మాట్లాడుతూ 1997లో ఎన్టీఆర్ ట్రస్ట్‌ను సిఎం చంద్రబాబు ప్రారంభించారన్నారు. విద్య, ఆరోగ్యం, సాధికారత, విపత్తు నిర్వహణ సాయం, కోవిడ్ సమయంలో సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న మారిషస్ మంత్రి



**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం మారిషస్ మంత్రి జార్జిఫి రేలెస్‌జోన్‌గార్డ్‌కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసిన వారికి ఆలయ అధికారులుస్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
OPERATION CIRCLE : VISAKHAPATNAM
TENDER NOTICE
TENDER NOTICE No. 04/2024-25/D.No.2005/24, Date : 25-07-2024
Tenders are invited from the Registered Contractors for work of "Shifting of 11KV line and LT lines for construction of access road to Ramco Cement factory in and out from existing NHAI-16 at KM 759/862 to 759/874 (LHS) in favour of M/s Ramco Cements Limited, C/o P. Veerapandian, Kasimkota Mandal, Visakhapatnam at Gobburu Village in Thallapalem Section of Aganampudi Sub Division in Kasimkota Division of Visakhapatnam Circle". For detailed Tender Notice explore website www.tenders.apeprocurement.gov.in and www.apeasternpower.com last date for receipt of tenders on line is: 03.08.2024 at 15:00 Hrs.,
Phone No: 0891-2718091 0891 2562258 Advt-17 Sd/- SUPERINTENDING ENGINEER

తోషాలి సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : గజపతి ఎడిఫైస్, 3వ అంతస్తు, ఇం.నం. 29-2-21 & 21/A, జిల్లా జడ్జి కోర్టు ఎదుట, ప్రకాశరావుపేట, విశాఖపట్నం-530020 (ఆంధ్రప్రదేశ్)
(CIN: U26942AP 2002 PTC039450)
టెలి.నెం. 0891-2721434/2721117, ఫ్యాక్స్ నం.0891-2721433
రీజినల్ డైరక్టర్ (సౌత్ ఈస్ట్ రీజియన్) హైదరాబాద్, తెలంగాణ వారి ఎదుట
2013, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) యొక్క విషయంలో మరియు కంపెనీల యొక్క నిబంధన 30 యొక్క సబ్-నిబంధన (5) యొక్క క్లాజ్ (a) (ఇన్‌కార్పొరేషన్) నిబంధనలు 2014
మరియు
తోషాలి సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాని నమోదిత కార్యాలయం గజపతి ఎడిఫైస్ వద్ద, 3వ అంతస్తు, ఇం.నం. 29-2-21 & 21/A, జిల్లా జడ్జి కోర్టు ఎదుట, ప్రకాశరావుపేట, విశాఖపట్నం-530020 (ఆంధ్రప్రదేశ్)
....దరఖాస్తుదారుడు
బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా ఈ కంపెనీ కేంద్ర ప్రభుత్వానికి, రీజినల్ డైరక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, హైదరాబాద్ (తెలంగాణ)' ద్వారా, 2013 కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 13 క్రింద, 15వ జులై 2024న నిర్వహించబడిన అసాధారణ జనరల్ సమావేశంలో ప్యాసయిన ప్రత్యేక తీర్మానానికి అనుగుణంగా కంపెనీ యొక్క మెమొరాండమ్ ఆఫ్ అసోసియేషన్ యొక్క క్లాజ్ II యొక్క మార్పుకు ఆమోదం కోరుతూ కంపెనీ యొక్క నమోదిత కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి మార్చడానికి కంపెనీకి సాధ్యం అవడానికి వీలుగా దరఖాస్తు పెట్టుకోవడానికి ప్రతిపాదించింది.
కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం మార్పు ప్రతిపాదన కారణంగా ఏ వ్యక్తి ఆసక్తి అయినా ప్రభావితమయినట్టు భావిస్తే ఇన్వెస్టర్ కంప్లైంట్ ఫారంను MCA-21 పోర్టల్‌పై (www.mca.gov.in) ఫైలింగ్ చేయడంగానీ లేదా అందచేయడం కారణంతో గానీ, లేదా అతడు/ఆమె అభ్యంతరాలను అతడు/ఆమె ఆసక్తి స్వభావం వ్యక్తీకరించే అఫిడవిట్ సపోర్ట్‌తో సహా మరియు వ్యతిరేకత కారణాలతో ఈ నోటీస్ ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు రోజులలో పైన పేర్కొనబడిన చిరునామా వద్ద అప్లికెంట్ కంపెనీ నమోదిత కార్యాలయానికి ఒక కాపీతో రీజినల్ డైరక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టి అన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068 (తెలంగాణ)కు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపవలెను.
తోషాలి సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
తేదీ : 26వ జులై 2024
సం/-
(అజయ్ కుమార్ సరోగి)
డైరక్టర్
DIN: 00130805

# హైదరాబాద్ మహంకాళికి దుర్గమ్మ పవిత్ర సారె

## - దుర్గమ్మకు బంగారు కాయిన్ విరాళం





మహంకాళి అమ్మవారికి పవిత్ర సారె

**ఇంద్రకీలాద్రి, జూలై 26, ప్రభాత'వార్త' :** హైదరాబాద్ భాగ్యనగరంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారికి బెజవాడ దుర్గమ్మవారి పవిత్రసారెను శుక్రవారం అందించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నుండి ప్రతిఏటా జరుగుతున్న ఈ ఉత్సవం శుక్రవారం నాడు దుర్గమ్మ ఆలయం ఇఇ లింగం రమాదేవి, ఏఇఓ ఎన్ రమేష్, వైదిక సిబ్బంది హైదరాబాద్‌కు సారె తీసుకెళ్ళి శ్రీ మహంకాళి అమ్మవార్ల దేవస్తానానికి చేరుకున్నారు. అక్కడ వారికి మంగళవాయిద్యాలు, మేళతాళాలు, వేదమంత్ర పఠనముల నడుమ శ్రీ మహంకాళి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ మహంకాళి అమ్మవారి వద్దకు తొడ్కొని వెళ్ళారు. అక్కడ పవిత్ర సారెను శ్రీ అమ్మవారికి సమర్పించారు. హైదరాబాద్ ఉప్పుగూడ లోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం, గాలిపుర లోని కోట మైసమ్మ దేవస్థానం, సుల్తాన్‌శాయ్‌లోని జగదాంబ దేవస్థానం, లాల్ ధర్వాజ లోని సంహవాహిని దేవస్థానం, బేల ముత్యాలమ్మ దేవస్థానం, హరిబౌలిలోని బంగారు మైసమ్మ దేవస్థానం, అక్కన్న మాదన్న దేవస్థానం, మిర్యాలమండిలోని శ్రీ మహంకాళేశ్వర దేవస్థానం లనుండి వేంచేసిన దేవతలకు పూజలు నిర్వహించి సారెను సమర్పించుకున్నారు. కార్యక్రమంలో ఆయా దేవాలయాల అధికారులు, సిబ్బంది, వేదపండితులు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అధికారులు, వైదిక కమిటీ సభ్యులు ఆర్ శ్రీనివాస శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. దుర్గమ్మకు హైదరాబాద్‌కు చెందిన కొమ్మ రాజు శివరామకృష్ణ శుక్రవారం 31 గ్రాముల బంగారు కాయిన్‌ను ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మను దర్శించుకోడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయమంతా భక్తజనసందోహం నిండిపోయింది. శుక్రవారం సందర్భంగా ఒకవైపు ఆషాడమాస సారె సమర్పించే భక్తబృందాలు, మరోవైపు దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చే భక్తజనం తో ఆలయం క్రిక్కిరియడంతో అధికారులు తగు చర్యలు తీసుకుని దర్శనం అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

వార్త


మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి, అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.

-విల్‌కిన్స్

# మాటల్లోనే యువజన సంక్షేమం?

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ ఉపన్యాసాలిస్తూ కోట్లాది రూపాయలు వారిసంక్షేమం, అభ్యుదయం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు. ఈసారి మొన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతకు కొంత ప్రాధాన్యత ఇచ్చారనే చెప్పొచ్చు. గతంలో ఇచ్చిన హామీల మేరకు ఉపాధి అవకాశాలు కల్పించలేదన్న కోపంతో మొన్నటి ఎన్నికల్లో యువత బిజెపికి దూరమైందన్న విషయాన్ని గ్రహించిన కేంద్ర పెద్దలు ఆ లోటును భర్తీ చేసేందుకు ఈ బడ్జెట్‌లో ప్రయత్నం చేశారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రాముఖ్యత ఇచ్చారు. ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేశారు. ఇక రాబోయే ఐదేళ్లలో ఐదు పథకాల ద్వారా దేశంలో నాలుగు కోట్ల పదిలక్షల మంది యువతీయువకులకు లబ్ధి చేకూర్చేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు కేంద్ర విత్తమంత్రి బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా వివరించారు. అంతేకాదు ప్రైవేట్ సంస్థలు కొత్తగా ఉద్యోగాలు కల్పిస్తే వారికి తొలి నెల జీతం తామే చెల్లిస్తామంటూ కొత్త విధానానికి తెరలేపారు. అయితే ఈ హామీలు అన్నీ అమలు చేయగలుగుతారా? గతంలో చేసిన వాగ్దానాల లాగానే ఇవికూడా కాగితాలకే మిగిలిపోతాయా అనే అనుమానాలు యువతలో వ్యక్తమవుతున్నాయి. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో, నగరాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపుకాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి రానురాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగినట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటు లేని కష్టం చేయలేక దేశంలోని కోట్లాది మంది యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. నగరాలకు చేరుకొని అర్ధాకలితో జీవనం గడుపుతూ ఏళ్ల తరబడి పోటీ పరీక్షలకు తయారవుతున్న కోట్లాది మంది విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో అర్ధాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. ఇకపోతే మెడికల్,ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశీ బాటపడుతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లితమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకుని అక్కడి ప్రజలకు సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటే అందులో తెలుగు రాష్ట్రాలు మొదటి వరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. ఇలా వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరంలేదు. మొన్నటి కేంద్ర బడ్జెట్ యువతకు కొంత చేయూతనిచ్చే విధంగా కన్పిస్తున్నది. ఇప్పుడే కాదు గతంలో కూడా వారికోసం చేస్తున్న కార్యక్రమాలు, ప్రకటిస్తున్న నిధులు పరిశీలిస్తే దేశంలో యువజన సంక్షేమం అచ్చెరువు గొలిపేలా పయనిస్తుందనిపిస్తున్నది. ఇన్నికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా యువజనుల అభ్యున్నతికే పనిచేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా యువజనుల్లో నిరుత్సాహం, నిస్పృహలు ఎందుకు కలుగుతున్నాయని అనుమానాలు రాక తప్పదు. అటు గ్రామాల్లోని యువతే కాదు, ఇటు నగరాల్లోని యువత కుల,మత, వర్గబేధాలు లేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి.రికార్డుల్లోకాక వాస్తవాల్లోకి వెళ్లితే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తాయి. ఇవి పాలకులకు తెలియవంటే నమ్మశక్యం కాదు. యువజన సంక్షేమంకోసం చేపడుతున్న పథకాలు ఏమేరకు నిజమైన అర్హులకు అందుతున్నాయి? అందులో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం ఎందుకు నిరోధించలేకపోతున్నారు? ఫలితంగా ఎన్నో పథకాలు నిజమైన అర్హులైన లబ్ధిదారులకు చేరడంలేదు. డబ్బు పలుకుబడి ఉన్నవారికే దక్కుతాయనే ఆరోపణలను కొట్టివేయలేం. లబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న అవకతవకలు అన్నీఇన్నీకావు. రాజకీయ నాయకుల సిఫార్సుల లేఖలు,దళారుల దక్షిణలేకుండా మంజూరయ్యే అవకాశాలు లేకుండాపోయాయి. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఏపథకాలైనా తీసుకోండి అందులో ఏమేరకు అర్హులకుచేరాయో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. అటు ఉద్యోగాలు రాక, స్వయం ఉపాధి పథకాలు కళ్లముందే అనర్హుల పాలవుతుంటే నిరాశానిస్పృహలకు లోనవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారు లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పురావాలి. ఉద్యోగాల భర్తీకి సంబంధించి నిర్దిష్టమైన కాలపరిమితిలో పరీక్షలు,లీకులు, కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి. యువజనసంక్షేమ కార్యక్రమాల అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

ఇతరుల పట్ల మీకున్న విశ్వాసం, అవిశ్వాసం అన్నవి మీ పట్ల మీకున్న ఆత్మవిశ్వాసం, అపనమ్మకం అనే అంశాలకు సంబంధించి ఉంటాయి.



ఖలీల్ జిబ్రాన్

ఏమీ చేయకుండానే ఎంతో కొంత పొందాలని ఎదురుచూసే వ్యక్తులు తప్పనిసరిగా నిరాశకు గురవుతారు.



జార్జ్ ఎలియట్

# ప్రజావాక్కు



### ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 సంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెట్ ఉపాధికల్పన, నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయడం సంతోషకరమైన విషయం. అలాగే బిజెపి నాయకత్వంలోని సంకీర్ణ ప్రభుత్వ మనుగడ, ప్రయోజనాలకు అనుగుణంగా తమ భాగస్వామ్య పార్టీలుఅధికారంలో ఉన్న రాష్ట్రాలకు అధిక నిధులు ఇచ్చే మంచి ప్రయత్నం. రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రబడ్జెట్లో రూ.15వేలకోట్ల ఆర్థిక సహాయం ఉపకరిస్తుంది. భవిష్యత్తులో రాజధానికి మరిన్ని నిధులు అందించే ప్రయత్నం సాగుతుందని కూడా ఆర్థిక మంత్రి హామీ ఇవ్వడం ముదావహం. తెలుగుజాతి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత కేంద్రం తీసుకుంటుందని ప్రకటించడం, కొన్ని రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధి కోసం పూర్వోదయ ప్రణాళిక రూపొందించే ప్రయత్నం హర్షణీయం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఉద్యోగుల నియామకాలు ఎక్కడ?

నేడు యువత ఇంజినీరింగ్, డిగ్రీ, ఫార్మా, సైన్స్ విద్య అభ్యసించిన వారంతా ఐటిరంగం వైపు మొగ్గుచూపుతున్నారు. అందుకు కారణం వారికి ఇతర రంగాల కన్నా ఎక్కువ జీతాలు చెల్లించడం, కాలేజీ విద్య పూర్తి కాకముందే చివరి సంవత్సరంలో కంపెనీలు సెలెక్ట్ చేసుకొని ఆఫర్ లెటర్ ఇవ్వడం జరుగుతుంది. కానీ ప్రపంచ మార్కెట్‌లో సంభవించే ఒడిదుడుకుల మధ్యనెలలు గడిచినను నియామకాలు చేయడం లేదు. యువతను దోపిడీ చేయడంలో ఐటి కంపెనీలకు భయంకరమైన రికార్డు ఉంది.ఏసంస్థ అయినా కార్మికులను తొలగించే ముందు ప్రభుత్వం నుంచి అనుమతిని పొందవలసి ఉంటుంది. ఐటి కంపెనీలకు స్టాండింగ్ ఆర్డర్ల నుండి మినహాయింపు ఇవ్వబడింది.

-ఆళవాందర్ వేణు మాధవ్, హైదరాబాద్

### పతకాలు సాధించాలి

అట్టహాసం అంగరంగ వైభవంగా పారిస్‌లోని ఒలింపిక్స్ క్రీడలు షురు అయ్యాయి. భారత్ నుండి నూట ఇరవై మంది వరకు ఆటగాళ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసారి మాత్రం మనవాళ్లు మంచి ప్రతిభతో రాణించాలి. దేశానికి ఎన్నో బంగారు పతకాలు తేవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### ఆదాయం పన్నుశాఖ కళ్లు తెరవాలి!

రాష్ట్రంలో గత పాలకులు వివిధ రూపాల్లో రాజకీయ అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్ల రూపాయలు దోచుకున్న వైనాలు వెలుగు చూస్తున్నాయి.ఆధారాలు దొరక్కుండా ఫైళ్లను తగలబెడుతున్నారంటే అవినీతి ఏస్థాయిలో జరిగిందో ఊహించుకోవచ్చు. పాలక పక్ష నేతలు తమ ఎన్నికల ధృవపత్రంలో తమ కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాల్లో కూడా తప్పుడు సమాచారం ఇచ్చినట్లు పత్రికల్లో కథనాలు రావడం చూస్తున్నాం. ప్రతి జి.ఓ ప్రతి నిర్ణయం వెనుక అవినీతి చోటు చేసుకుంది. అయినా ఆదాయం పన్ను శాఖ ఆయా నేతల ఆదాయం, అక్రమంగా ఆస్తులు కూడబెట్టిన వైనాలపైవిచారణ జరపడం లేదు. మరి ఇక్కడ కూడా లాలూచి జరిగిందేమోనన్న సందేహం కలుగుతుంది. ఇప్పటికైనా ఆదాయం పన్నుశాఖ రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని, నేతల అధికారుల అక్రమ సంపాదనను వెలుగులోకి తీసుకురావాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సిలబస్ భారం తగ్గించాలి

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోషల్, ఇంగ్లీష్ సబ్జెక్టులు భారంగా ఉన్నాయని విద్యార్థులువాపోతున్నారు. సోషల్‌కునాలుగు పాఠ్యపుస్తకాలు, ఇంగ్లీష్‌కు మూడు పుస్తకాలున్నాయి.గతంలో ఇంగ్లీష్‌కు ఒకే పాఠ్య పుస్తకం ఉండేది. ఇప్పుడు టెక్స్ట్ బుక్‌కు అదనంగా ఉపవాచకం, వర్క్‌బుక్ కూడా వచ్చి చేరాయి. అప్పట్లో సిలబస్ కొంత తక్కువగా ఉండటం వల్ల ఉపాధ్యాయ సిబ్బంది త్వరగా సిలబస్ పూర్తి చేసేవారు. రివిజన్ చేయించేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇదిసాధ్యం కాకపోవచ్చు. కాబట్టి విద్యార్థులు దృష్టిలో ఉంచుకొని సిలబస్‌ను తగ్గించాలి.

-యం.రాంప్రదీప్, తిరువూరు

### సామాజిక శాస్త్రాలను ప్రోత్సహించాలి

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలల్లోనూ, గురుకులకళాశాలలోనూ సామాజిక శాస్త్రాలైన ఎకనామిక్స్, హిస్టరీ, సివిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి కోర్సులు కనుమరుగయ్యే అవకాశం ఉంది. ఎక్కువగా సైన్స్, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులకు మాత్రమే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. సామాజిక శాస్త్రాలను చాలా నిర్లక్ష్యంచేస్తున్నారు. వెబ్‌ఆప్షన్‌లో కొన్ని కళాశాలలను చూపించి సెలెక్ట్ అయిన తర్వాత ఆకళాశాలకు వెళితే అక్కడ ఆ కోర్సులులేకచాలా ఇబ్బందులుపడుతున్నారు.

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఇంకెన్నాళ్లీ కప్పదాట్లు!

**ఇదేదో విమర్శల కోసమో, మరేవరినో కించపరిచేందుకు రాయడం లేదు. జరిగినా, జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమే. ఇప్పటికైనా నేతలు మనసుపెట్టి ఆలోచించాలి. ఈ కప్పదాట్లు కట్టడికి శ్రీకారం చుట్టాల్సిన తరుణమిది. రాజకీయాలకు అతీతంగా, అన్నిపార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నిస్తేతప్ప కప్పదాట్లను నియంత్రించలేమనేది నిర్వివాదం. ఈ కప్పదాట్లు ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు.**

దామెర్ల సాయిబాబ

'ఎప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నన్ తెప్పలుగ చెరువు నిండిన కప్పలు పదివేలు చేరు గదరా సుమతీ' ఏనాడో అన్నాడో సుమతీ శతకకారుడు. ఆనాటి కాలమాన పరిస్థితుల్లో కూడా ఈ సంప్రదాయం ఉండేమోకానీ దాన్ని దృష్టిలో పెట్టుకుని సుమతీ శతకకారుడు అలా వ్యాఖ్యానించి ఉండవచ్చు.కానీ నేటి రాజకీయ పరిస్థితులకు అద్దంపడుతున్నది. అదేమి దురదృష్టమోకానీ పార్టీ సిద్ధాంతాలను, అంతకుముందు తాము చేసిన వాగ్దానాలను, ప్రజలకు చెప్పిన మాటలను వదిలి రాత్రికిరాత్రే పార్టీలను మార్చగలుగుతున్నారు. రానురాను ఈ సంస్కృతి పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం.ఈపార్టీ, ఆపార్టీ అని కాదు. దాదాపు అన్ని పార్టీలు ఈ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయి.పార్టీల ఫిరాయింపులను నిరోధించేందుకు ఎన్నిచట్టాలు చేసినా,మరెన్ని నిబంధనలు పెట్టుకున్నా వీటన్నిటికంటే మించి పార్టీలపరంగా పసుపుబియ్యం ప్రమాణాలు, ఒట్లు పెట్టించుకున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను ఆధారం చేసుకొని నైతిక విలువలకు తిలోదకాలిచ్చి పార్టీ ఫిరాయింపులు యథేచ్ఛగా జరుగుతున్నాయి. వారూ వీరు అనికాదు. పేర్లు పెట్టివారిని ఇబ్బందిపెట్టడం ఎందుకు కానీ, ప్రత్యర్థి పార్టీనేతలను హద్దు అదుపులేకుండా వ్యక్తిగత విమర్శలకు తెగబడ్డ నేతలు కొందరు తెల్లవారేసరికి తాము తూలనాడిన పార్టీలోకిచేరి వారిసేవలో తరించేందుకుచేస్తున్న విన్యాసాలు, పడుతున్న ఆరాటం చూసేవారికి కొన్ని సందర్భాల్లో జుగుప్సాకరంగా కన్పిస్తున్నాయి. ఒకనాడు ఉత్తర భారతంలోనే ఉన్న ఆయారాం, గాయారాంల సంప్రదాయం ఇప్పుడు మన రెండు తెలుగు రాష్ట్రాల్లో పరాకాష్ఠకు చేరిందనే చెప్పొచ్చు. ఏదోఒకటి, రెండు సందర్భాల్లో అర్థంచేసుకోవచ్చు. వ్రతం చెడినా ఫలితం దక్కిందంటారే ఫిరాయింపులవల్ల ఊహించని అధికారం వెలగబెట్టడమో,లేక ఏకంగా అధికారపీఠాన్ని దక్కించుకోవడమో అయితే కొంతవరకు ఆలోచించవచ్చు. అలాని అది న్యాయమని, ధర్మంగా, నైతికంగా సరైందని చెప్పడం లేదు. ఏదో అంటారు చూడండి కొన్ని సందర్భాల్లో మాటతప్పినా, బాటతప్పినా పర్వాలేదంటారు. 'వారిజాక్షులందు వైవాహికము లందు బ్రాణ విత్త మాన భంగమందు, జకిత గోకులాగ్ర జన్మ రక్షణమందు, బొంకవచ్చు, నఘముపొంద దధిప' అన్నారు. అలాంటి ఆపద సమయంలో గీతదాటవచ్చునని రాక్షసగురువుఆనాడు బలిచక్రవర్తికి ఉద్బోధించారు.ఇప్పుడా రాక్షస నీతినే మన రాజకీయ నాయకులు కొందరు అనుసరిస్తున్నారేమోననిపిస్తున్నది. రెండు తెలుగురాష్ట్రాల్లో జరిగిన, జరుగుతున్న కప్పదాట్లను చూస్తే ప్రజాస్వామ్యం ఎంతటి పతనావస్థకు చేరుకుంటున్నదో అర్థం చేసుకోవచ్చు. గతంలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించినవారే ఇప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వాస్తవంగా ఈ ఫిరాయింపులు ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవికాదు. ఏనాటి నుంచో ఉన్నాయనే విషయం అందరికి తెలిసిందే. అయితే గతంలో పార్టీ అంతసులభంగా మార్చేవారుకాదు. ముందు, వెనుక ఎంతో ఆలోచించేవారు. ముఖ్యంగా తమను ఎన్నుకున్న ప్రజలకు, కార్యకర్తలకుఎలా జవాబు చెప్పుకోవాలనే జంకుబొంకు ఉండేది. అంతేకాదు ఆనాడు పార్టీమారేనేతలు సిద్ధాంతాల పరంగా విభేదాలతో పార్టీని వదిలివెళ్లి మరోపార్టీలో చేరేవారు. గతంలో ఉన్న పార్టీద్వారా వచ్చిన పదవులకు రాజీనామా చేసి కొత్త పార్టీలోచేరి ఆ పార్టీ విధానాలతో మళ్లీ ప్రజల్లోకివెళ్లి తీర్పు కోరేవారు. ఇందిరా కాంగ్రెస్ పార్టీ అవతరణ తర్వాత పార్టీ ఫిరాయింపులు కొంతమేరకు పెరిగాయని చెప్పొచ్చు.ఆనాడు ఉన్న పరిస్థితుల్లో ఇందిరాకాంగ్రెస్ అధికారానికి వస్తుందని ఎవరూ అంచనా వేయలేక పోయారు. అందరి ఊహలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా అధికారంలోకి రావడంతో అందులోకి వలసలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత తెలుగుదేశం ఆవిర్భావం పిదప అలాంటి పరిస్థితులే నెలకొన్నాయి.ఆనాటి ఎన్నికల ముందు తెలుగుదేశం ఒక డ్రామా కంపెనీ అని, తీవ్ర పదజాలంతో విమర్శించిన పెద్దలెందరో తెలుగు దేశం గూటిలోకి చేరారు. తలదూర్చే సందు దొరికితే గుడారమంతా ఆక్రమించుకునే ఒంటెలా పార్టీలో ఆదిలో ఉన్నవారికంటే ఫిరాయింపుదారులదే పార్టీ అన్నట్లుగా తయారైంది. తెలుగుదేశం మొదటిసారిగా ఆగస్టులో ఎదుర్కొన్న సంక్షోభం తర్వాత ఈ ఫిరాయింపులు జోరందుకున్నాయి. ఆ తర్వాత తిరిగి కాంగ్రెస్‌లోకి వెళ్లడం, మళ్లీ తెలుగుదేశంలోకి రావడం,మళ్లీ కాంగ్రెస్‌లోకి ఇలా అధికారం ఎక్కడుంటే అక్కడికి ఈ కప్పదాట్లకు పాల్పడిన పెద్దలెందరో ఉన్నారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికల్లో ఇటు తెలంగాణలో టిఆర్ఎస్ అవశేష ఆంధ్రప్రదేశ్‌లో టిడిపికి స్పష్టమైన ఆధిక్యతను ప్రజలు కట్టబెట్టారు. మరే ఇతర పార్టీలపై ఆధారపడాల్సిన పనిలేదు. ఐదేళ్లవరకు ఎన్నికలు లేవు. కానీ దురదృష్టవశాత్తు అటు తెలంగాణలోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనూ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారు. వాస్తవంగా చూస్తే తెలుగు దేశం పార్టీలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆనాడు తెలంగాణ ఉద్యమంలోకి వెళ్తున్నప్పుడుటిడిపి ద్వారా వచ్చిన ఎమ్మెల్యే, డిప్యూటీస్పీకర్ పదవులను తృణ ప్రాయంగా త్యజించి మళ్లీ అక్కడి నుండి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. ప్రజాతీర్పుతో ఆనాడు ఆయన చేపట్టబోయే ఉద్యమానికి బలం చేకూర్చడమేకాక వ్యక్తిగతంగా కూడా ఆయన ఇమేజ్ బాగా పెరిగింది.అలాంటి కెసిఆర్ ఆ తర్వాత పార్టీఫిరాయింపులను ప్రోత్సహించారు.ఇతర పార్టీలనుండి గెలిచిన శాసన సభ్యులను తన పార్టీలోకి చేర్చుకొని పదవులు ఇచ్చారు. ఇక తెలుగుదేశాధీశుడు చంద్రబాబునాయుడు కూడా ఫిరాయింపులను ప్రోత్సహించడంలో ఏమాత్రం వెనుకంజవేయలేదు. ప్రధానంగా కర్నూల్ జిల్లాకుచెందిన ఒక ఎంపిని నెల రోజులు తిరగకముందే తన పార్టీ కండువ కప్పారు. ఇక 2019లో జరిగిన ఎన్నికల్లో టిడిపి పరాజయంపాలై వైఎస్సార్‌సిపి అధికారంలోకి రాగానే టిడిపి శాసనసభ్యులకు తమ పార్టీ కండువాకప్పి ఫిరాయింపులనుప్రోత్సహించారు. ఇప్పుడు తెలంగాణాలోనూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారికి తమపార్టీ కండువా కప్పే ప్రయత్నాలు చేస్తున్నది. ఇప్పటికే బిఆర్ఎస్ పదిమంది ఎమ్మెల్యేలు, మరో అరడజన్ మంది ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మరికొందరుశ్రావణమాసం మంచి రోజుల కోసం చూస్తున్నారు. దీనిపై బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వంనుండి ఆగ్రహావేశాలు వ్యక్తమవుతుంటే నీవునేర్పిన విద్యే నీరజాక్ష అంటూ కాంగ్రెస్ పార్టీ ఎద్దేవా చేస్తున్నది. ఇలా వారూవీరు అనికాదు.ఎవరికి అవకాశం దొరికితే వారు ఫిరాయింపులకు అగ్రపీఠమే వేశారు, వేస్తున్నారు.ఇక రాత్రికి రాత్రి కప్పదాట్లకు పాల్పడి పార్టీలుమార్చిన కొందరు నేతలు తాము నియోజకవర్గ అభివృద్ధికి, తద్వారా ప్రజలకుమరింత సేవలు చేసేందుకు పార్టీలు మార్చాల్సి వస్తుందని పదేపదే చెప్తున్నా,వారు ఎందుకు పార్టీలు మారారో,లక్ష్యాలు ఏమిటో తెలియని అమాయకులు కారు ప్రజలు.ప్రజా అవసరాలను, సమస్యలను గుర్తించి అవి పరిష్కరించి వారి హృదయాల్లో చోటు సంపాదించుకునే ప్రయత్నం చేయాలే తప్ప ఈపార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉన్న నాయకులు చేయదగిన పనికాదు. కేవలం అధికారం కోసమో, లేక గతంలో తాము చేసిన పాపాలు,కుంభకోణాలు, కేసులరూపంలో పాశుపతాస్త్రాలుగా మారి తమను శాశ్వతంగా భూస్థాపితం చేస్తాయేమోననే భయందోళనతోనే అధికశాతం నేతలు పార్టీ మారుతున్నారనేది కాదనలేని వాస్తవం. రేపు పార్టీకి అధికారంపోతే దుర్భిణిపెట్టి వెతికినా ఇలాంటి వారు కన్పించ కుండాపోతారు.కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకొని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీని వదలకుండా సేవలందిస్తున్న కార్యకర్తలను,రెండు, మూడు శ్రేణి నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇదేదో విమర్శలకోసమో, మరేవరినో కించపరిచేందుకు రాయడం లేదు. జరిగినా, జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమే. ఇప్పటికైనా నేతలు మనసుపెట్టి ఆలోచించాలి. ఈకప్పదాట్ల కట్టడికి శ్రీకారం చుట్టాల్సిన తరుణమిది. రాజకీయాలకు అతీతంగా,అన్నిపార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నిస్తే తప్ప కప్పదాట్లను నియంత్రించలేమనేది నిర్వివాదం.ఈకప్పదాట్లు ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు. •

## ఒక్క మాట

# కొత్త కోర్సుల రూపకల్పన జరగాలి

ఎన్.సీతారామయ్య

ప్రాథమిక దశలో అక్షర దీపం వెలిగించి అనంతర కాలంలో ఆ కాంతుల్ని వెదజల్లుతుంది. విజ్ఞానంకోసం పెట్టే పెట్టుబడి ఎప్పటికీ సత్ఫలితాలు అందిస్తుందనేది అక్షరసత్యం. నేడు మనదేశంలో పిల్లల చదువులు ధనార్జన యంత్రాలుగా మారిపోయాయి. కొందరికి తప్ప విజ్ఞానధనులుగా తీర్చిదిద్దలేకపోతున్నదనేది వాస్తవం. విద్యాబోధనను వ్యాపారంగా మార్చేసి విద్యాసంస్థల యాజమాన్యాల ధోరణే దీనికి ప్రధాన కారణం. కేంద్రంలో నరేంద్రమోడీ నేతృత్వంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు ప్రతిభా పాటవాల గుర్తింపు, పరీక్షల నిర్వహణలో విప్లవాత్మక మార్పులు, సర్కారీ బడుల్లో నాణ్యత పెంపు అంటూ బడి చదువులకు త్రిముఖ వ్యూహాన్ని నీతి ఆయోగ్ ప్రతిపాదించింది. ఇదంతా కొద్దిపాటి తేడాలతో ఎప్పటి నుంచో రకరకాల ప్రతిపాదనల్లో వచ్చిందే. ఉన్నత విద్యకు సంబంధించి కూడా ఉత్తమ పనితీరు కనబరిచే కళాశాలలకు,యూనివర్సిటీలకు స్వయంప్రతిపత్తి కట్టబెట్టాలని కూడా ప్రతిపాదించింది. విద్యాలయాల్ని శ్రేణులుగా వర్గీకరించి, కార్యసరళినిబట్టి పరిశోధనా నిధులు కట్టబెట్టి ఆలోచనచేసింది. దీని వల్ల స్థాయిబేధాలు తీవ్రతరమవుతున్నాయన్న యధార్థాన్నినీతి ఆయోగ్ అర్థంచేసుకోలేకపోయింది. ప్రభుత్వం 2020లో తీసుకువచ్చిన నూతన విద్యావిధానంలో సమగ్ర దృష్టి కొరవడింది. దేశంలో చివరగా 1992లో విద్యావిధానం మార్పులకు గురైంది. తర్వాత గడిచిన మూడు దశాబ్దాల్లో మారిన సామాజిక, రాజకీయ, ఆర్థిక, శాస్త్రసాంకేతిక రంగాల్లోని మార్పులకు అనుగుణంగా సమర్థవంతమైన ప్రణాళికతో దీన్ని తీర్చిదిద్దారా అంటే లేదని అనేక మంది విద్యావేత్తలు, సామాజిక నిపుణులు, విద్యార్థిసంఘాల నాయకులు,మేధావుల నుండి విమర్శలు వెలువెత్తాయి. పునాది స్థాయి నుంచి విద్యావ్యవస్థను పటిష్టపరిచి, ఉన్నత చదువులకు కాయకల్ప చికిత్స చేసి అర్హులు, సుశిక్షితులైన బోధనా సిబ్బందిని కొలువు తీరిస్తేనే పాలకుల దశాబ్దాల అసమర్థ నిర్వాకుల బారి నుంచి జాతి తెరిపిన పడగలిగేది.ప్రస్తుతం దేశంలోని 19-23 సంవత్సరాల వయసుగల యువతీ యువకుల్లో 28.4 శాతం మంది మాత్రమే ఉన్నత విద్యను అందుకోగలుగుతున్నారు. ఈయేడాది మార్చి 7న విడుదల చేసిన ఉన్నత విద్యపై అఖిల భారత సర్వే 2022-23 ప్రకారం ఉన్నతవిద్యలో విద్యార్థుల భాగస్వామ్య రేటు లేదా స్థూలనమోదు నిష్పత్తి 28.4 శాతం పెరిగింది. ఇది 2020-21 నుంచి 1.1 శాతం పెరుగుదల చండీగఢ్, పుదుచ్చేరి, ఢిల్లీ, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, కేరళ, తెలంగాణలో అత్యధిక బిఈఆర్ నమోదైంది. భారతదేశంలో ఉన్నతవిద్య అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని ఆ సర్వే తెలిపింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని అట్టడుగు వర్గాలకు మధ్య గణనీయమైన అసమానత ఉంది. వారు నాణ్యమైన ఉన్నత విద్యను పొందడంలో గణనీయమైన అడ్డంకులను ఎదుర్కొంటున్నారని ఆ సర్వేపేర్కొంది. దేశంలోని ఉన్నత విద్యాసంస్థలు అందిస్తున్న విద్య తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో పరిశోధనలు చాలా పరిమితంగా జరుగుతున్నాయి. బోధన సంస్థలు, పరిశోధన సంస్థలు వేర్వేరుగా ఉండడమే అందుకు కారణమని తేల్చింది. ఇతరదేశాలతో పోల్చితే భారతదేశంలో పరిశోధన, అభివృద్ధికి వెచ్చిస్తున్నఖర్చు, పరిశోధకుల సంఖ్య చాలాతక్కువని ఐక్యరాజ్యసమితి విద్యా శాస్త్ర సాంకేతికసంస్థ (యునెస్కో) 2017 నివేదిక పేర్కొన్నది. నాణ్యత లేకపోవడం, ఉద్యోగానికి ఉపయోగపడకపోవడంమన ఉన్నత విద్యలోనున్న పెద్ద బలహీనత. ఉద్యోగాల కోసం వెళ్లే గ్రాడ్యుయేట్లలో సగంమందికి ఇంటర్వ్యూలో పాల్గొనే మెలుకువలు కూడా ఉండడం లేదని ఇండియా స్కిల్స్ రిపోర్టర్2023 వెల్లడించింది. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో 20 శాతంమంది మాత్రమే తగిన ఉద్యోగాలకు అర్హులవుతున్నారని ప్రైవేట్ ఏజెన్సీ రిపోర్టుపేర్కొంది.ఇలాంటి మౌలిక లోపాలు, లొసుగులు, బలహీనతలను అధిగమించే సిఫార్సులుమాత్రం ముసాయిదాలో కనిపించవు.భావిసవాళ్లను ఎదుర్కొనేలా కోర్సుల రూపకల్పన, జవాబుదారీతనం సాకారమైతేనే మన ఉన్నతవిద్య గాడినపడే అవకాశం ఉంటుంది. •

# ఇసుక అక్రమ విక్రయాల్లో పాలకులే బాధ్యులు!

బొల్లిముంత సాంబశివరావు

ముప్పైఏడు రోజుల క్రితం ఎన్డీయే కూటమి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వ ఇసుక విధానాలను తిరగతోడి ఇసుకను ఉచితంగా ఇస్తున్నట్లు జీవో విడుదల చేసి, అందుకు మార్గదర్శకాలను రూపొందించింది. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిల్వ చేసిన 43 లక్షల టన్నుల ఇసుక రాష్ట్రంలో ఉందని గనులశాఖ అధికారులు చెప్పారు. రాబోయే మూడు నెలల్లో 88 లక్షల టన్నుల ఇసుక అవసరం ఉంటుందని గుర్తించి, సంవత్సరానికి 3.20 కోట్ల టన్నుల ఇసుక డిమాండ్‌గా ఉందని చెప్పారు. ఉచిత ఇసుక విధాన పంపిణీ కలెక్టర్ల ఆధ్వర్యాన జరుగుతుందని, ఆయా జిల్లాల్లో ఎంత ఇసుక అందుబాటులో ఉంది, ఆ ఇసుకను ఎవరి పర్యవేక్షణలో అందచేయాలో జిల్లాకలెక్టర్లు, జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటు చేసినిర్ణయం తీసుకుంటారు. ఇకపై ఇసుక నుంచి రూపాయి కూడా తీసుకోరాదని నిర్ణయించినట్లు చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించింది. ఉచిత ఇసుక విధాన ప్రకటనకు ముందే నిల్వ ఉన్న 43 లక్షల టన్నుల ఇసుకను టిడిపి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అక్రమ అమ్మకాలు జరిగిపోయాయి. ఉచిత ఇసుక అంటే, ఇసుక కావాల్సిన వారు రేవుకు వెళ్లి ఇసుకను తీసుకుని వెళ్లం. వారికి ఇష్టమైన పద్ధతుల్లో రవాణా సౌకర్యాన్ని ఉపయోగించుకోవడం, సొంత వాహనంలో కూడా తీసుకుని వెళ్లడం. చంద్రబాబు ప్రభుత్వం అందుకు భిన్నమైన విధానాలు అమలు జరుపుతున్నది. వైసీపీ ప్రభుత్వం టన్ను ఇసుకకు 475 రూపాయలు వసూలు చేస్తే, చంద్రబాబుప్రభుత్వం ఇసుక సీనరేజ్ కింద రూ.88 గుత్తేదారు తవ్విన ఖర్చుల కింద 30 రూపాయలు వసూలు చేయనున్నారు. తమ వాహనాల ద్వారా రవాణా చేస్తూ అందుకు బాడుగ వసూలు చేయనున్నది.ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాల్లో బోట్స్‌మెన్ హైసైటీల ద్వారా తవ్విన టన్ను ఇసుకకు రూ.225 చొప్పున తీసుకోనున్నది. రవాణా ఖర్చు కిలో మీటర్‌కి రూ. 4.90, నిర్వహణ ఖర్చు కింద రూ.20వసూలు చేయనున్నది.వీటి అన్నిటిపైనా 18 శాతం జిఎస్టీ విధించనున్నారు. ఇవన్నీ కలిపి టన్నుకు ఎంతఅనేది నిర్ణయం జరుగుతుంది. ఇలా ఇసుకపై వసూలు చేస్తున్నప్పుడు అది ఉచిత ఇసుక ఎలా అవుతుంది. ఉచిత ఇసుక పేరుతో ప్రాంతాలను బట్టి టన్నుకు 300 నుండి 1300 రూపాయలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వస్తే ఈ విధానం 2019 ముందున్న విధానమని టిడిపి నాయకులు మాట్లాడుతున్నారు.2014 నుంచి 2024వరకు ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక కుంభకోణాలు జరుగుతూనే ఉన్నాయి. ఇసుక మాఫియా పెద్దఎత్తున అక్రమ రవాణ ద్వారా వందల కోట్లు సంపాదించారు. సంపాదిస్తున్నారు. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆ ప్రభుత్వ మంత్రుల అండదండలుఅక్రమ



తవ్వకదారులకు లభిస్తూనే ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం మారినప్పుడల్లా ఇసుక కుంభకోణాలు బయటకు వస్తున్నాయి. పరస్పర ఆరోపణలు, ఎక్సరీలతో ప్రత్యర్థి పార్టీల నాయకులపై కేసులు బనాయించబడుతున్నాయి. 2014లో జరిగిన ఎన్నికల్లోగెలిచిన ఎన్డీయేకూటమి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆయన పాలనలో ఇసుక అక్రమ తవ్వకాలు పెద్దఎత్తున జరిగాయి. దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో ఉచిత ఇసుక విధానాన్ని చంద్రబాబు ప్రకటించాడు. ఇది కూడా తీవ్ర విమర్శలకు గురైంది. టిడిపి కార్యకర్తల, నాయకుల, జన్మభూమి కమిటీల చేతుల్లోకి ఇసుక రీచ్‌లువెళ్లి ఉచిత ఇసుక, ఖరీదైన ఇసుగామారింది. ట్రాక్టర్,లారీకి రేటు నిర్ణయించి కోట్లాది రూపాయలు వసూలు చేశారు.పెద్దఎత్తున అక్రమ తవ్వకాలు జరిగాయి. ఇసుక అక్రమ తవ్వకాలపై విచారణ జరిపిన ఎన్జీటి వంద కోట్లు జరిమానా విధించిందంటేనే అక్రమ తవ్వకాలు ఏ విధంగా జరిగింది వెల్లడవుతుంది. కాలుష్యనివారణ, నియంత్రణ మండలి నివేదిక ప్రకారం కృష్ణానదిలో పూడిక తీయడం కంటే ఇసుకను తీయడమే లక్ష్యంగా ఉందని పేర్కొన్నది. ఆంధ్రప్రదేశ్ అక్రమ మైనింగ్ తవ్వకాలను అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని ఏపి హైకోర్టు పేర్కొంది.ఎన్ని ఫిర్యాదులు వచ్చినా అధికారులు కళ్లుమూసుకున్నారని వ్యాఖ్యానించింది.2019లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో వైసీపీ పూర్తివిజయాన్ని సాధించి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. చంద్రబాబు పాలనలో 13 వందల కోట్ల ఇసుక కుంభకోణం జరిగిందని చెప్పి సమగ్ర ఇసుక విధానం ప్రకటించడానికి ఇసుక విక్రయాలనుమూడు నెలలు నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. ఈకాలంలో ఎమ్మెల్యేల పర్యవేక్షణలో పెద్దఎత్తున ఇసుక అక్రమ అమ్మకాలు జరిగాయి. కోట్లాది రూపాయలు సంపాదించారు. దీనిపై తీవ్ర విమర్శలు రావటంతో కొత్త ఇసుక పాలసీ ప్రకటిస్తూ జీవో 70 విడుదల చేసింది. దీని ప్రకారం టన్ను ఇసుకకు 475 వసూలు చేసింది.గనుల, ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) చట్టం1957 లోని సెక్షన్ 3(సి) కింద నిర్వహించిన ప్రకారం ఇసుక అనేది చిన్న ఖనిజం. ఎంఎండిఆర్ చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం మైనర్ ఖనిజాల మైనింగ్ లీజుల మంజూరుకు సంబంధించి నియమాల ఏర్పాటుకు సంబంధించి, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారాలు ఇస్తుంది. చట్టంలోని సెక్షన్ 23సి దానితో అనుసంధానించబడిన ప్రయోజనాల కోసం ఖనిజ అక్రమ మైనింగ్, రవాణాను, నిల్వను నిరోధించడానికి,నియమాలు రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉంటుంది. అందువల్ల అక్రమ మైనింగ్ నియంత్రణ రాష్ట్ర ప్రభుత్వాల శాసన,పరిపాలన అధికార పరిధిలో ఉంటుంది. టిడిపి, వైసీపీ ప్రభుత్వాలు చట్టంలో పేర్కొన్న విధానాలను అమలు జరపటంలో పూర్తిగా విఫలమవటమే కాకుండా తామే చట్టాలను అతిక్రమించి ఇసుక కుంభకోణాలకు పాల్పడ్డాయి. పాల్పడుతున్నాయి. సామాన్య మధ్యతరగతి ప్రజల ఇసుక వినియోగం నామమాత్రంగానే ఉంటుంది. పెద్దపెద్ద బిల్డర్లు, సంపన్న వర్గాలకే ఎక్కువగా ఇసుక అవసరం ఉంది. గతంలో చంద్రబాబు అమలు జరిపిన ఉచిత ఇసుక విధానం అవినీతి, అక్రమ తవ్వకాలకు నిలయమైంది. ఇప్పుడు ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానానికి ఆ ప్రమాదం లేదనుకోలేం. •

27-7pg5.qxd:27-7pg5.qxd 1/1/02 6:05 AM Page 1



# సైన్యం బలోపేతానికే 'అగ్నిపథ్'

## విపక్షాల విమర్శలను ఖండించిన ప్రధాని మోడీ

**లడక్, జులై 26:** అగ్నిపథ్ పథకం దేశ సైన్యాన్ని బలోపేతం చేయడానికి తీసుకొచ్చిన సంస్కరణ అని మోడీ తెలిపారు. అగ్నిపథ్ పథకం పై విపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రధాని మోడీ తీవ్రంగా ఖండించారు. భారత బలగాలకు సంబంధించి పెన్షన్ నిధులు ఆదా చేయసేందుకే ఈ పథకం తీసుకువచ్చారంటూ చేస్తోన్న వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాన్ని సమర్థిస్తూ మాట్లాడిన ఆయన దేశ సైన్యాన్ని ఆధునీకరించడానికి, బలోపేతం చేయడానికి, బలోపేతం చేయడానికి అవసరమైె సంస్కరణ అని తెలిపారు.'ఆర్మీ సంస్కరణకు అగ్నిపథకం ఒక ఉదాహరణ. ఆర్మీ అంటే రాజకీయనాయకులకు



సెల్యూట్ చేయడానికి,పరేడ్లు చేయడానికి అని కొందరు అనుకుంటారు. కానీ సైన్యం అంటే 140 కోట్లమంది భారతీయుల విశ్వాసం అని మోడీ వెల్లడించారు. రాజకీయ వివాదాలలో పాల్గొనడం కంటే సాయుధదళాల నిర్ణయాలను గౌరవించడం పై మోడీ వెల్లడించారు. రాజకీయ వివాదాలలో పాల్గొనడం కంటే సాయుధ నిర్ణయాలను గౌరవించడంపై ఎన్డీయే ప్రభుత్వం దృష్టి సారించిందని నొక్కి చెప్పారు. పెన్షన్‌కు సంబంధించిన తాము ఏ నిర్ణయాలు తీసుకున్నా. ఆ ప్రభావం భవిష్యత్తు ప్రభుత్వాలపైనే పడుతుందని వ్యాఖ్యానించారు. అగ్నిపథకంపై ప్రజల్ని తప్పుదోవ పట్టించేవారు సైనికుల రక్షణను పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. వారు గతంలో వన్ ర్యాంక్ వన్ పెన్షన్ విషయంలో తప్పుడు వాగ్దానాలు చేశారని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం మాత్రం ఓఆర్ఓపీ విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. సైన్యంలో యువరక్తం ఉండేలా చూసు కోవడం, ఎల్లప్పుడూ యుద్ధానికి సిద్ధంగా ఉండేలా చూడటమే ఈ పథకం లక్ష్యం. దేశ భద్రతకు సంబంధించిన దీనిపై కొందరు మాత్రం రాజకీయాలు చేయడం దురదృష్టకరం. ఆర్మీలో వేల కోట్ల రూపాయల కుంభకోణాలు చేసింది వీర్తే అని తీవ్రంగా విమర్శించారు. కార్గిల్ 25వ విజయ దివస్‌ను పురస్కరించుకొని శుక్రవారం ఆయన లద్దాక్ వెల్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమరజవాన్లకు నివాళు లర్పించారు. వీర జవాన్ల కుటుంబాలతో ముచ్చటించారు. ఈసందర్భంగా షింకులా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు మోడీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలి బ్లాస్ట్ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు సైనిక బ్లాస్ట్ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళా లను వేగంగా తరలించేందుకు సైనిక సామాగ్రిని చేంవేసేందుకు ఈ సొరంగం సమర్థంగా ఉపయోగపడుతుంది. దీని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగంగా గుర్తింపు సాధించనున్నది.



లద్దాఖ్‌లోని యుద్ధ స్మారక స్థూపం వద్ద అమరులకు నివాళులు అర్పిస్తున్న ప్రధాని మోడీ

## కార్గిల్ అమరులకు రాష్ట్రపతి ముర్ము నివాళి

**న్యూఢిల్లీ, జులై 26 :** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఎక్స్ వేదికగా అమరవీరుల త్యాగాలను గుర్తుచేసు కున్నారు. 'మన సాయధ దళాల ధైర్యం, పరాక్రమానికి ప్రతీక విజయగాథ. 1999 నాటి కార్గిల్ యుద్ధంలో మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన ప్రతి జవాన్లకు నివాళులర్పిస్తున్నా. వారి త్యాగం,శౌర్యం నుంచి దేశ ప్రజలంతా స్ఫూర్తి పొందుతారు. జై హింద్ జై భారత్ణ్ అని రాష్ట్రపతి రాసుకొచ్చారు. కార్గిల్ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘన నివాళులర్పించారు. లద్దాఖ్‌లోని యుద్ధస్మారకాన్ని ఆయన సందర్శించారు. భారత భూభాగాన్ని ఆక్రమించాలని ప్రయత్నించిన పాకిస్థాన్ సేనలను తరిమి కొట్టిన భారత సైన్యంవీర పరాక్రమానికి ప్రతీక. కార్గిల్ యుద్ధం ఆ విజయగాథకు నేటితో సరిగ్గా పాతి కేళ్లు. ఈ నేపథ్యంలో నాటి యుద్ధంలో అమ రులైన వీర జవాన్లకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నివాళలులర్పించారు. కార్గిల్ 25వ విజయ్‌దివస్‌ను పురస్కరించుకుని కార్గిల్‌లోని ద్రాస్‌లో గల యుద్ధవీరుల స్మారకాన్ని ప్రధాని మోడీ సందర్శించారు. యుద్ధంలో ప్రాణాలర్పించిన వీర సైని కులకు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అమర జవాన్ల సతీమణులు, కుటుంబ సభ్యులతో ప్రధాని కొద్దిసేపు ముచ్చటించారు. ఇక,ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం వద్ద కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అమర జవాన్లకు నివాళులర్పించారు. ద్రాస్‌లోని కార్గిల్ యుద్ధస్మారకంవద్ద చీఫ్ ఆఫ్‌డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్‌చౌహాన్ అంజలి ఘటించారు. వారి త్యాగాలను వృధా కానివ్వబోమని అన్నారు.



## భారత్‌లో యేటా 2.5 శాతం పెరుగుతున్న కేన్సర్ కేసులు

### లోక్‌సభలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా

**న్యూఢిల్లీ, జులై 26:** భారత్‌లో కేన్సన్ కేసులు పెరుగుతున్నాయని కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో కేన్సర్ రోగులకు అందుబాటు ధరల్లో చికిత్స, మందులు అందించేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా లోక్‌సభకు తెలిపారు. శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడిన జెపి నడ్డా భారత్‌లో యేటా కేన్సర్ కేసులు 2.5 శాతం పెరుగుతున్నట్లు వెల్లడించారు. పురుషుల్లో నోటి, ఊపిరితిత్తుల కేన్సర్లు, మహిళల్లో రొమ్ము కేన్సర్ కేసులు పెరుగుతున్నట్లు చెప్పారు. దేశంలో యేటా 15.5 లక్షల కేన్సర్ కేసులు నమోదవుతున్నట్లు సభకు వివరించారు. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేన్సర్ చికిత్స కోసం వినియోగించే మందుల ధరలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు నియంత్రిస్తోందని తెలిపారు. ప్రభుత్వం విధించిన ధరల పరిమితి కారణంగా రోగులకు యేటా రూ. 294 కోట్లు ఆదా అవుతోందన్నారు. ఇక హెల్త్‌కేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై సభ్యులు అడిగిన మరో ప్రశ్నకు నడ్డా స్పందిస్తూ ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని చెప్పారు. ఎక్కువ మంది వైద్యులు ఉండేలా మెడికల్ కాలేజీల విస్తరణ జరుగుతోందని వివరించారు. వైద్య విద్య నాణ్యత, పరిమాణంలో సమతుల్యత ఉండాలన్నారు. 2014లో మెడికల్ కాలేజీల సంఖ్య 387 ఉండగా.. ప్రస్తుతం ఆ సంఖ్య 731కి పెరిగినట్లు చెప్పారు. ఇక అదే సమయంలో ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య 51,348 నుంచి 1,12,112 (1.12 లక్షలు)కు పెరిగిందని నడ్డా సభకు తెలిపారు. వైద్య విద్యార్థులకు పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు 2014లో 31,185 ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 72,627కు పెరిగినట్లు వివరించారు.

# కమలా హ్యారిస్‌కు ఒబామా దంపతుల మద్దతు

**వాషింగ్టన్, జులై 26:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌కు డెమొక్రాట్లనుంచి మద్దతు భారీగాపెరుగుతోంది. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆతని భార్య మిషెల్లీ ఒబామాలు కమలా హ్యారిస్ అభ్యర్థిత్వానికి మద్దతుపలికారు. ఈ దంపతులతో కమలా హ్యారిస్ ముచ్చటిస్తున్నట్లుగా ఉన్న ఒక విడియోకాల్ నెట్‌లో వైరల్ అయింది. నేనుకానీ మిషెల్లీకాని మీరు ఓవల్ ఆఫీసులోనికి వచ్చేందుకు అవసరమైన అన్నిరకాలుగా మద్దతు ఇస్తామని ఈ ఎన్నికల్లో మా మద్దతు మీకే ఉంటుందని ఒబామా అన్నట్లు వైరల్ అయింది. మీరంటే మాకకు ఎంతో గర్వంగా ఉంది. ఇదొక చరిత్రాత్మకం అవుతుందని మాజీ ప్రథమ మహిళ కమలా హ్యారిస్‌తో అన్నారు. ఒబామా దంపతులు ఇచ్చిన ఎండార్స్‌మెంట్‌కు కమలా హ్యారిస్ కృతజ్ఞతలు చెప్పారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్‌పై పోటీకి కమలా హ్యారిస్



అనూహ్యంగా పోటీలోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ పోటీనుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించిన వెంటనే ట్రంప్‌కు మద్దతు భారీగాపెరిగింది. అ దేసమయంలో విరాళాలు కూడా భారీ ఎత్తున అందాయి. అయితే హటాత్తుగా రేసులోకి కమలా హ్యారిస్ రావడంతో ట్రంప్‌కు గట్టి పోటీ ఏర్పడుతుందని పరిశీలకులు చెపుతున్నారు. అమెరికా మొట మొదటి నల్లజాతి అధ్యక్షుడుగా ఒబామా రెండుపర్యాయాలుపనిచేసిన సంగతి తెలిసిందే. డెమొక్రాట్‌పార్టీ తరపున ఆయన పనిచేసి దశాబ్దం కావస్తున్నందున మూడోసారి ఆయనకు అవకాశం లేదు. ఒబామా గత ఎన్నికల్లో బైడెన్‌కు మద్దతునిచ్చారు. బిగ్‌మనీ ఫండ్ రైజర్స్‌లో బైడెన్‌కు తోడుగా నిలిచారు. ఇపుడు కమలా హ్యారిస్‌పేరు అధికారికంగా ప్రకటించిన వెంటనే ఆమెకు కూడా విరాళాలు వెల్లువలా వచ్చిపడతాయని చెపుతున్నారు. తొలుత ఒబామా కమలా హ్యారిస్‌పట్ల ఎటూ తేల్చలేకుండా మౌనం వహించారు. బైడెన్ తన వైస్‌ప్రెసిడెంట్ కమలా హ్యారిస్‌కు మద్దతుప్రకటించడంతో ఆమెపేరు రేసులోకి వచ్చింది. అయితే పార్టీ అధికారికంగా ప్రకటించేంతవరకూ ఒబామా చెప్పకూడదనుకున్న మాటవాస్తవమే. ఇపుడు ఒబామా దంపతులు కమలాహ్యారిస్‌కు మద్దతు పలకడంతో ఆమెకు విరాళాలు కూడా వెల్లువలా వస్తుండటం విశేషం.

# ఫ్రాన్స్‌లో స్పీడ్‌రైల్వే నెట్‌వర్క్‌పై విద్రోహుల దాడి



**పారిస్, జులై 26:** ప్యారిస్ ఒలింపిక్స్ ప్రారంభానికి ముందు ఫ్రాన్స్‌లో అత్యంత వేగంగా నడిచే రైల్ నెట్‌వర్క్‌కు విఘాతం కలిగింది. దుండగుల దాడులు, నెట్‌వర్క్ వైఫల్యాలు కొంత తోడవడంతో శుక్రవారం సుదీర్ఘ సమయం పాటు రైల్‌నెట్‌వర్క్ దెబ్బతిన్నది. ఎక్కువగా విద్రోహ చర్యలకు పాల్పడ్డాని ఈ దాడులతో చాలావరకూ రైళ్లను రద్దుచేసినట్లు ఎస్‌ఎన్‌సిఎఫ్ ప్రకటించింది. ఇది కచ్చితంగా విద్రోహచర్యలేనని అధికారగణం వెల్లడించింది. ఇదొక కుట్రపూ రితమైన భారీ దాడి అని టిజివినెట్‌వర్క్‌ను నిలిపివేసే దురుద్దేశ్యంతో జరిగిన దాడి అని ప్రకటించింది. ఎస్‌ఎన్‌సిఎఫ్ ఇలాగే గతంలో కూడా అనేక సార్లు ఏకకాలంలో అనేక దాడులకు గురయిందని ట్రైన్ ఆపరేటర్ వెల్లడించారు. అట్లాంటిక్, ఉత్తర, తూర్పులైన్లకు భారీ విఘాటం కలిగిందని వెల్లడించింది. ఆరాచక దాడులు తమ సౌకర్యాలను దెబ్బతీసేందుకు పెద్ద ఎత్తున అమలుచేస్తున్నారని అన్నారు. ఫ్రాన్స్ రవాణా మంత్రి పాట్రిస్ విర్‌గ్రెట్టీ మాట్లాడుతూ ఇదొక కుట్రపూరితమైన చర్య అని అన్నారు. టిజివి రైల్ నెట్‌వర్క్‌పై టార్గెట్‌గా దాడులు చేసారన్నారు. ఫ్రాన్స్‌లోని ఉత్తర, తూర్పు, వాయవ్య ఫ్రాన్స్‌లో ఈ వారంతంలోనే మరోసారి ఈకుట్రలు ఉంటాయన్న హెచ్చరికలు అందాయి. వీటన్నింటినీ కూడా తమ ప్రభుత్వం విఫలం చేస్తుందన్నారు.

ఎన్ఎన్‌షిఎఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జీన్ పియరీ ఫరాండో మాట్లాడుతూ ఎనిమిది లక్షల మందిప్రయాణీకులకు ఇబ్బందులు ఏర్పడ్డాయని చెప్పారు. నెట్‌వర్క్ దాడి ఫలితంగా రైళ్లను ఇతర ట్రాక్‌లపైకి మళ్లించారు. అందులోనే చాలావరకూ రైళ్లను రద్దుచేయాల్సి వచ్చిందని నెట్‌వర్క్ చీఫ్ చెప్పారు. ఆగ్నేయ ఫ్రాన్స్‌లైన్ మాత్రమే దాడులకు గురి అయినా వెంటనే అణిచివేసారని తేలింది. ఈసందర్భంగా ప్రయాణీకులు తమ ట్రిప్‌లను వాయిదా వేసుకోవాలని, రైలు స్టేషన్లకు దూరంగా ఉండాలని అప్రమత్తం చేస్తూ సూచనలు జారీచేసారు.

# పపువా న్యూగినియాలో దాడులు: 26 మంది మృతి

**పోర్ట్‌మోర్స్‌బీ(పపువాన్యూగినియా),జులై 26:** పపువాన్యూగినియాలోని మారుమూల ప్రాంతంపై ఒక యువకుల గ్యాంగ్ విచ్చలవిడిగా దాడులుచేయడంతో సుమారు 26 మంది చనిపోయారు. వారిలో 16మంది చిన్నారులు కూడా ఉన్నట్లు తేలింది. మృతుల సంఖ్య 50కిసైతం పెరిగే అవకాశం ఉంది. పపువాన్యూగునియాలోని మారుమూల గ్రామీణప్రాంతంలో ఈ దాడులు జరిగాయి. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిటీ చీఫ్ వోల్కర్ టర్క్‌మాట్లాడుతూ ఒక భూమి వివాదంలోనే ఈ హత్యాకాండ కొనసాగిందని భావిస్తున్నట్లు తెలిపారు. బాధ్యులైనవారిని వెంటనే అరెస్టుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వర్నర్ అల్లాన్ బర్డ్ మాట్లాడుతూ ప్రతి లక్షమందికి 20 మంది పోలీసులు మాత్రమే ఉన్నారని, బాధితులంతా తూర్పు సెపిక్‌ప్రావిన్స్‌కు చెందినవారని అక్కడే ఈ దాడులు జరిగాయన్నారు. స్థానిక పోలీసులు దాడులకు పాల్పడినవారిలో 30 మందిని గుర్తించారని, ఈ దాడులన్నీ కూడా ఈనెల 16, 18 తేదీల్లో మాత్రమే జరిగినట్లు తేల్చారు.



అంగోరామ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పీటర్‌మండి మాట్లాడుతూ ఈగ్యాంగ్ తుపాకులు, కత్తులు, గొడ్డళ్లతో దాడులకు పాల్పడ్డారన్నారు. ఈ గ్యాంగ్ బాధితులపై అత్యాచారాలు దాడులుచేసి చంపేసినట్లు తేలింది. మహిళలు బాధతో అల్లాడారని, చిన్నపిల్లలు అరుపులు కేకలుతో విలవిల్లాడారని అదృష్టం కొద్దీ వారి దృష్టిలో తాను పడలేదని ఆ పరిసరాల్లోనే నక్కి రక్షణపొందిన ఒక మహిళ చెప్పింది. ఇది ఆకస్మికదాడి అని మేం సాయం చేయలేకపోయామన్నారు. సెపిక్ నదీతీరంలోనే ఈ గ్రామం ఉండటంతో మృతుల్లో కొందరిని అలాగే వదిలివేసినా మరికొందరిని నదిలోకి పారవేయడంతో ఈ మృతదేహాలను మొసళ్లు లాక్కెళ్లాయి. గడచిన ఆరునెలలుగా ఈ ప్రాంతంలో శాంతి భద్రతలు క్షీణించాయని గవర్నర్ బర్డ్ చెప్పారు. ఏడాది క్రితం భూయాజమాన్యంపై గిరిజన తెగల మధ్య వివాదం నడుస్తోంది. ఈ వివాదంతోనే ఎంగా ప్రావిన్స్‌లో మూడునెలలపాటు లాక్‌డౌన్ నడిచింది. దానితో పోలీసులు కర్ఫ్యూ విధించి ప్రయాణ ఆంక్షలు విధించారు. ఈప్రావిన్స్‌లోనే సుమారు 4.30 లక్షలమందివరకూ నివసిస్తున్నారు. అంతకుముందు ఇదే ప్రాంతంలో తీవ్రస్థాయి భూకంపం వచ్చింది. సుమారు 1000కి పైగా ఇళ్లు ధ్వంసం కాగా ఐదుగురుచనిపోయారు. కాగా దాడుల్లో 33 మంది అందరూయువకులే పాల్పడ్డారని ప్రావిన్స్ కమాండర్ జేమ్స్ బౌగెన్ తెలిపారు. పపువా న్యూగినియా యునిసెఫ్‌ప్రతినిధి ఎంజెల్లా కియార్నీ మాట్లాడుతూ గిరిజన హింస పేట్రేగుతోందని, మహిళలు చిన్నారులపైనే ఎక్కువ జరగడం విచారకరమని అన్నారు.

## వ్యవస్థలను నిర్వీర్యం చేశారు

### బిజెపి పాలకులపై యుపి మాజీ సిఎం అఖిలేష్ ధ్వజం



**న్యూఢిల్లీ, జులై 26:** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కాషాయ పాలకులు లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. బిజెపి నేతలు ప్రతి వ్యవస్థనూ నిర్వీర్యం చేశారని, ప్రతి విభాగాన్ని ధ్వంసం చేశారని ఆరోపించారు. ఢిల్లీ వైపైకి యుపి డిప్యూటీ సిఎం కేశవ్ ప్రసాద్ మౌర్య పాస్‌వర్డ్‌లా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాన్ని ఇలాగేనా నడిపేదని ఆయన ప్రశ్నించారు. యుపిని ఇలా పాలించరాదని పేర్కొన్నారు. కాషాయ పాలకులు యుపి ప్రజలను మోసగిస్తున్నారని మండిపడ్డారు. ఎస్పీ ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని, తమ పార్టీ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని అఖిలేష్‌యాదవ్ స్పష్టం చేశారు. మరోవైపు కేంద్ర బడ్జెట్‌పై టిఎంసి ఎంపి శత్రుఘ్నసిన్హా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్ర బడ్జెట్‌లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలను సంతృప్తి పరిచేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారని, తెలంగాణ, పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ వంటి పలు రాష్ట్రాలను విస్మరించారని మండిపడ్డారు. బెంగాల్‌కు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, ఇది కేవలం కుర్చీని కాపాడుకునే బడ్జెట్ మాత్రమేనని దుయ్యబట్టారు. అగ్నివీర్ పథకంపై ప్రధాని మోడీ ప్రకటనను ప్రస్తావిస్తూ ఇది యువతకు వారి కుటుంబాలకు ఎలాంటి మేలు చేసే పథకం కాదని విమర్శించారు. ఇక దేశంలో అత్యంత ప్రముఖ నేతల్లో మమతా బెనర్జీ ఒకరని అనడంలో ఎలాంటి సందేహం లేదని శత్రుఘ్న సిన్హా పేర్కొన్నారు.

## ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు.. చిక్కుకుపోయిన 50 మంది యాత్రికులు

**డెహ్రాడూన్, జులై26 :** భారీ వర్షాలు కురుస్తుండడంతో ఉత్తరాఖండ్‌లోని మద్మహేశ్వర దేవాలయం వద్ద 50 మంది యాత్రికులు చిక్కుకుపోయినట్లు అధికారులు వెల్లడించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. మరోవైపు పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు హిల్‌స్టేట్‌కు వెళ్లిన యాత్రికులు ఈ వర్షాలకు చిక్కుకుపోతున్నారు. తాజాగా రుద్ర ప్రయాగ్ జిల్లాలోని మద్యహేశ్వర ఆలయం సమీపంలో సుమారు 50 మంది యాత్రికులు ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు మార్కండ నదిపై నిర్మించిన తాత్కాలిక వంతెన కొట్టుకుపోయినట్లు పేర్కొన్నారు. దీంతో ఆలయానికి వెళ్లిన భక్తులు అక్కడ చిక్కుకు పోయినట్లు వెల్లడించారు. సమాచారం అందు కున్న రెస్క్యూటీమ్ యాత్రికులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.కాగా గత కొద్దిరోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

## ఒకే ఫ్యామిలీలో తొమ్మిది మంది సహా 14 మందికి జీవిత ఖైదు

**లక్నో, జులై 26:** 17ఏళ్లనాటి హత్య కేసులో బదౌనీలో ప్రత్యేక కోర్టు జడ్జి సంచలన తీర్పు ఇచ్చారు. 14 మందికి జీవిత ఖైదు, జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే ఉత్తరప్రదేశ్‌లోని బదౌన్ జిల్లా ఖర్కోల్ గ్రామంలో పాన్ సింగ్ అనే వ్యక్తిని హత్య చేసిన కేసులో వీరంతా దోషులుగా తేలడంతో ప్రత్యేక జడ్జి రేఖా శర్మ వారందరికి శిక్షలుఖరారు చేశారు. వీరిలో ఆరుగురికి రూ.50 వేలు, ఎనిమిది మంది దోషులకు రూ.30 వేలు చొప్పున జరిమానా విధించారని ప్రభుత్వం తరఫు న్యాయవాది వెల్లడించారు. 2007 ఫిబ్ర వరిలో కరీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖార్కొల్ గ్రామంలో రాధేశ్యామ్ అనే వ్యక్తి హత్య కు గురయ్యాడు. ఈ ఘటన జరిగిన ఎనిమిది రోజుల తర్వాత అతడి కుటుంబసభ్యులు, బంధువులు పాన్‌సింగ్ ఇంటిపై దాడిచేశారు. పోలీసులకు బాధిత కుటుంబం చేసిన ఫిర్యాదు మేరకు పాన్‌సింగ్ ఇంటి వద్ద బహిరంగ కాల్పులు జరపడంతోపాటు కర్రలతో దాడి చేసి దోపి డీకి పాల్పడ్డాడు.ఆ తర్వాత అతడిని గొడ్డలితో నరికి చంపారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు 12 మందిపై దోపిడీ, హత్య కేసులు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా మరో నలుగురిపైన ఛార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో ఉండగానే వీరిలో ఇద్దరు మరణించారు. తాజాగా ఈ కేసు తుది విచారణలో రాధేశ్యామ్ సోదరుడు ఉర్మాన్‌తోపాటు14మందిని దోషులుగా నిర్ధారించి జీవితఖైదు విధిస్తూ జడ్జి రేఖాశర్మ తీర్పు ఇచ్చారు. దోషులంతా రాధేశ్యామ్ కుటుంబసభ్యులు లేదా బంధువులే కావడం గమనార్హం.



## రాజస్థాన్,బీహార్‌లకు కొత్త బిజెపి చీఫ్‌లు

న్యూఢిల్లీ,జులై 26: భారతీయ జనతాపార్టీ రెండు రాష్ట్రాలకు పార్టీ కొత్త అధ్యక్షులను ప్రకటించింది. బీహార్, రాజస్థాన్‌లలో ఉన్న ప్రస్తుత అధ్యక్షులను మారినచంది. పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ఈమేరకు ప్రకటన విడుదలచేసారు. పార్టీ చీఫ్ జెపినడ్డా బీహార్‌కు దిలీప్ జైస్వాల్‌ను నియమించారని తెలిపారు., శాసనమండలి సభ్యులుగా ఉన్న జైస్వాల్ ప్రస్తుతం కొనసాగుతున్న సామ్రాట్‌చౌదరి స్థానంలో పనిచేస్తారు. చౌదరి ప్రస్తుతం బీహార్ డిప్యూటి సిఎంగా ఉన్నారు. అలాగే రాజ్యసభ సభ్యుడు మదన్‌రాథోర్‌ను రాజస్థాన్ కొత్త బిజెపి అధ్యక్షుడుగా నియమించారు. ప్రస్తుతం అక్కడ కొనసాగుతున్న సిపిజోషి స్థానంలో రాథోర్‌ను నియమించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రకటించారు. ఈ నియామకాలు వెంటనే అమలులోకి వస్తాయని అరుణ్‌సింగ్ తెలిపారు.

## 37కు పెరిగిన గుజరాత్ చాందిపుర వైరస్‌కేసులు



**గాంధీనగర్, జులై 26:** రాష్ట్రంలో చాందిపుర వైరస్ కేసులు పెరుగుతున్నట్లు గుజరాత్ ఆరోగ్యశాఖప్రకటించింది. ఇప్పటివరకూ రాష్ట్రంలో 37 కేసులు వెలుగులోకి వచ్చినట్లు రాష్ట్ర ఆరోగ్యమంత్రి రుషికేష్ పటేల్ వెల్లడించారు. ఈవైరస్‌ను కట్టడిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన కార్యాచరణ అమలుచేస్తోందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఇప్పటివరకూ 133 చాందిపుర వైరస్ కేసులు నమోదయినట్లు ఆయన తెలిపారు. వీటిలో37 కేసులు మాత్రమే వైరస్‌తో ఉన్నాయని మిగిలిన కేసులు పరీక్షల ఫలితాలు రావాల్సి ఉందన్నారు. అయితే ఇప్పటికిప్పుడు ఈ చాందిపురవ ఐరస్‌ను అక్యూట్ వైరల్ సిండ్రోమ్ అని గుర్తించలేమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌కూడా రాష్ట్రంలో చాందిపురవైరస్ పరిస్థితిని సమీక్షించారు. అంతేకాకుండా ఈ మహమ్మారి వ్యాప్తిని అరికట్టేందుకు ఎప్పటికప్పుడు కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోని పశ్చిమ, మధ్య, దక్షిణ ప్రాంతాల్లో ఈ వైరస్ జాడ ఎక్కువగా ఉన్నట్లు కేంద్రారోగ్యశాఖ వెల్లడించిన సంగతి తెలిసిందే. పరిశుభ్ర వాతావరణం ఏర్పాటుచేసుకోవాలని, పరిశుభ్రతమే కీలకమని ఆరోగ్యశాఖ హెచ్చరికలు జారీచేసింది. ఎక్కువగా 15 ఏళ్లలోపున్న వారికే ఈ వైరస్ వెంటనే సోకుతున్నదని జ్వరంతోకూడిన అస్వస్థత నిరంతరం ఉంటుందని, కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా దారితీస్తున్నట్లు ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఇప్పటివరకూ ఈ వైరస్ కట్టడికి స్పష్టమైనచికిత్స విధానం అంటూ ఏదీలేదు. 2024 జూన్‌నుంచి కూడా ఎక్యూట్ ఎన్సెఫలిటిస్ సిండ్రోమ్ వ్యాప్తిలో ఉంది. 15ఏళ్లలోపున్న చిన్నారులకే గుజరాత్‌లో ఎక్కువగా ఈ ఎఇఎస్ వైరస్‌సోకుతున్నట్లు ఆరోగ్యశాఖ గుర్తించింది.



## కెనడాలో కార్చిచ్చు .. సగం భస్మీపటలమైన జాస్పర్ నగరం

**వొట్టావా, జులై 26 :** కెనడాలో కార్చిచ్చు తాజాగా సగం జాస్పర్ నగరాన్ని బూడిదగా మార్చేసాయి. దీంతో వేలమంది ఆప్రాంతాన్ని వదిలి వెళ్లిపోయారు. కెనడాలో రేగిన కార్చిచ్చు శరవేగంగా పట్టణాలకు వ్యాపిస్తున్నాయి. తాజాగా జాస్పర్ నగరాన్ని అవి తాకాయి. ముఖ్యంగా జాస్పర్‌లో అగ్నికీలలు చేరుకున్నాయి. దాదాపు 100 మీటర్ల ఎత్తున ఎగిసిపడుతున్న నిప్పు ఇక్కడి ఇళ్లు, వ్యాపార సంస్థలను కాల్చిబూడిద చేస్తోంది. ఈ మంటలు ఐదు కిలోమీటర్ల దూరంలో చేరుకోవడానికి కేవలం 30 నిమిషాల సమయం పట్టిందంటే.. అవి ఎంత వేగంగా వ్యాపిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. చాలా మంది ఫస్ట్ రెస్పాండర్లు కూడా ఈ పట్టణాన్ని వదిలి వెళ్లి పోయారు. అలార్టా ప్రీమియర్ డెనీయల్లీ స్మిత్ విలేకర్ల సమావేశంలో ఈ విషయం చెబుతూ కన్నీటి పర్యంతమయ్యారు. ప్రజలకు ఇది అత్యంత కష్టకాలమన్నారు. దాదాపు 50శాతం పట్టణం కాలిపోయినట్లు ఆమె పేర్కొన్నారు. భారీ సానతయిలో పునర్ నిర్మాణ కార్యక్రమాలు జరగాల్సి ఉందని పేర్కొన్నారు.



## కేరళ, బెంగాల్ గవర్నర్ కార్యాలయాలకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, జులై 26 :** పెండింగ్ బిల్లుల విషయంలో కేరళ, బెంగాల్ గవర్నర్లకు సుప్రీం కోర్టు నోటీసులు జారీచేసింది. కేరళ, పశ్చిమ బెంగాల్ గవర్నర్ కార్యాలకు సుప్రీం నోటీసులు జారీ చేసింది.గవర్నర్ వద్ద పలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. పిటిషన్‌పై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్‌డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పరిద్వాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం కేంద్ర హోంశాఖకు,గవర్నర్ కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. రాష్ట్రపతికి పంపించాల్సిన బిల్లులపై ఆమోదం తెలపకుండా ఆలస్యం చేస్తున్న గవర్నర్లు చర్యను సవాలు చేస్తూ కేరళ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశాయి. ఏడాదికి పైగా ఏనిమిది బిల్లులపై గవర్నర్లు ఆమోదం తెలపకుండా ఆపుతున్నారని, ఆలస్యానికి గల కారణం తెలియజేయట్లేదని రెండు రాష్ట్రాలు తమ పిటిషన్‌లలో పేర్కొన్నారు. దీంతో సుప్రీం కోర్టు గవర్నర్లకు నోటీసులు జారీ చేసింది.

## మంగళసూత్రం ధరించవద్దన్న టీచర్ సస్పెన్షన్

**జైపూర్, జులై 26:** గిరిజన కుటుంబాలు సింధూరం ధరించవద్దని, అలాగే మంగళసూత్రాలను కూడా ధరించవద్దని, మహిళలు, బాలికలు ముందు విద్యపై మక్కువ పెంచుకోవాలని రాజస్థాన్ టీచర్ మనేకా దామోర్ చేసిన ప్రసంగంపై ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకుంది. ఆమెను సస్పెండ్‌చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.రాజస్థాన్ విద్యాశాఖ ప్రతిష్టను ఆమె దిగజార్చారని, రాజస్థాన్ ప్రతిష్టకు కూడా మచ్చతెచ్చారని విద్యాశాఖపరిధిలో రాజస్థాన్ కండక్ట్ రూల్స్ పరిధిలో ఆమెను సస్పెండ్‌చేసినట్లు ఉన్నతాధికారులు ప్రకటించారు. ఈనెల 19వ తేదీ బన్స్‌వారాలోని మంగర్‌లో జరిగిన మెగా రాలీలో దామోర్ మాట్లాడుతూ గిరిజన మహిళలు పండితులు



చెప్పేది అనుసరించనవసరం లేదని అన్నారు. గిరిజన కుటుంబాలు సింధూరం వాడాల్సిన పని లేదని, మంగళ సూత్రం కూడా ధరించనవసరం లేదన్నారు. అయితే గిరిజన సొసైటీకి చెందిన మహిళలే దమోర్ వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. దామోర్‌ప్రసంగంపై విద్యాశాఖ కు ఫిర్యాదులు వెల్లడంతో అధికారులు స్పందిం మమ్మకాను సస్పెండ్‌చేస్తూ ఉత్తర్వులు జారీచేసారు.

## 'గ్యాంగ్‌స్టర్' కొంప ముంచిన ఫ్యాన్స్ ర్యాలీ, మళ్లీ జైలుకు

**న్యూఢిల్లీ, జులై 26:** కాలం మారింది. దానికి అనుగుణంగా ప్రజలు కూడా మారారు. దీంతో వీధి రౌడీల నుంచి గ్యాంగ్‌స్టర్‌ల వరకు.. అందరికీ అభిమానులు, ఫ్యాన్స్ అసోసియేషన్లు భారీగా పెరిగిపోయాయి. అలాగే జైలు నుంచి బయటకు వచ్చిన వారికి పూలదండలు వేసి.. కార్లు, బైకులతో భారీ ఊరేగింపుతో.. పెద్ద ర్యాలీగా తీసుకువెళ్తారు. అయితే ఈ నెల 23న జైలు నుంచి విడుదలైన ఓ గ్యాంగ్‌స్టర్‌కు ఆయన అభిమానులు భారీగా కారు, బైక్ ర్యాలీ నిర్వహించారు. అందుకు సంబంధించిన విడియోను సైతం సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ ఘటన మహారాష్ట్రలో తాజాగా చోటుచేసుకుంది. నాసిక్‌లో గ్యాంగ్‌స్టర్ హర్షాద్ పట్నాకర్. అతడు



మహారాష్ట్ర ప్రివెన్షన్ ఆఫ్ డేంజరస్ యాక్టివిటీస్ ఆఫ్ స్లమ్‌లార్డ్, బూట్‌లెగ్గర్స్, డ్రగ్స్ అఫెండర్ అండ్ డేంజర్ పర్సన్ యాక్ట్ (ఎంపిడిఎ) కింద పోలీసులు అరెస్ట్‌చేసి మళ్లీ జైలుకు పంపారు.

## శిక్షణ పొందిన 292 మంది స్టాఫ్ నర్సులను విధుల్లోకి తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం

రాజవొమ్మంగి, జూలై 26, ప్రభాతవార్త

రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండలాల్లో ఎఎన్ఎంలుగా పనిచేస్తూ 292 మంది జి.ఎన్.ఎం శిక్షణకు వెళ్ళి 2024 సం.మార్చి నెలాఖరుకి రెండేళ్ళు శిక్షణ పూర్తి చేయడం జరిగిందని వారి విధుల్లోకి తీసుకోవాలని టిఎన్ఎస్ ఎప్‌స్టేట్ ఉపాధ్యక్షులు పల్లాల రాజ్‌కుమార్‌రెడ్డి, అడ్వకేట్ నోరి దత్తాత్రేయ, ఎం.సింహాచలంలు అల్లూరి జిల్లాకలెక్టర్‌కు అర్జీని ఇచ్చినట్లు శనివారం పేర్కొన్నారు. వీరంతా శిక్షణకు వెళ్ళడం వలన గ్రామాల్లో వైద్యసేవలు అంతంత మాత్రంగా అందుతున్నాయని పల్లాల రాజ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

## పొగాకు దుష్ప్రభావాలు వివరిస్తూ హెచ్‌సీజీ హెల్త్ క్యాంపైన్

ఆరిలోవ, జూలై 26, ప్రభాతవార్త



పొగాకు వినియోగం వల్ల కలిగే విషపూరిత ప్రభావాలను గురించి నొక్కిచెప్పడానికి, ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించడానికి 'హావ్ మోర్ టీ, నో మోర్ పఫ్స్' అనే పేరుతో ఒక ఆసక్తికరమైన ఇంటరాక్టివ్ హెల్త్ క్యాంపెయిన్‌ను ఆరిలోవ హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్‌లో నిర్వహించారు. టీ స్టాల్స్‌లో టీ సిగరెట్ తాగడానికి గుమిగూడే విని యోగదారులకు 'హావ్ మోర్ టీ, నో మోర్ పఫ్స్' అనే ఆకర్షణీయమైన నినాదంతో టీ కప్పులను హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ వారు పంపిణీ చేశారు. ఏపీ రీజినల్ బిజినెస్ హెడ్ ఈస్ట్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలనే మా నిబద్ధతలో భాగంగా హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ వారు 'హావ్ మోర్ టీ, నో మోర్ పఫ్స్' ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.సిగరెట్ లేకుండా టీని ఆస్వాదించమని వారిని ప్రోత్సహించామన్నారు.

## నూతన సాంకేతిక పరిజ్ఞానంతో క్లియర్ ప్రీమియం వాటర్

ఆరిలోవ, జూలై 26, ప్రభాతవార్త

ప్యాకేజ్డ్ నీటి విభాగంలో అగ్రగామిగా ఉన్న, క్లియర్ ప్రీమియం వాటర్, ఎన్నో అంశాలలో తొలిసారి అన్నట్లుగా నిలుస్తూ, వినూత్న పద్ధతులు, వినియోగదారుల విద్య పట్ల బలమైన నిబద్ధతతో కూడా తనకుంటూ ప్రత్యేకతను చాటుకుంది. అహ్మదాబాద్‌కు చెందిన కంపెనీ కనీసం ఐదు కీలక భేదాలను కలిగి ఉంది, క్లియర్ ప్రీమియం వాటర్ యొక్క ప్రతి బాటిల్ దాని చదరపు ఆకారపు ప్రీమియం ప్యాకేజింగ్, వర్టికల్ లేబులింగ్‌తో ప్రత్యేకంగా నిలుస్తుంది, ప్రత్యేకమైన రిజిస్ట్రేషన్ మార్క్ క్లియర్‌ని ప్రముఖంగా ప్రదర్శిస్తుంది, బ్రాండ్ విజిబిలిటీని పెంచుతూ అధునాతన రూపాన్ని అందిస్తుంది. బాటిల్ యొక్క క్యాప్, క్లియర్ బాటిల్ చిత్రించబడి ఉంటాయి, ఇది క్లియర్ బ్రాండ్ యొక్క గుర్తింపును మరింత మెరుగుపరుస్తుంది. క్లియర్ ప్రీమియం వాటర్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ విని యోగదారులకు అవగా హన కల్పించడం చాలా ముఖ్యమైనదని మేము నమ్ముతున్నాము.

## పిల్లల సురక్షిత భవిష్యత్తుకై అవగాహన కార్యక్రమం

ఆరిలోవ, జూలై 26, ప్రభాతవార్త



జీవిత బీమా సంస్థ హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ తన వినియోగదారులతో వారికి సంబంధితంగా ఉండే దృక్పధాలను తెలియజేసే విధంగా ఉండే కమ్యూనికేషన్ ద్వారా తన సంబంధాన్ని బలోపేతం చేయడానికి స్థిరంగా కట్టుబడి ఉందని తన తాజా ప్రచార కార్యక్రమంతో హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ తన బ్రాండ్ ఉనికిని విస్తరించడానికి దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణలకు మరింత ప్రగాఢంగా చేరుకోవడానికి ప్రయత్నిస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు. లక్ష్యాలను సాధించడానికి క్రమశిక్షణ, సన్నద్ధత తప్పనిసరి అనే దృక్పధంపై ఈ క్యాంపెయిన్ రూపుదిద్దుకుందన్నారు. లియో బర్నెట్ సౌత్ ఏషియా చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ విక్రమ్ పాండే మాట్లాడుతూ జీవితంలో పదునైన కొత్త తండ్రీ కూతుళ్ల కథనంతో హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఏ పనికైనా మనం 100 శాతం కృషిని అందించడంపై దృష్టి పెట్టడం ప్రాముఖ్యతను పునరుద్ఘాటిస్తుందని, మిగితాది దాన్ని అనుసరిస్తుందన్నారు.

## ఎంబిబిఎస్ విదేశీ విద్యపై అవగాహన సదస్సు

ఆరిలోవ, జూలై 26, ప్రభాతవార్త

ఎంబిబిఎస్ ఆశావాహులు నీట్ ఎగ్జామ్ రాసి, వచ్చిన రిజల్ట్స్‌తో ఎక్కడ జాయిన్ అవ్వాలి.. గవర్నమెంట్ సీట్ వస్తుందా రాదా అన్న క్లారిటీ వచ్చే సమయంలో ఆశనిపాతంలో పేపర్ లీకేజి, కోర్టు వాయిదాలతో విద్యార్థులు, తల్లిదండ్రులు సందిగ్ధంలో ఉన్నారు. ఈ విషయాలపై ఆదివారం ఈవింగ్స్ హైదరాబాద్ సంస్థ అవగాహన సదస్సు ఏర్పాటు చేయునున్నట్టు ఈవింగ్స్ డైరెక్టర్స్ శ్రీధర్‌రావు, ఎ.రామకృష్ణ తెలిపారు. విదేశీ వైద్య విద్య విద్యార్థులు ఏ కంట్రీకి వెళ్ళాలి, ఏ కాలేజీలో అడ్మిషన్ తీసుకోవాలి విద్యార్థుల అడ్మిషన్లను ఆసరా చేసుకొని చాలా మంది ఏజెంట్ల మాయమాటలు, మారిన మారుతున్న ఎన్ఎంసీ గైడ్లైన్స్ గురించి అవగాహన లేకుండా ఇచ్చే తప్పుడు సమాచారంతో విద్యార్థులు అయోమయంలో ఉన్నవారికి ఉపయోగపడుతుందన్నారు.

## 9వ వార్డులో 'బడి పిలుస్తుంది'

ఆరిలోవ, జూలై 26, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 'బడి పిలుస్తుంది' శిక్షా సప్తాహ్ కార్యక్రమం శుక్రవారం స్థానిక 9వ వార్డు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సంజీవ్ నగర్ ఎస్సీ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు ఇంచార్జి బుదుమూరి గోవింద్ హాజరై విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మొక్కలు నాటి చెట్లుగా ఎదగడం వలన మనకు ఆక్సిజన్ (ప్రాణవాయువు) వస్తుందని, ఇలా అనేక ఉపయోగాలను ఉన్నాయని పిల్లలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సూర్యనారాయణ, టిడిపి నాయకులు బొదద బాలాజీ, నల్ల ఈశ్వరరావు, కోన పకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం పరిహారం ఏజెన్సీ సమస్యలపై గళమెత్తిన ఎంఎల్ఏ శిరీష

### ఎంఎల్ఏ ప్రసంగంతో ఏజెన్సీలో హర్షాతిరేకాలు

చింతూరు జూలై 26 ప్రభాతవార్త



ఏపి అసెంబ్లీలో తొలిసారిగా తన గళం వినిపించిన ఎంఎల్ఏ శిరీష ముంపుమండలాల పోలవరం సమస్య, ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యలు, జీవో నెం.3 గురించి ప్రస్తావం చేయడంతో రంపచోడవరం నియోజకవర్గంలో ఆమె ప్రసంగానికి అంతా ఫిదా అయ్యారు. అంగనవాడి కార్యకర్త నుండి చంద్ర బాబు దయతో ఎమ్మెల్యేలో అడుగుపెట్టినను, తన నియోజకవర్గం సమస్యలు పెద్దల పరిష్కరించి అభివృద్ధికి బాటలు వేయాలని ఆమె ప్రస్తావించారు. పోలవరం నిర్వాశితులకు న్యాయం చేయాలని, గోదావరి, శబరి నదులు ఉప్పొంగి ఇక్కడ ప్రజలు అనుభవిస్తున్న నరకాన్ని ఆమె ప్రస్తావించారు. ఎంఎల్ఏ ప్రసంగం పట్ల మండల టిడిపి మండల అధ్యక్షులు ఇలా చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ యంయలేఏ శిరీషదేవి, ఆమె భర్త మటం భాస్కర్‌లు ఏజెన్సీ ప్రాంత సమస్యలపై పోరాడుతారని, ఇక్కడి ప్రజలకు న్యాయం చేస్తారని, జీవో నెం.3ను పునరుద్ధరించాలని ప్రస్తావించడం హర్షణీయమని అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మట్ల వెంకటేశ్వరరావు, యువత అధ్యక్షులు గెద్దం సురేష్ చౌదరి, యువత కార్యదర్శి శీలం తమ్మయ్య, ముత్యాల శ్రీరామ్, శ్రీరామ్‌రెడ్డి, పొదిలి రామారావు ఉన్నారు.

## విద్యుత్ పునరుద్ధరణకు పడవలపై పోరాటం

### టికాచారాలు ఏర్పాటుతో విద్యుత్ పునరుద్ధరణ

చింతూరు జూలై 26 ప్రభాతవార్త



ముంపు మండలాల్లో ముంపుకు గురైన గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరణకు పడవలపై పోరాడాల్సి వస్తుంది. గతవారం రోజులుగా రహదారులు నీటమునిగి, అనేక చోట్ల విద్యుత్ తీగలు వరదనీటిని తాకుతున్నాయి. దాంతో విద్యుత్ లేక గ్రామాల్లో ప్రజలు కారుచీకట్లలో అవస్థలు పడటంతో పాటు మొబైల్ ఫోన్లు చార్జింగు లేక ఇబ్బందులు పడుతున్నారు. దాంతో ప్రజల అభ్యర్థన మేరకు ఉన్నతాధికారుల సూచనలతో విద్యుత్ సిబ్బంది పడవలపై సామాగ్రితో వెళ్ళి విద్యుత్ తీగలు నీటిని తాకుతున్న ప్రాంతాల్లో టికాచారాలు ఏర్పాటుచేసి తీగలను దాదాపు నాలుగు అడుగులు ఎత్తి ఉలుమూరు, మల్లెతోట ఫీడర్లను పునరుద్ధరించి విద్యుత్ సరఫరాను అందించారు. విద్యుత్ అధికారులు ఎడిఇ మాలిక్ ఆదేశాలతో, ఎఇ శ్రీనివాస్, జేఇ మహేష్, ఎల్.ఐ.గణేష్, ఎల్.ఐ.శ్రీనివాస్, సిబ్బంది ఈ పనులను చేపట్టారు.

## నీట్, జేఈఈ ఫౌండేషన్ కోర్సుల అర్హత పరీక్ష

### స్కాలర్షిప్ పరీక్షకు ఆన్‌లైన్లో దరఖాస్తులు ఆహ్వానం

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త



నీట్ జేఈఈ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు పొందేందుకు తర్ఫీదునిచ్చే శిక్షణ కార్యక్రమానికి సంబంధించి స్కాలర్షిప్ పొందేందుకు నిర్వహించే ఆంతే 2024 ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకోవలని ఆకాష్ విద్యాసంస్థల డిప్యూట ఈడైరెక్టర్ ఆర్‌విఎస్ఎన్ మూర్తి రీజనల్ మార్కెటింగ్ హెడ్ నిషాంత్ మిశ్రా తెలిపారు. ఈమేరకు శుక్రవారం పోస్టర్ను ఆవిష్కరించారు. ప్రతి ఏటా ఐదు మందిని ఎంపిక చేసి ఉచితంగా ఆమెరికా లోని ఫ్లోరిడా నాసాకు పంపుతున్నామని వెల్లడించారు. వందశాతం స్కాలర్షిప్ పొందడంతో పాటు ఉత్తమ విద్యార్థులకు ఇతర ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. 26రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మోడ్‌లలో జరుగుతుంది. ఆకాష్ ఇనిస్టిట్యూట్ లోని 315కేంద్రాలలో ఉదయం 10.30నుంచి 11.30వరకు నిర్వహించబడతాయి. ఆక్టోబర్ 19నుంచి 27,2024వరకు ఎగ్జామ్ విండో సమయంలో ఎప్పుడైనా నిర్వహించవచ్చు. అంతే మొత్తం పరీక్షగా ఉంటుంది. ఫలితాలు ఆంతే వెబ్‌సైట్ ఆంతె మొత్తం 90 మార్కులతో ఒక గంట సమయపు పరీక్షగా ఉంటుంది విద్యార్థుల గ్రేడ్ స్ట్రీమ్ ఆకాంక్షలు ఆధారంగా 40బహుళ ఎంపిక ప్రశ్నలను కలిగి ఉంటుంది. ఫలితాలు ఆంతే వెబ్‌సైట్ ఆంతే.వెబ్‌సైట్.ఏసి.ఇన్ లో అందుబాటులో ఉంటాయి.స్టేట్ బిజినెస్ హెడ్ నిషాంత్ మిశ్రా, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, బ్రాంచ్ హెడ్ జి.రాజేశ్‌కుమార్, ఆపరేషన్ హెడ్‌ఆల్ వైజాగ్ 3 (బ్రాంచేస్) డాక్టర్ లికిత, సురేష్ రవికాంత్ పాల్గొన్నారు.

## మాజీ సైనిక బ్యాంక్ ఉద్యోగుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

విశాఖపట్నం,జూలై 26 ప్రభాతవార్త



కార్గిల్ విజయోత్సవ నేపథ్యంలో శుక్రవారం మాజీ సైనిక బ్యాంక్ ఉద్యోగుల ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో అమరవీరులకు కొవ్వొత్తుల ర్యాలీ చేసి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబాలకు సంఘీభావాన్ని ప్రకటించారు. మాజీ సైనిక బ్యాంక్ ఉద్యోగుల సమఖ్య జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సురేష్, ఆంధ్రప్రదేశ్ శాఖ కార్యదర్శి కామ్రేడ్ కాంతారావు డిల్లీరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 1999 వ సంవత్సరంలో కార్గిల్‌లోపాకిస్తాన్ దుశ్చర్యలకు పాల్పడిన సందర్భంలో జరిగిన యుద్ధంలో 527 మంది భారత సైనికులు అమరులై యుద్ధాన్ని గెలిపించడం జరిగిందని నేటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో అందరూ పాల్గొనడం చాలా సంతోషకరమై న విషయమని ఆయన తెలిపారు. అమరులైన వీరుల కుటుంబాల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అమర వీరుల ఆత్మశాంతి కలగాలని కాగడ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విజయాన్ని అందించిన భారత జవానులు అదరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ అమరులకు నివాళులు అర్పించారు. మాజీ సైనిక బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## దక్షిణ నియోజకవర్గం భూ సమస్యలు పరిష్కరించాలి..

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ నగరంలో ప్రధానంగా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఎండోమెంట్ భూ సమస్యలపై తన వాణి వినిపించారు. విశాఖలో ఎండోమెంట్ భూ సమస్య ప్రధానంగా ఉంది. సింహాచలం దేవస్థానం పంచగ్రామాల సమస్యతోపాటు విశాఖ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఈ సమస్య ఉంది. ముఖ్యంగా దక్షిణ నియోజకవర్గంలోని పది ప్రాంతాల్లో ఈ ఎండోమెంట్ సమస్య తీవ్రంగా ఉందని అసెంబ్లీలో ప్రస్తావించారు.ఇక్కడ వందేళ్ళు పైగా నివాసం ఉన్నప్పుడు అవన్నీ చిన్న గ్రామాలు ఆయా ప్రాంతాల్లో భూమిలిన 22ఏలో పెట్టి దేవస్థానం భూములగా డిక్లేర్ చేస్తున్నారు. దీనివల్ల నియోజకవర్గంలో ఇల్లులు చిన్నరిపేర్లు చేసుకోవాలన్న దేవాదాయశాఖ అధికారులు ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్పీకర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. అక్కడ ఇతర అవసరాల కోసం తమ స్థలాలపై రుణాలు తీసుకునే అవకాశం లేకుండా నిరుపయోగంగా ఉన్నాయి. వెంకటేశ్వరమెట్ట అల్లిపురం పూజ వారి పాలెం ఎల్లమ్మతోట జగదాంబ మహారాణిపేట, దేవుపాలెం జెండా చెట్టు, చెంగల్రావుపేట వక్ఫ్ బోర్డుకు సంబందించి అంగడి దిబ్బ పితాని దెబ్బ ప్రాంతాలో ఈ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఈసమ స్యల గురించి సంబంధిత అధికారులతో చర్చించగా దేవదాయ ధర్మాదాయ శాఖలో చట్టాలు చేయడం చాలా కష్టంగా ఉందని బదులి చ్చారని వివరించారు. ఈ ఒక్క నియోజకవర్గంలోనే 19ఎకరాల్లో ఎండోమెంట్ స్థల సమస్యలు ఈ ఉన్నాయి ఈసమస్య వలల సుమారు లక్ష 50వలే మంది ఇబ్బందులు పడుతున్నారని స్పీకర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. దేవుడు కూడా ప్రజలు బాగుండాలని కోరుకుంటాడు కావున మంచి మనసుతో ఉపముఖ్యమంత్రి ఈసమస్యలను పరిష్కరించలాని కోరారు. ఎండోమెంట్ భూ సమస్యలను సీనియస్‌గా తీసుకొని సంబందిత మంత్రితో ఒక కమిటీ వేసి విశాఖపట్నం ప్రజలకు ముక్తి కలిగించాలని ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రులను కోరారు. ఈసమస్య తీరితే దక్షిణ నియోజకవర్గం ప్రజలు పండుగ చేసుకుంటారని తెలిపారు.

## యువతలో ప్రతిభను ప్రోత్సహించాలి..


విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

యువతలో ప్రతిభను గురి ంచి ప్రోత్సహించాలని ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో మిలీనియం ఆప్టిట్యూడ్ పరీక్షలు మనలో ఉన్న సహజ ప్రతిభను వెలికితీస్తామన్నారు. విద్యార్థుల ఆలోచన స్థామిని పెంపొందించడానికి పోటీ పరీక్షలల్లో విజయం చేరువ చేయడానికి ఇటువంటి పరీక్షలు దోహదపడ తాయన్నారు. వృత్తిపరమైన జ్ఞానంతో పాటు తమ ఆప్టిట్యూడ్ సామర్థ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మిలినియం సెంట్రల్ మేనేజర్ వరద రవికుమార్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మిలీనియం సాఫ్ట్‌వేర్ సొస్యూషన్స్ సంస్థ మ్యాట్ పరీక్షను నిర్వహిస్తూ యువతను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు.గత సంవత్సరం 3500మంది విద్యార్థులు హాజరవగా వెయ్యి మందికి మెరిటోరియస్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికయ్యారన్నారు. ఈఏడాది రూ.50లక్షలు విలువైన ఉపకార వేతనాలను అందించడం జరుగుతోందన్నారు. ప్రతీ శని, ఆదివారాలలో మిలినీయం క్యాంపస్‌లో ఆగస్టు 17నుంచి స్పెప్టెంబర్ 30వరకు ప్రతీ కళాశాలల్లో నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామన్నారు. పరీక్షలో పాల్గొనే వారు జూలై 29నుంచి మాట్.మిలినియంసాఫ్‌టసోల్.కమ్‌లో రిజిస్ట్రేషన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9248753099, 9154084157నంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో శివకృష్ణ పాల్గొన్నారు.

## పంచగ్రామాల భూసమస్యలో కదలిక..

సింహాచలం జూలై 26 ప్రభాతవార్త

పంచగ్రామల భూసమస్య ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతముగా ఉన్న సింహాచల దేవస్థానం పంచగ్రామలలో ఉన్న నివసిస్తున్న కట్టడములు క్రమబద్ధీకరణ చేయు విషయంలో చోరవ చూపి సమస్యను పరిష్కరించాలని విశాఖజిల్లా శాసన సభ్యులు దేవదాయశాఖ మంత్రి ఆనంరామ నారాయణరెడ్డి కోరగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశం మందిరంలో గౌరవదేవదాయశాఖ మంత్రి అధ్యక్షతన విశాఖజిల్లా శాసనసభ్యులైన కోణతాల రామకృష్ణ, బండారు సత్యానారాయణ మూర్తి, వెలగపూడి రామకృష్ణబాబు, పి.జి.వి.ఆర్. నాయుడు, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్‌బాబు, పల్లా శ్రీనివాసరావు, దేవదాయశాఖ జిల్లా కమిషనర్ విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వి.ఎమ్.ఆర్.డి.ఏ.కమిషనర్, 98వార్డు కార్పోరేటర్ పిసిని.నరాహనరసింహం సమావేశములో చర్చించుచూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నందున్న వ్యాజ్యమునకు లోబడి 2019లో చేసిన ఎక్ట్ 12-2019కి లోబడి జి.ఓ.ఎమ్ఎస్.నెంబర్ 229లో నిర్దేశించిన రేట్లు ప్రకారం 2008వ సంవత్సరములో గుర్తించిన 12,149 కట్టడములు క్రమబద్ధీకరించుటకు అందులకుగాను దేవస్థానము భూమి (421.03 ఎకరములు) విలువకు సరిసమానముగా ఉండేట్టుగా ప్రస్తుతం దేవాలయమునకు బదలాయించుటకు గుర్తించిన 853.63 ఎకరాలకు అదనంగా ఇంకనూ అవసరమైన అదనపు భూమిని రహదారులను అనుసంధానంగా ఉన్న దానిని గుర్తించి పరిశీలించి తగు ప్రతిపాదనలు ప్రభుత్వమునకు సమర్పించవలసిందిగా జిల్లా కలెక్టర్‌ను ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించడం జరిగింది.దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి నుండి ముందస్తు అనుమతి తీసుకుని, హైకోర్టు నందుగు విధముగా ఆఫిడవిట్ దాఖలు చేసి, కోర్టు వారి నుండి ఉత్తర్వులు పోంది కట్టడములను క్రమబద్ధీకరించుటకు తగు చర్యలు చేపట్టుట జరుగునని మంత్రి తెలిపారు. రైతులు కోరుచున్న 1947 ఎకరములు వ్యవసాయ భూములకు సంబంధించి పట్టాలు అప్పిలు విషయమై మరలా ప్రత్యేకంగా విశాఖజిల్లా కలెక్టర్ వారి కార్యాలయము నందు చర్చించుటకు త్వరలో సమావేశము నిర్వహించబడునని తెలిపారు. పంచగ్రామాలు సమస్య పరిష్కారానికి ఎంతో చోరవ చూపిన స్థానిక భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుప్రత్యేక కృతజ్ఞతలు అని స్థానిక కార్పోరేటర్ పి.వి.నరసింహం తెలిపారు.



## జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తుల గడువు ఆగస్టు 31 వరకు పొడిగింపు

జగదాంబ, జూలై 26, ప్రభాతవార్త


ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలతోపాటు విశాఖ జిల్లాలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న 5నుంచి 18 ఏళ్ళ లోపు వయసు గల బాలల నుండి కేంద్రప్రభుత్వ, స్త్రీ, శిశుసంక్షేమ శాఖ సారధ్యాన రాష్ట్రపతి చేతుల మీదుగా వచ్చే ఏడాది జనవరి 26న జాతీయ ప్రధాన్‌మంత్రి రాష్ట్రీయ్‌బాల పురస్కారాలను ప్రదానం చేసేందుకు దరఖాస్తులను జూలై 31 చివరిరోజుగా ప్రభుత్వం గడువిచ్చింది. ఈ గడువును ఆగస్టు 31 వరకు దరఖాస్తులను స్వీకరణకు పెంచినట్టు ఎస్సీపిసిఆర్ సభ్యులు గొండుసీతారాం పేర్కొ న్నారు. సాజమాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, విద్య, ధైర్యసాహసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు వాటిలో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ప్రతిభను కనపరుస్తునన భారతదేశ సంతతికి చెందిన బాలలు ఈ వెబ్‌సైట్ హెచ్‌టిటిపి/అవార్డ్స్.జిఒవి.ఇన్ ద్వారా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తులు చేసుకునేందుకు విరివిగా బాలలకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టేలా ఏపి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అన్ని జిల్లాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేసినట్టు సీతారాం తెలిపారు.

## 28న పోర్టు కళావాణిలో గౌరీయుల విద్యాప్రోత్సాహకాలు

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త



కేంద్ర గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో పోర్టు కళావాణి విశ్వనాధ కన్వెన్షన్ ఆడిటోరియంలో ఈనెల 28న ఉత్తమ విద్యార్ధిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ అబినందన సభ నిర్వహించనున్నట్లు కేంద్ర గౌరీ (గవర) సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ తెలిపారు. శుక్రవారం రైల్వే న్యూ కాలనీలో గల సంఘం కార్యాలయంలో మీడియా సమావేశంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఆదారి శ్యాంప్రసాద్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎమ్మెల్యే గణబాబు, ప్రముఖ వైద్య నిపుణులు డా.మల్ల భాస్కర్ హాజరుకున్నారని పేర్కొన్నారు. ఈఏడాది సుమారు 600మంది దరఖాస్తులు రాగా 80శాతంకు పైగా మార్కులు సాదించిన విద్యార్థులకు మెమెంటో నగదు ఇచ్చి సత్కరించునున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాద్యక్షులు వీరకుమారస్వామి, వేగి సత్యనారాయణ, బొడ్డేడ అప్పారావు, మల్ల బలరాం పెంటకోట సంజీవరావునాయుడు, కోశాధికారి కొణతాల వరాహ కోటి శ్రీనివాసరావు సహాయ కార్యదర్శులు సరగడం సత్యనారాయణ, కొండ్రేగుల మహాలక్ష్మీనాయుడు, ఆడారి పారుపల్లి, మల్ల రవికుమార్, సదరం పురుస్తోతమరావు, ఆడిటర్ మల్లరాం ప్రసాద్, లీగల్ అడ్వైజర్ రాపేటి ఉమాసావిత్రి ఆర్గనైసింగ్‌క్ష సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.




## బాలల చిత్రాల ప్రదర్శనలు, కార్యక్రమాలు నిర్వహించాలని కమిషనర్‌కు వినతి

జగదాంబ, జూలై 26, ప్రభాతవార్త

1994లో తయారై 2017లో పూర్తి హంగులతో బాలల కార్యక్రమాలు బాలల చిత్రప్రదర్శనలతో నిత్యం బాలలతో అప్పటి వుడా చిల్డ్రన్స్ థియేటర్ కళకళలాడేదని, ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాల నిర్వహణకు పరిమితం అయ్యిందని, బాలల చిత్రాల ప్రదర్శనలు, కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విఎంఆర్‌డిఎ కమిషనర్ కె.విశ్వనాధన్‌కు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవప్రకాశరావు వినతిపత్రంను ఆయన ఛాంబర్‌లో అందచేసారు. విఎంఆర్‌డిఎ కమిషనర్‌ను కలిసిన వారిలో నరవప్రకాశరావుతోపాటు సహాయ కార్యదర్శి డాక్టర్ బాబ్జి ఉన్నారు.

## ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ విజయం

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త



రైల్వే అర్బన్ బ్యాంక్ ఎలక్షన్ల నేపథ్యంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ సిఅండ్‌డబ్ల్యూ బ్రాంచ్ కోచింగ్ డిపోలో బలపరిచిన అభ్యర్థులు ఘనవిజయం సాధించారు ఎస్‌వి రమణ, కె.శ్రీనివాసరావు, వంశీకృష్ణ భారీ విజవయం సాదించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. వారికి కేడర్ పూలమాలలతో సత్కరించి సంబరాలు చేశారు. సెంట్రల్ ఆఫీస్ బేరర్ కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈగెలుపు కోచింగ్ డిపోలో కొత్త చరిత్రను తిరగరాసారన్నారు. సిఅండ్ డబ్ల్యు బ్రాంచ్ వర్కిర్ ప్రెసిడెంట్ జె ఈశ్వరరావు, సీనియర్ ఆఫీస్ బేరర్స్ ఆర్జీవి మహేష్, పి.రవి, ఎల్‌జి వెంకటేష్, జోగారావు, నూకయ్య యూత్ కమిటీ సభ్యులు తాతారావు, అప్పలనాయడు, అప్పలఈశ్వరరావు, ఆర్.అశోక్ పాల్గొన్నారు.



## ప్రత్యేక పారిశుధ్య నిర్మూలనా కార్యక్రమం

రాజవొమ్మంగి, జూలై 26, ప్రభాతవార్త

శుక్రవారం కింద్ర సచివాలయం వద్ద సర్పంచ్ బూసరి సత్యనారాయణ అద్యక్షతన జరిగిన ప్రత్యేక పారిశుద్య నిర్మూలనా కార్యక్రమానికి యంపిపి గోము వెంకటలక్ష్మి ముఖ్య అతిదిగా పాల్గొని కార్యక్రమ లక్ష్యాన్ని వివరించారు. తీవ్రంగా కురుస్తున్న వర్షాలుతో పూడికుపోయిన డ్రైనేజీలుల్లో చెత్తతొలగింపు, సురక్షిత నీటిని అందించడానికి చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమని యంపిపి అన్నారు.ఈనెల 25 తేదీ నుండి అగష్టు 10 తేదీ వరకూ మండలస్థాయిలో అన్ని గ్రామాల్లో కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. కింద్ర గ్రామంలో ప్రదాన డ్రెయిన్లు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో యంపిపి బ్లీచింగ్ జల్లారు. ప్రతీ ఇంటి పరిపసరాల్లో మురుకు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ బూసరిసత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు సూరిబాబు, గోవింద్, విద్యాకమిటీ చైర్మన్ కేశిరెడ్డి శివ, సచివాలయ సిబ్బంది శ్రావణి, అప్పారావు, శాంతి, వెలుగు విఓఏ అనిమిరెడ్డి కాశీ,ఆశవర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## వారేవ్వా.. విద్యుత్ సిబ్బంది సాహసం

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని రాజమండ్రి సర్కిల్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాల కారణంగా దెబ్బతిన్న విద్యుత్ సరఫరా వ్యవస్థను మంగళవారం నాటికి పూర్తిగా పునరుద్ధ రించడం జరిగింది. రంపచోడవరం డివిజన్‌కు చెందిన మారేడుమిల్లి అడవిలో నుంచిసు న్నంపాడు గ్రామానికి వెళ్ళే ఫీడర్ లైన్‌పై వెదురు బొంగులు ఇతర చెట్లు పడిపోవడం వలన సుమారు 800 మంది నివిసించే సున్నంపాడు దేవరాపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో బుధవారం మరోసారి అంతరాయం ఏర్పడింది. రాజమండ్రి ఎస ఈటీవిఎస్ ఎన్.మూర్తి ఆదేశాల మేరకు మారేడుపల్లి ఏఈ శ్రీనివాస్ పర్యవేక్షణలో గురువారం ఉదయం నుంచి విద్యుత్ సిబ్బంది గ్రామస్తుల సహాకారంతో ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రమాదకరమైన వాగును కేవలం వాగులపై వేలాడుతున్న విద్యుత్ వైర్ల (కండక్టర్) సహాయంతో అత్యంత సాహసోపేతంగా దాటి వళ్లి విద్యుత్ సరఫరాను పునరుద్దరించి సున్నం పాడు గ్రామ ప్రజలకు విద్యుత్ కాంతులను అందించిన విద్యుత్ సిబ్బందిని సున్నంపాడు సర్పంచ్ వెళుగూరి లచ్చిరెడ్డి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. రామం డ్రి సర్కిల్ ఎస ఈటివిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ మారేడుమిల్లి అడవిలో నుంచి సున్నంపాడు, దేవరపల్లి అనే గ్రామాలకు కరుఎంటు వెళ్లే లైన్ కు వాగు అడ్డు ఉంటుంది. ఆ వాగును దాటాలంటే లైన్‌ను 8సార్లు క్రాస్ చేసి వెళ్లాలి దానికి బ్రిడ్జ్ లాంటిది ఏమి లేనప్పటికి మా జెఎల్ఎం కూర రామయ్య ఫ్రెంచైజీ వర్కర్ మెట్టు నీలన్నదొర అత్యంత సాహసోపేతంగా కండక్టర్ వైర్ల సహామంతో దాటి విద్యుత్ ను పునరుద్ధరించారని తెలిపారు. విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు సేవలందించడంలో రేయింబవళ్లు ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా నిరంతరం శ్రమిస్తుంటారని ప్రసంశించారు.విద్యుత్ సిబ్బందిని వారికి సహకరించిన గ్రామస్తులను ప్రత్యేకంగా అభినందించారు.

## అమరావతిలో పల్లా శ్రీనివాస్‌తో కేఎస్ఆర్ భేటీ

గాజువాక, జూలై 26, ప్రభాతవార్త

అమరావతి అసెంబ్లీ ఆవరణలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు శుక్రవారం భేటీ అయ్యారు. కెఎస్ఆర్ ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్‌డిఏ కూటమి ఆధ్వర్యంలో గాజవాక ఆటోనగర్‌లో ఇరవై కోట్లతో ఎమ్ఎస్ఎమ్ఇ రాష్ట్ర కార్యాలయాన్ని రెండుళ్ల క్రితం నిర్మించారని అన్నారు. సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి యువతకు ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించడానికి దోహదపడుతుందని అన్నారు ఎమ్ఎస్ఎమ్ఇ రాష్ట్రా కార్యాలయం నిర్మించి రెండేళ్ల పూర్తియినా వైసీపీ ప్రభుత్వం ప్రారంభించలేదన్న విషయాన్ని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకొని వెల్లాలని అన్నారు. సానుకూలంగా స్పందించిన పల్లా త్వరలో ప్రారంభిద్దామని హామీ ఇచ్చారని అన్నారు.

## ఏపీలో పోర్ట్ సంబంధిత అభివృద్ధికి బడ్జెట్‌లో కేటాయింపులు

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

సగర్‌మాలా ప్రాజెక్ట్స్ ఆంధ్రప్రదేశ్‌ను రూ.7000కోట్లకు పైగా పెట్టుబడితో మారుస్తున్నాయి. మంత్రిత్వ శాఖకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నుంచి సుమారు రూ.3.300కోట్ల విలు వైన 29కొత్త ప్రతిపాదనలు అందాయి. సర్బానంద సోనోవాల్, సగర్‌మాలా పధకం కింద ఆర్ధిక సహాయం పొందుతున్న రూ.2,500కోట్ల విలువైన 13రో-పాక్స్ ప్రయాణీకులు జెట్టీలు మత్స్యకార హార్బర్లు, పోర్ట్ ఆధునీకరణ నైపుణ్య అభివృద్ధి ప్రాజెక్టులు సర్బా నంద సోనోవాల్ తెలిపారు. రూ.2,530కోట్ల విలువైన 22ఐడబ్ల్యుఏఐ, విపిఏ ప్రాజెక్టులు పూర్తయ్యాయి. పోర్టులు షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ లోకసభ లో కృష్ణప్రసాద్ తేనేటి వైఎస్ అవినాష్‌రెడ్డిలు అడిగిన సగర్‌మాలా ప్రాజెక్టులో ఏపీ ప్రతి పాదనల గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఈప్రాజెక్టు కింద ఏపీ ప్రభు త్వం, విశాఖ పోర్టు ట్రస్టు నుంచి 90ప్రాజెక్టు ప్రతిపాదనలు అందినట్టు వాటి వివరాలు అంచాన వ్యయం పూర్తి కావలసిన కాలపరిమితి అమలు వివరాలు వాటి బడ్జెట్ కేటాయింపులు 2023-24, 2024-25 ఆర్ధిక సంవత్సరాలకు గురించి ప్రశ్నంచారు. ఈ ప్రశ్నకు సమాదానంగా పోనోవాల సభకు తెలియజేశారు. మంత్రిత్వ శాఖకు ఏపీ ప్రభుత్వం నుంచి సుమారు రూ.3,300కోట్ల విలువైన 29కోట్ల ప్రతిపాదనలు అందినట్టు ఇందులో పోర్టు అభివృద్ధి తీరపు బెర్త్‌లు చేపల దిగుబడి కేంద్రాలు ఉన్నాయి. మంత్రి 13 ప్రాజెక్టులు విలువ సుమారు రూ.2,500కోట్లగా ఉంటాయని వీటిలో రోపాక్స, ప్రయాణి కుల జెట్టీలు మత్స్యకార హార్బర్లు పోర్టు ఆధునీకరణ నైపుణ్య అభివృద్ధి వంటి ప్రాజెక్టులు సగర్‌మాలా పధకం కింద ఆర్ధిక సహాయం పొందుతున్నాయని వివరించారు. మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఈ ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.450కోట్లు మంజూరు చేసింది. ఆదనంగా విశాఖ పోర్టు ఆధారిటీ, ఏపీలో 36ప్రాజెక్టులను, చేపట్టాయి. మొత్తం రూ4,600కోట్ల పెట్టుబడి ఉంది వీటిలో 22ప్రాజెక్టులు విలువ సుమారు రూ.2,530కోట్లుగా పూర్తయ్యాయి 14ప్రాజెక్టులు విలువ సుమారు రూ.2,070కోట్లుగా వివిధ దశల్లో ఉన్నాయి. అంతర్జాతీయ క్రూయిజ్ కమ్ కోస్టల్ టెర్మినల్ ను విశాఖ పోర్టులో నిర్మించడం జరిగింది. ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రయాణికుల అవసరాలను తీర్చే విధంగా ఉంది ఆర్ధిక రాబడి లేకపోయినా లేదా తక్కువ లో భాగసా మ్యాన్ని కలిగి ఉన్న సామాజిక ప్రభావం కలిగిన ప్రాజెక్టులకు సగర్‌మాల్ పధకం కింద ఆర్ధిక సహాయం అందించడుతుంది. 29కోట్ల ప్రతిపాదనలలో 4ప్రాజెక్టులకు విలువ సుమారు రూ.1,200కోట్లుగా మంత్రిత్వ శాఖ భాగంగా మంజూరుచేసింది భవానపాడు పోర్ట్ రామాయపట్నం పోర్టు మచిలీపట్నం పోర్టు అభివృద్ధికి సంభందించిన ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వానికి ప్రాజెక్టులను పునర్వ్యవస్థీకరించి పిఎం గాటీ శక్తి కింద రాష్ట్రాల ప్రత్యేక సహాయం కోసం నిదుల అన్వేశ్వణకు విజ్ఞప్తి చేశారు. తీరపు బెర్త్‌లు చేపల దిగిబడి కేంద్రాలకు సంబంధించిన ప్రాజెక్టులు ఆర్ధిక మంత్రిత్వ శాఖకు అంగీకారం కోసం పంపబడినాయి సగర్‌మాలలా కార్యక్రమం సముద్ర మార్గాన్ని అభివృద్ధి చేయడం దేశంలోని విస్తృతమైన తీర ప్రాంతం నావిగేషన్ సాధ్యమైన జల మార్గాలను పోర్టు ఆధారిత అభివృద్ధికి ఉపయోగించడం లక్ష్యంగా ఉన్నదని మంత్రి అన్నారు. ఈ ప్రాజెక్టులకు నిధులు ప్రజా ప్రైవేట్ భాగస్వామ్యాలు ఈక్విటీ భాగస్వామ్యం గ్రాంట్ ఇన్ ఎయిడ్ సమాయం ద్వారా అందించబడతాయి ప్రభుత్వ వైపు నుంచి ఆర్ధిక సమస్యలు లేకుండా ఉంటాయి. పోనోవాల్ ముంబై, విశాఖలో రెండు కేంద్రాల ఆఫ్ఎక్స్ లేన్స్ ఇన్ మెరిటైమ్, షిప్‌బిల్డింగ్ స్థాపనను కూడా ప్రస్తావించారు ఆసియా ఖండంలోనే మొదటిసారిగా విశాఖకేంద్రం 10వేల మందికి పైగా విద్యార్థులకు ఇంజనీరింగ్ సాంకేతిక నైపుణ్యాలను అందించింది. ఇప్పటికే ఎంటపిఎస్‌డబ్ల్యు విశాఖపోర్టు ఆధారిటీ యొక్క ప్రాజెక్టు ప్రతిపాదనను ఆమోదించింది. ఇది 80పడకల గోల్డెన్ జాబిలీ ఆసుపత్రిని 300 పడకల మల్టీ డిసిప్లినరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా పబ్లిక్ ప్రైవేటు పార్ట్ నర్ షిప్ మోడ్ ద్వారా ఆప్‌గ్రేడ్ చేయడానికి ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.222.43 కోట్లు ఈ ప్రాజెక్టు విపిఏ ఉద్యోగుల వైద్యం పారా వైద్య ఇతర సిబ్బందికి ఉపాది అవకాశా లను సృష్టించడంలో తొడ్పడుతుంది సోనోవాల్ చెప్పినట్లు గత దశాబ్దాంలో దేశంలోని పోర్ట్ సామర్థ్యం 2022-23లో 2,500ప్లస్ ఎంటిపిఏ వద్ద నిలిచింది. ప్రధాన పోర్టుల లో కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యం రెట్టింపు అయ్యింది. ఈసమగ్ర వనీకరణ సగర్‌మాలా కార్యక్రమం ద్వారా సముద్ర మార్గ మౌలిక వసతులను మెరుగుపరచడం, తీర ప్రాంతం అభివృద్ధిని ప్రోత్సహించడం పట్ల ప్రభుత్వ కృతతనిశ్చయాన్ని హైలైట్ చేస్తుంది.

## డిజిపిని కలిసిన సుందరపు విజయకుమార్

యలమంచిలి, జూలై 26, ప్రభాతవార్త

విజయవాడ డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన యలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గంలో శాంతి భద్రతలపై చర్చించడం జరిగిందని అన్నారు. యలమంచిలి నియోజక వర్గంలో గంజాయి డ్రగ్స్ ఇతర రాష్ట్రాల నుంచి సజ్జిలోకి గ్రామాల్లో అన్ని రాష్ట్రాల నుంచి కార్మికులు పనిచేస్తున్న ఇబ్బంది కలగకుండా సంఘం ద్రోహి కార్మికులు రాకుండా చూడాలని ఇటువంటి దొంగతనాలు గాని అంతర రాష్ట్ర ముఠాలు గాని రాకుండా చూడాలని కోరడం జరిగిందని తెలిపారు.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, YELLAPU GANESH S/O YALLAPU PENTAYYA, R/O 4-43-4/3, VENKATAPURAM, GOPALAPATNAM, VIZAG, changing my name from YELLAPU GANESH to YALLAPU GANESH S/O YALLAPU PENTAYYA henceforth being called as YALLAPU GANESH for all purposes. (Ro.No.17103)

★ I, YALLAPU LEEPIKA REDDY W/O YALLAPU GANESH, R/O 4-43-4/3, VENKATAPURAM, GOPALAPATNAM, VIZAG, changing my name from YALLAPU LEEPIKA REDDY to KAMBAPU POLA LEEPIKA REDDY W/O YALLAPU GANESH henceforth being called as KAMBAPU POLA LEEPIKA REDDY for all purposes. (Ro.No.17145)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు [illegible] ప్రకటనదారులే బాధ్యత వహిస్తారు. [illegible]

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం-I, విశాఖపట్నం — బంగారు ఆభరణముల వేలం ప్రకటన

[illegible] 12-08-2024 [illegible]

| | | | | |
|---|---|---|---|---|
| గాజువాక (బ్రాంచ్ 2609), విశాఖపట్నం జిల్లా, ఫోన్: 8331015616 | | | | |
| 1 | 26098... | [illegible] | [illegible] | 14.70 |
| దాబాగార్డెన్స్ (బ్రాంచ్ 0620), విశాఖపట్నం జిల్లా, ఫోన్: 9938439156 | | | | |
| 2 | [illegible] | [illegible] | [illegible] | 40.80 |
| ద్వారకానగర్ (బ్రాంచ్ 2424), విశాఖపట్నం జిల్లా, ఫోన్: 9951764747 | | | | |
| 3 | [illegible] | [illegible] | [illegible] | 50.5 |

[illegible]

తేదీ: 26-07-2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం, 27 జూలై, 2024


# కేంద్రమంత్రి గడ్కరీతో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ భేటీ

- అనకాపల్లి - రాజమండ్రి ఆరు లేన్ల రోడ్డు నిర్మాణానికి వినతి


9లో

**అనకాపల్లి, జూలై 26, ప్రభాతవార్త**

కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ఎంపీ సీఎం రమేష్ శుక్రవారం భేటీ అయ్యారు. స్వయంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధాన రహదారి అయిన అనకాపల్లి రాజమండ్రి మధ్య ప్రస్తుతం ఉన్న రహదారి రద్దీ పెరగడం వల్ల ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. కనుక సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు లేన్ల రహదారి నిర్మించబడం ద్వారా ప్రయాణ సమయం తగ్గడంతో బాటు వాహన దారులకు రవాణా సౌకర్యం మెరుగవుతుందని ఎంపీ సీఎం రమేష్ కేంద్రమంత్రికి వివరించారు. దీనిపై గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు ఆ ప్రకటన ద్వారా తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.

# పంచగ్రామాల భూ సమస్యలో కదలిక

- అమరావతిలో మంత్రి, జిల్లా ఎమ్మెల్యేలు సమావేశం
- మొదటి విడతగా ఇళ్లుల క్రమబద్ధీకరణ
- ప్రత్యేక చొరవ చూపిన గంటాకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక కార్పొరేటర్ నరసింహం


6లో

## ఏపిలో పోర్టు సంబంధిత అభివృద్ధికి ...

# కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు


6లో

# భూ సమస్యలు పరిష్కరించాలి

- అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించిన దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్


6లో

# అమరావతిలో పల్లాతో కేఎన్ఆర్ భేటీ

- ఆటోనగర్‌లో ఎంఎస్ఎంఇ కార్యాలయం ప్రారంభించాలని వినతి


6లో



అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంతో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా విజయవాడలోని కనకదుర్గమ్మను ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- ఎలమంచిలి, ప్రభాతవార్త

# డిజిపిని కలిసిన ఎమ్మెల్యే సుందరపు

ఎలమంచిలి నియోజకవర్గంలో గంజాయి అక్రమ రవాణాను నియంత్రించాలని విన్నపం


6లో

# యువతలో ప్రతిభను ప్రోత్సహించాలి

- ఏయు ఇన్‌చార్జి విసి ఆచార్య శశిభూషణరావు



6లో

# వారెవ్వా... విద్యుత్ సిబ్బంది సాహసం


6లో

- రంపచోడవరం పరిధిలో వర్షాలకు దెబ్బతిన్న విద్యుత్ లైన్లు
- పూర్తిగా పునరుద్ధరించిన అధికారులు
- సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన ఆయా గ్రామస్థులు

# కొలత తప్పింది..!



8లో

- అద్దె జానెడు... ఆక్రమణ మూరెడు కథనానికి స్పందించిన వీఎంఆర్డీఏ
- దుకాణాలకు కొలమానం చేయాలని ఆర్ఐకి ఆదేశాలు
- మూమూళ్ల మత్తులో తప్పు కొలతలు తీసినట్టు ఆరోపణలు...?

# వరద బాధితులకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు

- రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్


8లో

## పోలవరం పరిహారం, ఏజెన్సీ సమస్యలపై ..

# అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే శిరీష



**చింతూరు, జూలై 26, ప్రభాతవార్త:**

అసెంబ్లీలో తొలిసారిగా రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష తన గళాన్ని వినిపించారు. ముంపు మండలాలు, పోలవరం సమస్య,ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు,జీవో 3 గురించి ప్రస్తావించటంతో రంపచోడవరం నియోజకవర్గంలో ఆమె ప్రసంగానికి అంతా ఫిదా అయ్యారు. అంగన్‌వాడీ కార్యకర్త నుంచి  సిఎం చంద్రబాబు దయతో అసెంబ్లీలో అడుగుపెట్టానని, తన నియోజకవర్గ సమస్యలు పెద్దలు పరిష్కరించి అభివృద్ధికి బాటలు వేయాలని ప్రస్తావించారు. అలాగే పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలని, గోదావరి,శబరి నదులు ఉప్పొంగి ఇక్కడ ప్రజలు అనుభవిస్తున్న నరకాన్ని ఆమె ప్రస్తావించారు.యంయల్ఏ ప్రసంగం పట్ల చింతూరు టిడిపి మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ యంయల్ఏ శిరీషదేవి, ఆమె భర్త మటం భాస్కర్ ఏజెన్సీ ప్రాంత సమస్యలపై పోరాడుతారని, ఇక్కడి ప్రజలకు న్యాయం జరుగుతుందని, జీవో నెం3ను పునరుద్ధరించాలని ప్రస్ధావించటం హర్షణీయమన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు,యువ అధ్యక్షులు గెడ్డం సురేష్ చౌదరి,యువత కార్యదర్శి శీలం తమ్మయ్య, ముత్యాల శ్రీరామ్,శ్రీరామ్‌రెడ్డి, పొదిలి ల్చామారావు,తదితరులు ఉన్నారు.

# పోలీసింగ్ ఎక్కడ..!


8లో

- మితిమీరుతున్న ఆకతాయిల అరాచకం
- రోడ్లపైనే మద్యం, గంజాయి సేవనం
- మహిళలపై అసభ్యకర కామెంట్లు
- కొరవడిన పోలీసుల నిఘా.. పెట్రోలింగ్
- విశాఖలో ఆందోళన చెందిస్తున్న పరిస్థితులు

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన



మాధవధార, జూలై, 26, ప్రభాతవార్త

ఉప రవాణా శాఖ కార్యాలయంలో ద్విచక్ర వాహన దారులకు ఉప రవాణా కమీషనర్ రాజారత్నం హెల్మెట్ వాడకం,హెల్మెట్ వాడకంలో పాటించాల్సిన నాణ్యత ప్రామాణాలుపై శుక్రవారం నాడు రహదారి భద్రతా శిక్షణ గదిలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ రహదారి భద్రతా కేంద్రం ప్రారంభించిన దగ్గర నుండి నేటి వరకు 94327 మందికి హెల్మెట్ ధారణ మరియు ఇతర రహదారి భద్రతా నిబంధనల పై అవగాహన కల్పించామన్నారు. హెల్మెట్ వాడకం పై నిరంతరం తనిఖీలు జరుగుతాయని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం తెలిపారు.

## సీఫుడ్ ఎగుమతి సాంకేతిక నిపుణులకు శిక్షణ

ఆనందపురం, జూలై, 26, ప్రభాతవార్త



మండలంలోని గంభీరంలో ఉన్న ఎగుమతుల తనిఖీ సంస్థ (చెన్నై) ఉప కార్యాలయంలో సీఫుడ్ ఎగుమతుల సాంకేతిక నిపుణులకు రెండు రోజులు పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. భారత ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సురక్షితమైన మత్స సంపద ఉత్పత్తి కోసం విశాఖ, కాకినాడ, భీమవరం, ప్రాంతాలకు చెందిన మత్స్య సంపద ఎగుమతి సంస్థలకు చెందిన 42 మంది సాంకేతిక నిపుణలకు ఇక్కడ శిక్షణను అందిస్తున్నారు. సీఐ ఎఫ్ టి ప్రిన్స్ పల్ సైంటిస్ట్ మధుసూ ధన రావు, డిప్యూటీ డైరెక్టర్ జయ పాలెన్, అసిస్టెంట్ డైరెక్టర్ సుదాన్స్ శేఖర్ ఇతర సిబ్బందితో కలిసి ఇస్తున్న శిక్షణ శనివారం కూడా కొన సాగుతుందని తెలిపారు.

## సర్పంచ్ సిరగం. నరసింగరావు ఆధ్వర్యంలో డ్రైడే, ఫ్రైడే కార్యక్రమం

**సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలి-**



ముంచంగిపుట్టు, జూలై, 26, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా. ముంచంగిపుట్టు మండలం. ఏనుగు రాయి పంచాయతీలో గల వివిధ గ్రామాల్లో పంచాయితీ సర్పంచ్ సిరగం నరసింగ రావు ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు.( సీజనల్ వ్యాధులకు ) సంబంధించి ( స్పెషల్ సానిటేషన్ డ్రై డే అండ్ ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. 19 గ్రామాల్లో శుక్రవారం సచివాలయం సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పి.సింహాద్రి , సర్వేయర్ వీరయ్య వెటర్నరీ అసిస్టెంట్ వెంకటరాజు ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాబ్జి,. సామాజిక ఆరోగ్య కార్యకర్తలు తో పాటు ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముంపు మండలాల ప్రజల గొంతుక ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి : జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి

వి.ఆర్.పురం, జూలై, 26, ప్రభాతవార్త



రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్, పోలవరం ప్రాజక్ట్ ముంపు మండలాల గొంతుకని, వి.ఆర్.పురం జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్‌రావులు పేర్కొన్నారు. శుక్రవారం వి.ఆర్.పురంలో టిడిపి సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్యనేతల సమావేశం జరిగింది.సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, బీరకా సూర్యప్రకాష్ రావు, ముత్యాల రమేష్, జంగాల మల్లికార్జున్ రావు, బొర్రా నరేష్, పెందుర్తి సుదర్శన్ రావు (సుధ), పులి సాహెబ్, బొర్రా సూరి, బొర్రా ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విపత్తుల నేపథ్యం లో పంచాయితీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి



ముంచంగిపుట్టు, జూలై, 26, ప్రభాతవార్త

విపత్తుల నేపథ్యంలో పంచాయతీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని పాడేరు డివిజన్ నాయకులు, దారెల పంచాయితీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పంచాయతీ సిబ్బందికి శుక్రవారం ఆయా పంచాయతీల్లో గల పంచాయతీ సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పంచాయితీ కార్యదర్శి జి అర్జాయ్య, ఈవో గిరిష్ దోర , సచివలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు : మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు

గూడెం కొత్తవీధి, జూలై, 26, ప్రభాతవార్త



మండలంలోని వ్యవసాయ రైతులకు ఎరువులు రైతు భరోసా కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు తెలిపారు.మరో రెండు మూడు రోజులలో మండలంలో పూర్తి స్థాయిలో ఎరువులు అందుబాటులో ఉంటాయని శుక్రవారం డిఏపి, యూరియా సంకాడ జీకేవీధి రైతు భరోసా కేంద్రాలకు వచ్చిందన్నారు. త్వరలో పంపిణీ కార్యక్రమం చేపడతామని యూరియా డిఏపి కావలసిన రైతులు సిద్ధంగా ఉండాలన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో, కార్యదర్శి శ్రీనివాస్**

గూడెం కొత్తవీధి, జూలై, 26, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల ప్రజలు పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో అన్నారు. శుక్రవారం సీలేరు పంచాయితీ కార్యాలయంలో వ్యాధులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వఈ కార్యక్రమంలో వైద్యాధికారి మస్తాన్ వల్లి,ఎంపీటీసీ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో పిఎం మోదీ ఫొటోలు ఏర్పాటు

ఆనందపురం, జూలై, 26, ప్రభాతవార్త



మండలంలోని నాలుగు సచివాలయాల్లో శుక్రవారం బీజేపీ నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చిత్ర పటాలను ఏర్పాటు చేసారు. ఆనందపురం, వెల్లంకి, వేములవలస సచివాలయాల్లో మండల పార్టీఅధ్యక్షుడు మీసాల రామునాయుడు, జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు ప్రసాద్ రావు పట్నాయిక్‌లు సొంత సొమ్ముతో కొనుగోలు చేసిన మోడి ఫొటోలను అమర్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారపు కృష్ణ, నిమ్మకాయల అప్పలరాజు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీపీ బోయిన కుమారి



గూడెం కొత్తవీధి, జూలై, 26, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల ప్రజలు పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశు భ్రత ఎంతో అవసరమని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు.శుక్రవారం మొండిగెడ్డ పంచాయితీ కార్యాలయంలో వ్యాధులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో కార్యదర్శి రాజ్యలక్ష్మి,ఎన్డీఏ కూటమి నాయకులు సూపర్ సర్పంచ్ హరి వెంకట్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరద బాధితుల పునరావాస కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

వి.ఆర్.పురం, జూలై, 26, ప్రభాతవార్త



మండల కేంద్రం రేఖపల్లిలోని తహసీల్దార్ కార్యాయం చుట్టు ప్రక్కల గుడారాలు వేసుకొని తలదాచుకుంటున్న, వరద బాధితుల పునరావాస కేంద్రాలను శుక్రవారం తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ సందర్శించారు. వారం రోజులుగా ఒడ్డిగూడెం, ధర్మతళ్ళగూడెం, పాతరాజుపేట, వి.ఆర్.పురం, రాజుపేట కాలని వాసులు తలదాచుకుంటున్న విషయం తెలిసిందే. తహసీల్దార్ పునరావాస కేంద్రాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు.వారి సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ వెంట రెవెన్యూ, పంచాయితీ రాజ్ సిబ్బంది ఉన్నారు.

## డ్వాక్రా మహిళలకు దోమల నివారణపై అవగాహన

ఆనందపురం, జూలై, 26, ప్రభాతవార్త



మండలంలోని కణమాం లో గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం దోమల నివారణపై అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిఎంఎ జి .నాగభూషణ రావు మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులు రాకుండా దోమలను పెరగకుండా ప్రతీ శుక్రవారం గ్రామాలలో డ్రై డే నిర్వహించాలని చెప్పారు. గ్రామ సంఘం సభ్యులతో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో సీసీ కనకాల, గ్రామ సంఘ ప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి వరద బాధితులకు దోమ తెరలు పంపిణీ

వి.ఆర్.పురం, జూలై, 26, ప్రభాతవార్త



మండల కేంద్రం రేఖపల్లిలో నూతన సచివాలయం పరిసర ప్రాంతాల్లో గుడారాలు వేసుకొని ఆశ్రమం పొందుతున్న వరద బాధితులకు,శుక్రవారం సర్పంచ్ పూనెం సరోజిని, తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ , ఎంపిడిఓ ఫణీంద్ర, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ చేతుల మీదుగా దోమ తెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరోజిని మాట్లాడారు. క్రిమి కీటకాల విషయంలోను అప్రమత్తంగా ఉండాలని ఆమె బాధితులకు విజ్ఞప్తి చేశారు.

## వరద బాధితులకు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు: సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

వి.ఆర్.పురం, జూలై, 26, ప్రభాతవార్త

వరద బాధిత ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపడుతున్నామని, రంపచోడవరం సబ్ కలెక్టర్,వి.ఆర్.పురం నోడల్ ఆఫీసర్ ఎస్.ప్రశాంత్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం రేఖపల్లిలో వరద సహాయక కార్యక్రమాలను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. రోటరీ క్లబ్ వారి ఆర్థిక సాయంతో వచ్చిన దోమతెరలను రేఖపల్లి తదితర గ్రామాలలోని పునరావాస కేంద్రాల దగ్గర 87.కుటుంబాలకు పంపిణీ చేశామన్నారు. వరద బాధితులకు నిత్యావసర సరుకులు, కాయకూరలు తదితర సామాగ్రి అందించామన్నారు. వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు మర పడవలు, ఎన్.డి.ఆర్.ఎఫ్, రెవెన్యూ, సచివాలయాల,పోలీస్ శాఖ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మౌలానా ఫాజిల్, సత్యనారాయణ, ఎంపిడిఓ ఆర్ ఫణీంద్ర, జెడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, సర్పంచ్ పూనెం సరోజిని, రోటరీ క్లబ్ అధ్యక్షులు తాడేపల్లి సుకుమార్, మంగళగిరి జి. శ్రీనివాసరావు, తెనాలి ఇ. శ్రీనివాసరావు, జూబ్లీహిల్స్ హెచ్ వి. రాంప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధ నాగ జగదీష్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి, జూలై, 26, ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో శుక్రవారం మాజీ శాసనమండలి సభ్యులు,తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు జన్మదిన వేడుకలు కార్యకర్తల సంబరాల నడుమ ఘనంగా జరిగాయి. మొదటిగా కేకును జగదీష్ కుమారుడు నూకేష్ వారి కుమారుడు ఆక్షజ్ నేతృత్వంలో కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ అనకాపల్లి పట్టణంలో ఉన్న పేద వర్గాలకు సుమారు 350 మందికి రగ్గులను కార్యకర్తల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, కాంద్రేగుల సత్యనారాయణ, మాధంశెట్టి నీలబాబు, బొద్దేడ మురళి, శంకర్ల పద్మలత, మళ్ళ గణేష్, మళ్ళ శివన్నారాయణ, కుప్పిలి జగన్మోహన్రావు, బోడి వెంకట్రావు, బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, ధనాల విష్ణు చౌదరి, వెల్లూరి రమణబాబు, వివిఎస్, డీవీవీ అప్పారావు, కర్రీ మల్లేశ్వరరావు, సారిపల్లి శ్రీనివాసరావు, చదవడం శివ అప్పారావు, పెంటకోట శివరాం, కొణతాల బాల, సాలపు నాయుడు, కాయల ప్రసన్న, బిశెట్టి హేమ, కోట్ని ఉమా, కూరగాయల భారతి, బుద్ధ విశ్వనాథం, కాంద్రేగుల చిన్న, కాంద్రేగుల రవీంద్ర, ఎల్లమంచిలి బంగారు రాజు, పెంటకోట వెంకటరమణ, విల్లూరి సత్తిబాబు, బొద్దేడ దేవయ్య పాల్గొన్నారు.

# పోలీసింగ్ ఎక్కడ ..!

**మితిమీరుతున్న ఆకతాయిల అరాచకం - రోడ్లపైనే మద్యం ,గంజాయి సేవనం**

**మహిళలపై అసభ్యకర కామెంట్లు - భయంతో పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనకడుగు**

**కొరవడిన పోలీసుల నిఘా, పెట్రోలింగ్ - విశాఖలో ఆందోళన చెందిస్తున్న పరిస్థితులు**

విశాఖ క్రైమ్, జూలై, 26, ప్రభాతవార్త

ప్రశాంత విశాఖ నగరంలో పరిస్థితులు ఆందోళన చెందిస్తున్నాయి ..రోజురోజుకి ఆకతాయిలు,మందుబాబుల,గంజాయి బ్యాచ్ ల చేష్టలు ఆకాశాన్ని తాకుతున్నాయి .. జనావాసాల మధ్య పగలు ,రాత్రి అనే తేడా లేకుండా గుంపులు గుంపులుగా చేరి మద్యం సేవిస్తూ మహిళలను టీజ్ చేయడం ప్రశ్నించిన వారితో గొడవలకు దిగుతూ దాడులకు తెగబడుతున్నారు.మరి కొందరైతే గంజాయి దట్టించిన సిగరెట్లు, మత్తు కలిగించే మందులను వినియోగిస్తూ పోలీసులంటే భయం లేకుండా ప్రవర్తిస్తున్నారు. వీరిపై పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించే వారు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఎదురవుతాయనే భయంతో వెనకడుగు వేస్తున్నారు.దీంతో ఆకతాయిలు అరాచకాలు తారా స్థాయికి చేరుతున్నాయి .. తద్వారా విశాఖ నగరంలోని పరిస్థితులు ఆందోళనకరంగా మారుతున్నాయి.

**కొరవడిన పోలీసుల నిఘా, పెట్రోలింగ్ :**

నగరంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీసులు నిరంతరం అసాంఘిక శక్తులపై నిఘా వేసి ఉంచాలి .. రౌడీలు .కేడీలు ,ఆకతాయిలు ,గంజాయి బ్యాచ్ ల కదలికలను కనిపెడుతూ ఉండాలి .. పతీ పోలీస్ స్టేషన్ పరిధిలో విడిగా విజువల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ఉండాలి .. చట్టాన్ని అతిక్రమిస్తున్న వారిని గుర్తించి పోలీస్ స్టేషన్లకు తరలించి కేసులు నమోదు చేయాలి ... మహిళలు టీజ్ చేసే ఆకతాయిలను గుర్తించి కౌన్సిలింగ్ చేయడం వినకపోతే చట్టపరమైన చర్యలు చేపట్టాలి .. గుంపులు గుంపులుగా ఉంటూ బహిరంగంగా మద్యం ,గంజాయి సేవించే వారిని పట్టుకొని టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేయడం ,రిపీట్ చేస్తే కేసులు నమోదు చేస్తూ ఉండాలి .. రౌడీ షీటర్లు ,కేడీలపై ఓ కన్నేసి ఉంచాలి ..ఇలా చేయడం ద్వారా రౌడీలు ,ఆకతాయిలు ,మందుబాబులు క్రమ శిక్షణ కలిగి ఉంటారు .. కానీ ఇప్పుడు నగరంలో పోలీసింగ్ పూర్తిగా మారిపోయింది. ఎందుకోగానీ పెట్రోలింగ్, నిఘాకు స్టేషన్ల అధికారులు ప్రాధాన్యం తగ్గించేశారు. ఇది ఆకతాయిలు, అసాంఘిక శక్తులకు కలిసివచ్చింది. దీంతో ఆకతాయిల అరాచకాలకు హద్దు లేకుండా పోయింది .. ముక్యంగా పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిదిలో ఆకతాయిల చేష్టలు మితిమీరుతున్నాయి ..పిఎంపాలెం పీఎస్ పరిధిలోని ట్రైలర్స్ కోలనీ, స్వతంత్ర నగర్ ,గణేష్ నగర్ ,డాక్ యార్డ్ కోలనీ ,కొమ్మాది ,శివశక్తి నగర రోడ్ ,ఐటి సెజ్ ప్రాంతం ,మరికావలస రాజీవి గృహకల్ప రోడ్ ,పిఎంపాలెం లాస్ట్ బస్టాప్ ,ఆర్ హెచ్ కోలనీ,సేవా నగర్ ,వాంబే కోలనీ,లా కళాశాల రోడ్ లలో ఆకతాయిల చేష్టలు మితిమీరుతున్నాయి.. అలాగే ఆరిలోవ,భీమిలి,ఆనందపురం,త్రీ టౌన్ ,ఫోర్త్ టౌన్ ,వన్ టౌన్ ,కంచరపాలెం,పెందుర్తి,గాజువాక గోపాలపట్నం ,న్యూపోర్ట్ ,హార్బర్ ,స్టీల్ ప్లాంట్, మల్కాపురం ,ద్వారకా,ఎంవిపి పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా చాల ప్రాంతాల్లో ఆకతాయిలు హడావిడి ఎక్కువగానే ఉంది.. ఇదేంటని ప్రశ్నించిన వారిపై ఆకతాయిలు బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో తమకెందుకు వచ్చిన తంటా అనే భావనతో ఎవరికివారు మిన్నకుండిపోతున్నారు. ఇప్పటికైనా నగరంలో అసాంఘిక శక్తులపై నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి దృష్టిసారించకపోతే భవిష్యత్తులో శాంతిభద్రతలకు విఘాతం కలగడం ఖాయమని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. గతంలో మాదిరిగా గస్తీ, పెట్రోలింగ్ నిర్వహించాలని సంబంధిత స్టేషన్ల అధికారులను ఆదేశించాల్సిందిగా కోరుతున్నారు.

**గంజాయి బ్యాచ్ లపై దృష్టి ఏదీ ..?** గంజాయికి అలవాటు పడ్డ బ్యాచ్‌లు విశాఖలో పెట్రేగిపోతున్నాయి. మత్తులో చిన్న పాటి చోరీలు మొదలుకుని హత్యల దాకా తెగబడుతున్నాయి. తమలో తాము ఘర్షణలకు దిగడంతో పాటు దారిన వెళ్ళే జనంపైనా, వాహనాలపై కూడా దౌర్జన్యాలకు దిగుతూ భయోత్పాతం సృష్టిస్తున్నాయి. పోలీసు, సెబ్ విభాగాలు ఎంతసేపూ గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం తప్పితే గంజాయి సేవించి నేరాలకు అలవాటుపడుతున్న ముఠాలపై దృష్టి సారించడం లేదన్నా విమర్శలు వినిపిస్తున్నాయి .. ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లోని దుకాణాలతోపాటు ఎంవీపీ కాలనీ, రుషికొండ, జోడిగుళ్లపాలెం, శివాజీపాలెం, రేసపువానిపాలెం, సీతమ్మధార, తాటిచెట్లపాలెం, రైల్వే న్యూకాలనీ, కైలాసపురం, కంచరపాలెం, జ్ఞానాపురం, కప్పరాడ వంటి ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు ఎక్కువగా సాగుతున్నట్టు స్థానిక ప్రజలు అంటున్నారు.. నగరం, శివారుల్లోని పలు కళాశాలల పరిసరాల్లో వుండే పాన్‌షాపుల్లో గంజాయి దట్టించిన సిగరెట్లను విక్రయి స్తున్నట్టు తెలుస్తుంది.. విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ గంజాయి దొరకడంతో గంజాయి బ్యాచ్ గళ్ళ ఆగడాలకు హద్దుఅదుపు లేకుండా పోతుంది. ఇప్పటికైనా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి గంజాయి బ్యాచ్ ల కదలకపై దుష్టి సారించే విధంగా అధికారులకు ఆదేశాలను జారీ చేయాలని ప్రజలు కోరుకొంటున్నారు.

## అందమైన అమ్మాయిల ఫొటోలతో అబ్బాయిలకు వల


**డేటింగ్ వెబ్ సైట్ లలో పరిచయమైన వారితో బహు పరాక్**

**వ్యక్తిగత సమాచారం సేకరించి డబ్బుల కోసం బ్లాక్ మెయిల్**

**బాధితుల ఫిర్యాదు మేరకు రంగంలోకి సైబర్ క్రైమ్ పోలీసులు**

**యువకుల వద్ద డబ్బులు కాజేసిన మోసగాడు అరెస్ట్..పరారీలో ఇద్దరు**

విశాఖ క్రైమ్, జూలై, 26, ప్రభాతవార్త



డేటింగ్ యాప్ లో పరిచయం అయినవారితో జాగ్రత్తగా ఉండాలని, పెళ్లి చేసుకుంటాం అని మోసం చేస్తున్న కేసులు గత కొద్ది రోజులుగా నమోదు అవుతున్నాయని సైబర్ క్రైమ్ సీఐ కే భవాని ప్రసాద్ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఎండాడలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందమైన అమ్మాయి ఫోటోను పంపించగానే అబ్బాయిలు నమ్మి మోసపోతున్నారన్నారు.మోసపోయిన అబ్బాయి నుంచి లక్షలు తీసుకుంటూ వాళ్ళను మోసం చేస్తున్నారని తెలిపారు. వైజాగ్ లో సైబర్ క్రైమ్ రోల్ ప్రధానమైనదని, సీపీ ఆదేశాలు మేరకు ప్రస్తుతం నమోదు అవుతున్న కేసుల్లో స్పీడ్ పెంచి నిందితులను త్వరితగతిన పట్టుకుంటున్నమన్నారు. ఇందులో భాగంగా డేటింగ్ వెబ్ సైట్ లలో అందమైన అమ్మాయిల ఫొటోలతో అబ్బాయిలకు వల వేసి డబ్బులు కాజేసిన మోసగాడిని అరెస్ట్ చేసినట్టు ఆయన తెలిపారు . నగరానికి చెందినపెళ్లి కానీ మెకానికల్ ఇంజనీర్ ని డేటింగ్ వెబ్సైట్ ద్వారా పరిచయం చేసుకొని తద్వారా వారి క్రియేట్ చేసిన ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఐడి బాధిత వ్యక్తులుకి ఇచ్చి అందులో చాట్ చేసిన తర్వాత వారి వ్యక్తిగత ఫోన్ నెంబర్ సంపాదించి వాళ్లతో వాట్సాప్ లో చాట్ చేసి అందమైన అమ్మాయిలు ఫోటో పెట్టి తనతో చాటింగ్ చేసి అతని వ్యక్తిగత సమాచారం ని సేకరించారు. తరువాత ఎమోషనల్ గా దగ్గిరినట్టు మెసేజెస్ పెట్టి ప్రతి విషయం కల్పితంగా చెప్పి, డబ్బులు అవసరం అని చెప్పి, రూ. 28 లక్షలు కాజేసి మోసం చేసారు. దీంతో బాధితుడు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసారు. సాంకేతిక సహాయం తో హైదరాబాద్ కి చెందిన కొమ్మగోని లోకేష్ (25) అనే నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసారు. . ఇంకా ఈ కేసు లో లోకేష్ తో పాటు నేరంలో పాలు పంచుకున్న ఇద్దరు వ్యక్తులును అరెస్టు చేయాల్సి ఉందని సైబర్ క్రైమ్ సిఐ భవాని ప్రసాద్ తెలుపారు.

**డేటింగ్ యాప్ ల ద్వారా సైబర్ నేరాలు** డేటింగ్ యాప్ లలో అందమైన అమ్మాయిల ఫోటోలను పంపించగానే అబ్బాయిలు నమ్మి మోసపోవద్దని సైబర్ క్రైమ్ సీఐ కే భవాని ప్రసాద్ సూచించారు. పెద్ద వయసు ఉన్న వారికి, కొత్త నెంబర్లతో న్యూడ్ వీడియో కాల్స్ అనేవి రావడం జరుగుతున్నాయని తెలిపారు.అలాగే ఆన్లైన్ లోని డేటింగ్ యాప్స్ మాయలో పడి ఎక్కువగా యువత మోసపోతున్నారన్నారు.అతి తక్కువ సమయంలో డబ్బు సంపాదించాలనే నెపంతో పై మార్గాలు ఎంచుకుంటున్నారని చెప్పారు.ఎవరైనా సరే సైబర్ నేరగాళ్ల బారినపడి మోసపోతే వెంటనే సైబర్ పోలీసులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.ఎక్కువగా వంద శాతంలో సుమారు 80 శాతం వరకు చైనా వారు చేసిన మోసాలు ఎక్కువగా చేస్తున్నారన్నారు.ఈ మధ్య కాలంలో వాట్స్ ఆప్ కూడా హ్యాక్ లు అవుతున్నాయని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు.స్టాక్ మార్కెట్లు యాప్ లు ద్వారా 50 లక్షలు నుంచి కోట్లు నష్టపోతున్నారన్నారు.ఎవరైతే ఆన్లైన్ ద్వారా మోసపోతే గంటలోగా 1930 నంబర్ కు సమాచారం అందిస్తే పోయిన డబ్బును వెనక్కి తీసుకురావచ్చని తెలిపారు.సమయం ఎక్కువ అయితే గంటల్లో వేరొక అకౌంట్ లోకి నగదు ట్రాన్స్ఫర్ అయిపోతుందన్నారు.చాలా మంది వైజాగ్ లో బ్యాంక్ అకౌంట్స్ కూడా అమ్ముకుంటున్నారన్నారు.ఆ ఎకౌంట్లను నేరగాళ్లు అనేక నేరాలకు ఉపయోగిస్తారని వివరించారు. ఉచితంగా ఆన్లైన్ లో సినిమాలు చూస్తున్నారు కాని, దాని వెనుక ఎంత నెట్వర్క్ ఉంటుందో తెలుసుకోవాలని సూచించారు.ఇప్పటి వరకు నమోదు అవుతున్న కేసుల్లో కొంత డబ్బును కూడా వెనక్కి తీసుకురాగలిగామన్నారు. పిల్లలు చేతికి ఎక్కువగా ఫోన్లు ఇవ్వకూడదని, వాళ్లకు తెలియకుండా డేటింగ్ యాప్ లోకి వెళ్లి ఆ అమ్మాయితో చాటింగ్ లు చేస్తున్నారన్నారు.ఫ్యామిలీ ఫోటోలు సోషల్ మీడియాలో పెట్టవద్దని హెచ్చరించారు. అలాగే అన్వాంటెడ్ యాప్ లను ఫోన్స్ లో ఇన్స్టాల్ చేయకూడదని తెలిపారు. అదేవిధంగా తెలియని లింక్స్ ను కూడా ఓపెన్ చేయకూడదని, ఓపెన్ చేస్తే ఫోన్లు కూడా హ్యాక్ అవుతున్నాయని చెప్పారు.సుమారు 100 కేసులు సైబర్ నేరగాళ్ల మాయలో మోసపోయామంటూ కేసులు నమోదు అవుతున్నాయన్నారు.ఆన్లైన్ ద్వారా జరుగుతున్న మోసాలు అన్ని కూడా ఇతర దేశాలు నుంచి ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు.

## కూటమి ప్రభుత్వం దృష్టికి జర్నలిస్టుల సమస్యలు

**త్వరలోనే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కు నివేధికలు**

**ఇంటికల సాకారం చేయాలని వినతులు**

**ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ కు నూతన కార్యవర్గం**



విశాఖపట్నం, జూలై, 26, ప్రభాతవార్త

రాష్ట్రంలో జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి , ఏపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఇక్కడ సింకా గ్రాండ్ లో నిర్వహించిన ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అర్బన్ యూనిట్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం జర్నలిస్టులకు టిడ్కో ఇళ్లు ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అయితే ఆ ప్రక్రియ వేర్వేరు కారణాలుతో ముందుకు సాగలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోకుండా ఆఖరి నిమిషంలో ప్రతీ జర్నలిస్టుకు మూడుసెంట్లు ఇళ్ల స్థలం కేటాయిస్తామని చెప్పి దరఖాస్తులు స్వీకరించిన తరువాత పట్టించుకోలేదన్నారు. ఏళ్ల తరబడి జర్నలిస్టుల ఇంటి కల నెరవేరకపోవడం విచారకరమన్నారు. అలాగే అక్రిడేషన్లు, అటాక్స్ కమిటీలు పునరుద్ధరించడంతో పాటు అన్ని సంఘాలకు ఆయా కమిటీల్లో ప్రాతినిధ్యం కల్పించాలని తాము కోరుతున్నామన్నారు. ఆయా విషయాలను తమ రాష్ట్ర కార్యవర్గం ద్వారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు నివేదించనున్నట్లు శ్రీనుబాబు చెప్పారు. ఇప్పటికే ఆయా నేతల అపాయింట్ మెంట్లు తాము కోరడం జరిగిందన్నారు. ఏపివర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అర్బన్ యూనిట్ అధ్యక్షులు పి.నారాయణ్, కార్యదర్శి జి.శ్రీనివాసరావులు మాట్లాడుతూ విశాఖ పరిధిలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అలాగే పెండింగ్ సమస్యలను గుర్తించి తక్షణమే వాటిని పరిష్కరించేందుకు తమ పరిధి మేరకు ప్రయత్నిస్తామన్నారు. అన్ని పండుగల నిర్వహణతో పాటు జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. సమావేశం లో ఫెడరేషన్ కార్యవర్గం ప్రతినిధులు ఏ. సాంబ శివ రావు, రవి కుమార్,పితాని ప్రసాద్. రామకృష్ణ,శివ ప్రసాద్, ఎం ఎస్సార్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

**ఏపి బ్రాడ్ కాస్ట్ విశాఖ అర్బన్ నూతన కార్యవర్గము**

సమావేశం అనంతరం ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖ అర్బన్ యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. తొలుత జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్నికల అధికారి) గంట్ల శ్రీనుబాబు నామినేషన్లు స్వీకరించారు. వాటిని పరిశీలించిన అనంతరం నూతన కార్యవర్గాన్ని శ్రీనుబాబు , నారాయణ్ లు ప్రకటించడం జరిగింది. అర్బన్ యూనిట్ బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఇరోతి ఈశ్వరరావు (మెట్రో టీవి), డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పి.నర్సింగరావు (టి.వి.9), కార్యదర్శిగా కె.మధన్ (విన్యూస్)ఉపాధ్యక్షులుగా అనురాధ (హెచ్ ఎమ్ టివి), నాయుడు (సాక్షి), కె.బాబూరావు (టి.వి 9), ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పి.భాస్కర్ (ఈటివి), మళ్ల దేవత్రినాధ్ (విశాఖ విజన్), నాయుడు (విడిజిటల్), కోశాధికారిగా సిహెచ్ రాజశేఖర్ (ఏబిఎన్), సంయుక్త కోశాధికారిగా ఏ.సురేష్ (విడిజిటల్), జాయింట్ సెక్రటరీలుగా ఏ.శేషు (టివి-5), కోరాడ శశిభూషణరావు (సాక్షి) బి.రాజు(వీడియో జర్నలిస్టు), బి.రాము (విటివి), కార్యవర్గ సభ్యులుగా జిఆర్ ఎస్ రమేష్, ఎన్.నెలరాజు, గోపీనాథ్, బి.అప్పలనాయుడు తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

## రౌడీ , సస్పెక్ట్ షీటర్స్ కదలికలపై దృష్టి పెట్టండి

**స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండకూడదు -పెండింగ్ కేసులను తక్షణం పరిష్కరించండి**

**ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి - ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలి**

**న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ శంఖబ్రత బాగ్చి**

విశాఖ క్రైమ్, జూలై, 26, ప్రభాతవార్త



రౌడీ , సస్పెక్ట్ షీటర్స్ కదలికలపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. శుక్రవారం ఆయన న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించారు, స్టేషన్ ఆనుకొని ఉన్న ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టేషన్ తో పాటుగా, మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు, స్టేషన్ లో ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలనీ ఆదేశించారు. పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు. అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు.సిబ్బందితో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు . సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు, అలాగే సిబ్బందికి కుటుంబం , ఉద్యోగం పరమైన సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు, అనంతరం స్టేషనుకు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదుదారులతో స్పందిస్తున్న తీరు తెలుసుకొన్నారు. కేసులను పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు. క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలోగల సీజ్ చేయబడిన , వినియోగం లో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేషన్ లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు , సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఆయన స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఉన్న పూర్ణా మార్కెట్ వంటి ప్రాంతాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. బ్లూ కోట్స్, ట్రాకోట్స్ పని తీరు పరిశీలించారు. ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలను నిత్యం చేపట్టాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించి, తగు ఆదేశాలు జారీచేశారు.ఫిషింగ్ హార్బర్, పోర్టు ప్రాంతములు గల స్టేషన్ పరిధిలో దొంగతనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలన్నారు. క్రైమ్ ప్రివెన్షన్, డిటెక్షన్, ప్రాసీక్యూషన్ కు ఎంతో ఉపయోగపడే సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, , గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియ జేశారు .

## కొల తప్పింది..!

విశాఖపట్నం, జూలై, 26, ప్రభాతవార్త

విఎంఆర్డిఏ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కైలాసగిరి పై ఇటీవల టెండర్లలో దక్కించుకున్న దుకాణాలకు సంబంధించి అక్రమంగా అదనపు ప్రదేశాన్ని ఆక్రమించుకొని జాయింట్ కమిషనర్ రవీంద్ర కు చిక్కారు. అయితే ఈ విషయాన్ని పర్యవేక్షిస్తున్న సమయంలో గుర్తించిన విఎంఆర్డిఏ జెసి అధికంగా ఎంత మొత్తం లో అయితే ఆక్రమించుకొని దుకాణాలు కొనసాగిస్తున్నారో గుర్తించాలని కైలాసగిరి ఆర్ఐ భానుకి ఆదేశాలు జారీ చేశారు. అయితే శుక్రవారం జేసీ ఆదేశాలను అనుసరించి సదరు ఆర్ ఐ భాను కొన్ని దుకాణాలను కొలవకుండా కొన్ని దుకాణాలను మాత్రమే టార్గెట్ చేస్తూ తప్పుడు కొలతలు తీసుకున్నట్టు మిగతా దుకాణదారులు ఆరోపిస్తున్నారు ... ఈ విషయంపై ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ని కలిసేందుకు తమ గోడు వెళ్లబుచ్చుకునేందుకు కొంతమంది దుకాణదారులు ప్రయత్నించారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో చేసేదేమీ లేక సదరు ఆర్ఐ ని ప్రసన్నం చేసుకొని తప్పుడు కొలతలకు శ్రీకారం చుట్టినట్టు కొంతమంది కైలాసగిరి పై చర్చించుకుంటున్నారు. ఎంతో నిజాయితీగా విఎమ్ఆర్డిఏ కి ఎటువంటి చెడ్డ పేరు రాకుండా చర్యలు తీసుకుంటున్న జేసీ మాటలను కూడా లెక్క చేయకపోవడంపై సదరు ఆర్ ఐ పై అధికారులు చిర్రుబుర్రు లాడుతున్నట్టు తెలుస్తుంది. . మచ్చుకకు ఒక అవినీతి పై చెప్పుకుంటే కైలాసగిరి పై అసలు కొబ్బరి బోండాలు దుకాణానికి ఎటువంటి అనుమతి లేదు. అటువంటిది కొబ్బరిబోండం దుకాణం ఎక్కడి నుండి వచ్చినట్టు? సదరు అధికారికి ఎంతిస్తే ఈ దుకాణం అక్రమంగా వెలిసిందనే ప్రసంగాలు స్థానికంగా ఉన్న దుకాణదారుల నుంచి వస్తున్నాయి. ఇదే విషయాన్ని సదరు ఆర్ ఐ ని అడిగితే తమను బెదిరిస్తున్నారని వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. . అధికారులు రూల్స్ ప్రకారం నడుచుకొన్నట్టయితే ఒక దుకాణానికి అనుమతులు తీసుకొని వేరే దుకాణం నడుపుతున్నా ఎందుకు ఊరుకొంటున్నారు,,?? దీనికి వీఎంఆర్డీఏ అధికారులే సమాధానం చెప్పాలని స్థానిక వ్యాపారస్తులు ప్రశ్నిస్తున్నారు. ! కైలాసగిరి కొండపై మరొక అధికారిచే ఇదే దుకాణాల కొలమానం ప్రక్రియ చేసినట్లయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆర్ ఐ భాను తీసిన కొలతలు తప్పిదమా? కాదా? అనే విషయం అధికారులకు తెలుస్తుందని దుకాణదారులు చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా బాత్రూములు దగ్గర కూడా సదరు అదికారి మామూలు వసూలు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు కరుణామయ దుకాణం బినామీ పేరు మీద ఉన్నది అనే విషయం సదరు అధికారి జెసి వద్ద ఎందుకు ప్రస్తానం చెయ్యలేదు. ఈ విషయంపై కూడా ప్రక్షాళన దిశగా ఉండాలని కైలాసగిరి లాంటి పార్కుల్లో డబ్బులు ఇస్తే ఏ దుకాణానైనా మరో దుకాణంగా మార్చగలిగే శక్తి ఉందని ప్రస్తుత పరిణామాలు తెలియజేస్తున్నాయని, వుడా పార్కు సెంట్రల్ పార్క్ వంటి పార్కుల్లో దుకాణదారులు చర్చించుకుంటున్నారు. ఏ దుకాణాన్ని కేటగిరి ఆ దుకాణాన్ని మాత్రమే కొనసాగించాలని నిబంధన ఉన్నప్పటికీ ఆ అధికారిని ప్రసన్నం చేసుకుంటే చాలు ఏ దుకాణానైనా నడిపించుకోవచ్చు! అనే స్థాయికి అక్రమానికి తెరలేపారని వార్త విచారణలో తెలుస్తోంది. ఈ విషయంపై కైలాసగిరి పై ఏ దుకాణదారున్ని అడిగినా చెబుతారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ విశ్వనాథన్ ఇటువంటి అక్రమాలకు చెక్ పెట్టి పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో పార్కుల పనితీరును గాడిలోకి తెచ్చి. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. జంబ్లింగ్ విధానంలో ఆర్ ఐ లను వివిధ పార్కులకు బదిలీపై పంపితే ఇటువంటి ఆరోపణలకు అక్రమాలకు తావుండదని ఈ విషయం తెలిసినవారు కోరుతున్నారు. ఇంతకుముందు పనిచేసిన ఏ అధికారిపైనా పై ఇటువంటి ఆరోపణలు ఏవి రాలేదనీ , ఈ ఒక్క సంఘటననే అక్రమాలకు ఆరోపణలకు కారణం ఎవరూ అనే విషయాన్ని తెలియజేస్తుందని అక్కడ దుకాణదారులు చర్చించుకుంటున్నారు. అంతేకాదు కొండపై సదరు అధికారి ఉద్యోగం అంటే కాసుల పండుగ అని కైలాసగిరి టోల్గేట్ సిబ్బంది గుసగుసలాడుకోవడం కోస మెరుపు. పర్యాటకుల కారు గేటు దగ్గర కూడా సెక్యూరిటీని మధ్యవర్తిగా పెట్టి బేరం కుదురుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొండపైకి కారు తిరగాలంటే 100 నుంచి 300 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అడిగితే ఏదో ఒక దుకాణం పేరు చెప్పి పంపించేస్తున్నారు. ఇటువంటి చిలక్కొట్టుడు పనులు అనేకం ఉన్నాయని వి ఎం ఆర్ డి ఏ పార్కు, కైలాసగిరి, సెంట్రల్ పార్క్ లో ఉన్న దుకాణదారులు తెలుపుతున్నారు. సెంట్రల్ పార్క్ లో విఎంఆర్డిఏ పార్కులో రానీ ఆరోపణలు కైలాసగిరి పై మాత్రమే ఎందుకు వస్తున్నాయి? ఎన్ని లక్షలు ఆదాయానికి గండి పడుతుంది? దీనిపై విచారణ జరిపి గండిపడిన ఆదాయాన్ని తిరిగి రప్పించుకునే ప్రయత్నం చేస్తారా? లేక సరే మామూలే అని చేతులు దులుపుకొని వదిలేస్తారా? అనేది ప్రశ్నగా మిగిలిపోయింది. ఏది ఏమైనా దేశం మొత్తం మీద అత్యధికంగా పర్యటకులు వచ్చే పార్కుల్లో ఇటువంటి తప్పుడు పనులు జరగకుండా చూసే బాధ్యత అధికారులదే అని ఈ విషయం తెలుసుకున్నా పలువురు దుకాణదారులు, పర్యాటకులు కోరుతున్నారు...

## సీతం కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు



మాధవధార, జూలై, 26, ప్రభాతవార్త

స్థానిక గాజుల రేగ పరిధిలో గల సీతం కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు యన్. సి. సి విభాగం ఆధ్వర్యంలో జరిగాయి .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కవిత బండారి మాట్లాడుతూ ప్రాణాత్యాగాలు అర్పించిన వీర సైనికులును , ఆర్మీ ఆఫీసర్స్ ని స్మరించుకోవాలి అని చెప్పారు ఈ కార్యక్రమంలో భాగంగా సీతం కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ ఎం శశిభూషణ రావు, సీతం ప్రిన్సిపల్ డాక్టర్ డి వి రామమూర్తి , వైస్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి, లెఫ్టినెంట్ యమ్.వరలక్ష్మి, లెఫ్టినెంట్ ఎస్. ప్రశాంత్, సి.ఎస్.ఓ.కే. సత్యనారాయణ, యన్ సి సి క్యాడట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రాజుపేట, ధర్మాతాళ్ళగూడెం బాదితులకు నిత్యావసరాల పంపిణీ



వి.ఆర్.పురం, జూలై, 26, ప్రభాతవార్త

వరద ముంపు గ్రామాలైన రాజుపేట, ధర్మాతాళ్ళగూడెం బాదితులకు టిడిపి,జనసేన నాయకుల చేతుల మీదుగా శుక్రవారం కూరగాయలు, మంచినూనె, నిత్యావసరాల పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు, జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ లు మాట్లాడారు. వరద బాదితులు ఎవరు అధైర్య పడవద్దని,ఈ ప్రభుత్వం ప్రతీ బాధితుడిని ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్యాల చంద్రశేఖర్ రావు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రామ్మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి బాగుల అంజనరావు, కొత్తూరి శేషు,యూత్ నాయకులు ముంజపు సాయిరామ్,ముత్యాల దుర్గాప్రసాద్,మండల సహాయ కార్యదర్శి ముంజపు శ్రీరామ్, నవీన్,చక్రపాణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తగరపువలస సాయి రవీంద్ర స్కూల్‌లో ట్రాఫిక్, డ్రగ్స్‌పై అవగాహన సదస్సు




భీమునిపట్నం జూలై, 26, ప్రభాతవార్త

తగరపువలస సాయి రవీంద్ర స్కూల్ లో స్కూల్ యాజమాన్యం మైనర్ డ్రైవింగ్,యాంటీ డ్రగ్స్ పైన, ట్రాఫిక్ రూల్స్ పైన విద్యార్థులకి అవగాహన సదస్సు నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా భీమిలి ట్రాఫిక్ యస్ ఐ. సి హెచ్. చిరంజీవి రావు విచ్చేసి ట్రాఫిక్‌పై అవగాహన కలిపంచారు. స్కూల్ కరెస్పాండెంట్ బొగేల కృష్ణ ప్రిన్సిపాల్ వాండ్రసి సతీష్ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ యస్ ఐ. సి హెచ్. చిరంజీవి రావు , కరెస్పాండంట్ బొగేల కృష్ణ, ప్రిన్సిపాల్ వాండ్రసి సతీష్, ట్రాఫిక్ సిబ్బంది, టీచర్స్, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు..

## వేములవలస జగనన్న కాలనీలో అవక తవకలుపై అధికారుల బృందం విచారణ



ఆనందపురం, జూలై, 26, ప్రభాతవార్త

మండలంలోని వేములవలస పంచాయితీ పరిధిలోని భీమిలి క్రాస్ రోడ్డు వద్ద నిర్మిస్తున్న జగనన్న కాలనీలో పలు అవకతవకలు చోటు చేసుకున్నట్టు అందిన ఫిర్యాదు మేరకు శుక్రవారం అధికారులు బృందం పూర్తి స్థాయి విచారణ చేపట్టింది. సర్వే నంబరు 151-1 లో గతేడాది 95 మందికి అధికారులు జగనన్న కాలనీ పట్టాలు అందజేయగా ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. అక్కడ చనిపోయిన వారి పేరుమీద, స్థానికేతరులతో పాటు అధికారులు బినామీలతో పలు పేర్లు మీద చాలా వరకు ఇళ్ళ స్థలాలను కేటాయించుకొని అవినీతికి పాల్పడ్డారని ఇటీవల భీమిలి టీడీపీ ఇన్ చార్జి కోరాడ రాజబాబు కలెక్టర్ హరేందిర ప్రసాద్‌కు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు నేషనల్ హైవే-16 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.అఖిల, డీటీ పద్మావతితో పాటు నలుగురు ఆర్ లు, ఐదుగురు సర్వేయర్లు విచారణలో పాల్గొన్నారు.

## రహదారి భద్రత అవగాహన సదస్సు



కసింకోట జూలై, 26, ప్రభాతవార్త

మండలంలోని కన్నూరు పాలెం గ్రామంలో గల గీతా ప్రైమరీ & హైస్కూల్ లో రహదారి భద్రత అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్ మరియు వెహికల్ ఇన్స్పెక్టర్ గోపికృష్ణ పాల్గొని పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ అన్నారావు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రజలంతా భాగస్వాములు కావాలి



గాజువాక, జూలై, 26,ప్రభాతవార్త

స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రజలంతా భాగస్వాములై ఈ ఏడాది విశాఖ మొదటి ర్యాంక్ ను సాధించేలా కృషి చేయాలని జీవీఎంసీ 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం వార్డు పరిధి ఎకెసి లో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ సాంబమూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్, రమేష్, మలేరియా ఇన్స్పెక్టర్ రవి, తదితరులతో పాటు సచివాలయం శానిటేషన్ సెక్రటరీలు, వార్డు మలేరియా సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గోదావరి వరద ముంపు గ్రామాల్లో జమాల్ ఖాన్ విస్తృత పర్యటన



వి.ఆర్.పురం, జూలై, 26, ప్రభాతవార్త

వి.ఆర్.పురం మండలంలోని గోదావరి వరద ముంపు గ్రామాల్లో శుక్రవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జెకెసిటి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా ఉమ్మడివరం గ్రామంలో వరద బాధితులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎటపాక సిఐ రామారావు, వి.ఆర్.పురం ఎస్.ఐ కె.నాగరాజు, మాజీ జడ్. పి.టి.సి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, బీరకా సూర్యప్రకాష్ రావు,సవలం రాజేంద్రప్రసాద్, పాయం రామారావు, జెకెసిటి ట్రస్ట్ సభ్యులు ఎస్ కె. రియాజ్, రమణయ్య, యాకోబు, ఎస్.కె షాజహాన్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు, పారిశుద్ధ్యం పట్ల ప్రమత్తంగా ఉండాలి



ఆనందపురం, జూలై, 26, ప్రభాతవార్త

పల్లెల్లో పారిశుద్ధ్యం క్షీణించకుండా, తాగునీరు కలుషితం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని డీపీవో శ్రీనివాసరావు ఆదేశించారు. ఆయన శుక్రవారం మండలంలోని పెద్దిపాలెం పర్యటించారు. ఆయన వెంట ఎంపీడీవో ఎన్.అప్పలనాయుడు, ఈవో పీఆర్డీ కె.రామారావు ఉన్నారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



కసింకోట జూలై, 26, ప్రభాతవార్త

విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలని కెనాన్ జాన్ తెలిపారు. శుక్రవారం స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాలలో క్యాప్టెన్, వైస్ క్యాప్టెన్ నియామకం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ బత్తుల నోబెల్ కుమార్, కరస్పాండెంట్ అనురాధ, ప్రిన్సిపాల్ ల్ మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## పెదవలస వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన అధికారులు

తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి : వ్యవసాయ శాస్త్రవేత్తలు




గూడెం కొత్తవీధి, జూలై, 26, ప్రభాతవార్త

వ్యవసాయ పంట పొలాలను నాశనం చేసే తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు చింతపల్లి ఆర్ఏఆర్ఎస్ వ్యవసాయ శాస్త్రవేత్తలు బయ్యపురెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త పి బాల హస్సైన్ రెడ్డి సీనియర్ శాస్త్రవేత్త లు అన్నారు. శుక్రవారం పెదవలస,లక్కవరం, గొందిపాకలు, కుంకంపూడి, పేట, సంకాడ, పంచాయితీ పరిధిలో వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి పంటల యొక్క నాణ్యతను పరిశీలించారు.

## తాసిల్దార్ శ్రీకాంత్‌కు ఆత్మీయ వీడ్కోలు



నక్కపల్లి, జూలై, 26, ప్రభాతవార్త

స్థానిక తహశీల్దార్ శ్రీకాంత్ సేవలు ఎనలేనివని ఇటీవల నిర్వహించిన ఎన్నికలలో ఆయన పాత్ర శ్లాఘనీయమైనదని మండల అభివృద్ధి అధికారి వి.శ్రీనివాసరావు అన్నారు. ఇన్ ఛార్జ్ తహశీల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని ఆయనను అభినందించారు.ఇటీవల నిర్వహించిన తహశీల్దార్ ల బదిలీలలో ఆయన శ్రీకాకుళం జిల్లా కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఎంఆఇ. కె.సరోజ్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి.టి. వైనలు, ఆర్.ఐ కన్నబాబు తదితరులు ఆయన సేవలను ప్రశంసించారు. సర్వేర్ మూర్తి, ఆర్ ఐ కన్నబాబు, వి.ఆర్.వోలు, వి.ఆర్.ఏ లు తదితరులు పాల్గొన్నారు.


## శాకాంబరీగా అమ్మవారి అలంకరణ



నక్కపల్లి, జూలై, 26, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక దుర్గావాని పీఠంలో అమ్మవారిని శాకాంబరీదేవిగా అలంకరించారు. పలు రకాల కూరగాయలు, ఆకుకూరలతో అమ్మవారి పీఠాన్ని అలంకరించారు. ముందుగా అమ్మ వారికి పంచామృతాభిషేకం, అనంతరం శ్రీసూక్తం, లలితా సహస్రనామం, కనకధారాస్తవం, మహాలక్ష్మి అష్టకం, ఖడ్గమాలా స్తోత్రం, దుర్గా అష్టోత్తరం, దుర్గా సూక్తం వంటి పూజలను గురుభవాని రాంబాబు చేశారు. ఆషాఢమాసం శుక్రవారం కావడంతో అమ్మవారి పీఠాన్ని కూరగాయలతో అలంకరించారు.

## నేషనల్ ఉషు టోర్నమెంటుకు ఇద్దరు బాక్సర్లు



నర్సీపట్నం జూలై, 26, ప్రభాతవార్త

నేషనల్ స్థాయి ఉషు టోర్నమెంట్ కు నర్సీపట్నంకు చెందిన ఇద్దరు బాక్సర్లు ఎంపికయ్యారు. గత నెల ఉషు అసోసియేషన్ నిర్వహించిన 10వ రాష్ట్ర స్థాయి జూనియర్ యూత్ ఉషు చాంపియన్షిప్ టోర్నమెంట్ నింజాస్ అకాడమీ క్రీడాకారులు విత్తనాల లోకేష్ 60కేజీలు(18), రౌతు నాగ లక్ష్మి 56 కేజీలు(18)లో బంగారు పతకాలు సాధించారు. దీంతో వీరు ఈ నెల 27 నుండి కోయంబత్తూరులో నేషనల్ స్థాయి ఉషు పోటీల్లో పాల్గొననున్నారని సీనియర్ కోచ్ యర్రా శేఖర్, ఎన్ఐఎస్ ఉషు కోచ్ ప్రియాంక తెలిపారు. నేషనల్స్ లో వీరు మంచి మెడల్స్ సాధించాలని అకాడమీ డైరెక్టర్లు అభినందించారు.

## నామినేటె పోస్టులో మహిళలకు అవకాశం కల్పించండి!

విశాఖ విశాఖ ఎంపీ కోరిన పైడి పుణ్యవతి



మాధవధార, జూలై, 26, ప్రభాతవార్త

నామినేటెడ్ పోస్టులు భర్తీలో తెలుగు మహిళలకు అవకాశం ఇవ్వాలని 50 వార్డ్ మహిళా అధ్యక్షురాలు పైడి పుణ్యవతి విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ ని కోరారు. వైసిపి ప్రభుత్వంతో ఎన్నో ఒడిదొడ్లు ఎదుర్కొని కూటమి అభ్యర్థి విష్ణు కుమార్ రాజును, ఎంపీ శ్రీ భరత్ విజయంలో శక్తివంతం లేకుండా కృషి చేశామని, నామినేటెడ్ పోస్టులు భర్తీలో తనకు అవకాశం ఇవ్వాలని, తెలుగుదేశం పార్టీ పుట్టిన గాన్నించి తన కుటుంబము సేవకులుగానే ఉన్నామని, తమకు అవకాశం ఇస్తే పార్టీకి విధేయులుగా ఉంటామని తెలిపారు. కష్టపడే వారికి తప్పకుండా అవకాశం ఇస్తావని భరత్ హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

## 69వ వార్డులో కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు



గాజువాక, జూలై, 26,ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి 55వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాకి గోవిందరెడ్డి యువసేన (కె జి ఆర్ )ఆధ్వర్యంలో శుక్రవారం వార్డ్ లో పలు చోట్ల లో నిర్వహించిన వేడుకల్లో వార్డ్ ప్రజలు,నాయకులు,స్నేహితులు,కుటుంబ సభ్యులు సమక్షంలో భారీ కేక్ ను కట్ చేసి గోవిందరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. తుంగలం,కాపు తుంగలం, చుక్కాని పాలెం,నాతయ్యపాలెం హరిజన జగ్గయ్య పాలెంలోగల అన్ని ప్రాథమిక పాఠశాలలో,అంగన్వాడీ కేంద్రాల్లో గల పిల్లలకు పుస్తకాలు, పలకలు,వాటర్ బాటిల్స్,పల్లాలు,గ్లాసులు, స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు,కె జి ఆర్ యువసేన తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన " గొల్ల బాబురావు"



నక్కపల్లి, జూలై, 26, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాజధాని ఢిల్లీలో జరిగిన ధర్నా సందర్భంగా మర్యాదపూర్వకంగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డితో పలు విషయాలు మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి రాజ్యసభలో ప్రస్తావించే పలు అంశాలపై ఆయన వద్ద ప్రస్తావించారు.

## వైసీపీ తరపున దర్శిని కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేసిన డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ..



ఎలమంచిలి,జూలై, 26, ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలో శుక్రవారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఇటీవల రాంబిల్లి మండలం కొప్పుగుండపాలెంలో హత్యకు గురైన బాలిక కుటుంబానికి వైసీపీ తరపున ఐదు లక్షల మంజూరు చేసిందని ఇవి బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు ఈ సందర్భంగా డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని రాంబిల్లి మండలం కొప్పు గుండు పాలెం లో మైనర్ బాలిక హత్యకు స్పందిస్తూ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ జగన్మోహన్ రెడ్డి అందించిన ఐదు లక్షల చెక్కును బాధితురాలు కుటుంబానికి అందజేశారు హత్యకు గురైన దర్శిని గత కొంతకాలంగా ప్రేమిస్తానంటూ వేధిస్తున్న తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేసిన పోలీసులు పట్టించుకోకపోవడం విమర్శించారు బెయిల్ పై వచ్చిన నిందితుడి పై పోలీసుల నిఘా ఏర్పాటు చేయకపోవడం వల్ల ఈ సంఘటన జరిగిందని దర్శి కుటుంబ సభ్యులను పరామర్శించిన కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేయలేదని వారికి కనీసం అండగా కూడా నిలవలేదని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, బద్ధపు ఎర్రయ్య దొర, జడ్పిటిసి నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు సంతోష్, కిషోర్, వైసిపి నాయకులు కొల్లి త్రినాథ్ దూది నరసింహమూర్తి డాక్టర్ త్రినాథ్ ,శేఖర్ ,గోపి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## ఎర్రగా మారిన ఊటనీరు - తప్పక తాగాలి ఆ నీరు

కాలుష్య నీటితో అనారోగ్య సమస్యలు - అయినా పట్టించుకోరెవ్వరు



గూడెం కొత్తవీధి, జూలై, 26, ప్రభాతవార్త

మండలంలో జర్రిల పంచాయితీ కొండకించంగి పాత వీధి గ్రామంలో తాగునీటి కష్టాలు తప్పడం లేదు. వర్షాల కారణంగా ఊటనీరు ఎర్రగా దర్శనమిస్తున్నప్పటికీ ఆ నీరే తాగాల్సిన దుస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బురద మయంగా మారిన నీరును తాగి అనారోగ్యం బారిన పడుతున్నామని నీటి సమస్య గురించి అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన స్పందించే నాధుడు కరువయ్యాడని వాపోయారు. తమ నీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని స్పందించి పరిష్కరించాలని గ్రామస్తులు జి రాము, నాగేశ్వరరావు, కృష్ణ బాబు, జోగేశ్వరరావు, సత్తిబాబు, జమ్మయ్య, వరలక్ష్మి, బాలమ్మ, చిన్నమ్మి, నందిని, చిలకమ్మా, నీలమ్మ, శ్రీదేవి, వేడుకుంటున్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి



గాజువాక, జూలై, 26,ప్రభాతవార్త

జీవీఎంసీ 62వ వార్డు అధ్యక్షులు మజ్జి మాలినాయుడు జన్మదినం సందర్భంగా త్రినాథపురంలో గల మహా విశాఖ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రధానోపద్యారాలు రమణికుమారి అద్వర్యంలో మొక్కలు నాటి, పాఠశాలలో గల పిల్లలకు మొక్కలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా వార్డ్ టీడీపీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశాఖ బీజేపీ ప్రధాన కార్యదర్శి పొలిమేర శ్రీనివాస్, వార్డు తెలుగుదేశం నాయకులు దోప్ప సన్యాసిరావు,వార్డు ప్రచార కార్యదర్శి దుర్గారావు, సత్యనారాయణ(అప్పన్న ), శ్రీధర్, సూరిబాబు, అప్పలరెడ్డి,కోటేశ్వరరావు,లక్ష్మి, లత మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తాత్కాలిక ఆధార్ నమోదు గడువు ఆగస్టు 10 వరకు పెంచాలి



వైసిపి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్

గూడెం కొత్తవీధి, జూలై, 26, ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి కావటంతో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని పాడేరు ఐటీడీఏ పరిధిలో జులై 23 నుంచి జులై 28 వరకు ఐదు రోజులు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఆధార్ నమోదు సేవలు అందిస్తున్నారని వైసీపీ అల్లూరి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్ అన్నారు. వర్షాలు కారణంగా ఆధార్ అప్డేట్ సక్రమంగా జరగటం లేదు కావున ప్రభుత్వం స్పందించి ప్రజలందరూ ఆధార్ అప్డేట్ నమోదు చేసుకోవడానికి తాత్కాలిక ఆధార్ నమోదు గడువును పెంచాలని ఆయన ఉన్నత అధికారులను కోరారు. తాత్కాలిక ఆధార్ నమోదు కేంద్రాలను ఆగస్టు 10వ తేదీ వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.

## కష్టపడ్డాడు.. పార్టీలో భవిష్యత్తు ఉంటాది- "కోన తాతారావు



నక్కపల్లి, జూలై, 26, ప్రభాతవార్త

పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీ కోసం కష్టపడిన వ్యక్తుల్లో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు ఒకరని ఆయనకు మంచి భవిష్యత్తు ఉంటుందని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు పిఎసి సభ్యులు కోన తాతారావు అన్నారు మంగళగిరి నుంచి విశాఖపట్నం రోడ్డుమార్గంలో వెళుతూ ఇస్రాయవరం మండలం గోకుల పాడు వద్ద కొద్ది సమయం ఆగి పార్టీ కార్యకర్తలతో ముచ్చటించారు తాతారావు ని కలిసిన వారిలో అనకాపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి కురుందాసు అప్పలరాజు, ఉపమాక పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్, ఎలమంచిలి చంద్రావు, అచ్చారావు, సాయి, నాగరాజు, రాము, చిన్నా, తదితర నాయకులు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న తాసిల్దార్‌ను సత్కరించిన కూటమినేతలు...



ఎలమంచిలి,జూలై, 26, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలలో భాగంగా రాంబిల్లి మండలం తాసిల్దార్ గా ఎన్నికల విధులను నిర్వర్తించడానికి వచ్చిన మండల తాసిల్దార్ బి అప్పలస్వామిని రాంబిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వసంతవాడ దినుబాబు జనసేన పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్నదొరఆధ్వర్యంలో కూటమినేతల ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి లాలం తాతబాబు, సీనియర్ నాయకులు రఘురాజు, మాజీ ఎంపీటీసీ కర్రీ సింహగిరి ప్రసాద్, దేవుడు, ఎర్రయ్య, బిజెపి అప్పలరాజు, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

## బొడ్డగండి పంచాయతి పరిధిలో అక్రమాలపై కలెక్టర్ దినేష్ కుమార్‌కు సమస్యలపై వినతి



మోతూగూడెం, జూలై, 26, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా బొడ్డగండి -2 (డొంకరాయి ) ఎంపీటీసీ కరకా వెంకటరమణ వరద పరివేక్షణ లో ఉన్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను చింతూరు ఐటిడిఎ పిఓ బంగ్లాలో మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిసారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా పని చేసిన దినేష్ కుమార్ మరల అల్లూరి జిల్లాకి కలెక్టర్ గా రావడం చాలా సంతోషకరమైన విషయమని కొనియాడి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సంధర్భంగా రమణ బొడ్డగండి గ్రామ పంచాయతీ పరిధిలో వెలుగు డిపార్ట్మెంట్ లో ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో నడిచే "ఉన్నతి" పధకం లో జరిగిన అవకతవకలు పై విచారణ చేయాలన్నారు. ఇంకా పలు సమస్యలు పై కలెక్టర్ వినతి పత్రాలు అందజేశారు ఈ సమస్యలాంటిని విన్న కలెక్టర్ సానుకలంగా స్పందించి, సంబంధిత అధికారి అయిన రంపచోడవరం ఐటిడిఏ పిఓ వారికీ వెంటనే తగుచర్యలు నిమిత్తం కలెక్టర్ రిఫర్ చెయ్యడం జరిగిందని కరక వెంకటరమణ తెలిపారు.

## నేడు గాజువాక ప్రభుత్వ స్టీల్ సిటీ ఐటీఐలో కౌన్సెలింగ్




గాజువాక, జూలై, 26,ప్రభాతవార్త

గాజువాక ప్రభుత్వ స్టీల్ సిటీ ఐటీఐలో మిగుల సీట్ల భర్తీకి ఈనెల 24లోపు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి 27వ తేదీశనివారం కౌన్సెలింగ్ ఉంటుందని ఐటీఐ ప్రిన్సిపల్ కె.ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. అభ్యర్థులు ఉదయం 9.30 గంటలకు ఐటీఐకు రావాలని, స్టీల్ ప్లాంట్ భూ నిర్వాసితులు తప్పనిసరిగా ఆర్ కార్డులు తీసుకురావాలి సూచించారు. విద్యార్థులకు ప్రత్యేకంగా సమాచారం పంపబడదని నేరుగా కౌన్సెలింగ్కు హాజరుకావాలని సూచించారు.

## పప్పుశెట్టిపాలెంలో గ్రామసభ.. సమావేశంలో అంశాలపై చర్చ..

2021-24 వరకు ఖర్చు చేసిన నిధులపై ఆరా - భూ హక్కు పత్రాలు మంజూరు పై ఫిర్యాదులు




గొలుగొండ జూలై, 26, ప్రభాతవార్త

పంచాయితీ ద్వారా నిర్వహించిన పనులు వాటికి ఖర్చు చేసిన నిధులు పై వివరాలు సేకరణ.రెవెన్యూ పరిధిలో ఇచ్చిన పట్టాలపై పలు ఫిర్యాదులు పై గ్రామసభలో వాడి వేడిగా చర్చ జరిగింది. సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామసభలో పంచాయతీ జమా ఖర్చులు, పట్టాల మంజూరు అంశాలపై వాడి వేడిగా చర్చ జరిగింది. సిబ్బంది పనితీరుపై గ్రామసభలో అసంతృప్తి ఏ రోజు ఎక్కడెక్కడ పని చేస్తున్నారు. అందించిన సేవలపై సిబ్బందిని నిలదీశారు. అనంతరం 2021 - 22 ఆర్థిక సంవత్సరం నుండి 23- 24 ఆర్థిక సంవత్సరం వరకు జనరల్ ఫండ్, 15 ఫైనాన్స్ నిధులు ఖర్చు నిధులు ఖర్చులు వివరాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రఘురాం, సచివాలయ కార్యదర్శి శ్యాంకుమారి, వీఆర్వో అప్పారావు, సర్వే ప్రభాకర్, సభ్యత్వం వార్డు మెంబర్లు మాజీ సర్పంచ్ బెల్లపు కొండలరావు, గొడ్డెటి రాజుబాబు,గ్రామ పెద్దలు వెంకటరమణ, గుడాల రాధకృష్ణ,రాయపురెడ్డి రామకృష్ణ, రాయపురెడ్డి నాని బాబులు, పొట్ల శ్రీను,పంచాయితీ మూడో వార్డు మెంబర్ లంక రమణ, కుంచా లక్ష్మి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## తగరపువలసలో హనుమాన్ జిమ్ ప్రారంభోత్సవం





భీమునిపట్నం జూలై, 26, ప్రభాతవార్త

తగరపువలస జీవీఎంసీ 1వ వార్డు యూత్ ప్రెసిడెంట్ గరే సదానంద ఆధ్వర్యంలో శుక్రవారం హనుమాన్ జిమ్ ప్రారంభోత్సవం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గంట రవితేజ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గరే సదానంద మాట్లాడారు. జీవీఎంసీ 1వ వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, కాళ్ల నగేష్, గరే చంద్రమౌళి, జనసేన పార్టీ జీవీఎంసీ 1వ వార్డు అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి, గొలగాని నరేంద్ర, గాడు అప్పలనాయుడు, పిట్ట సురేష్, మరియు సదానంద యూత్ మొదలగున వారు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారానే - రైతుల అభివృద్ధి




రంపచోడవరం, జూలై, 26, ప్రభాతవార్త

.. రైతుల ఉత్పత్తిదారుల సంఘాల ద్వారానే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని హైపర్ ఇంటర్నేషనల్ సంస్థ ఉభయ రాష్ట్రాల అధినేత డాక్టర్ బెన్నీ అన్నారు. శుక్రవారం నాడు పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో నవజీవన్ ఆర్గనైజేషన్ ఏర్పాటుచేసిన రైతు ఉత్పత్తి దారుల సంఘాల అభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ చిట్టిబాబు, అగ్రికల్చర్ ఏడిఏ చౌదరి మాట్లాడారు. కార్యక్రమంలో నవజీవన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కే సహాదేవయ్య, ఆర్గనైజేషన్ సలహాదారులు నీలయ్య, పశువర్ధక శాఖ డాక్టర్ రిక్కీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈశ్వరి, కెవికె సైంటిస్ట్ ఆదర్శ, నవజీవన సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ టి జోసఫ్, సిబ్బంది నాగేశ్వరరావు, బాబురావు, సత్తిబాబు, సాయి వెంకట్, అమలేశ్వరి, అభినయ్, నాగేశ్వరరావు, మౌనిక, ఐదు మండలాల రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఏనుగు రాయి సర్పంచ్ సిరగం.నరసింగరావు

సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం



ముంచంగిపుట్టు, జూలై, 26, ప్రభాతవార్త

ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో సచివాలయ సిబ్బంది అంతా ఆయా గ్రామాల్లో ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఏనుగురాయి పంచాయితీ సర్పంచ్ సిరగం. నర్సింగరావు సూచించారు. శుక్రవారం ఏనుగురాయి పంచాయతీ కార్యాలయంలో ఆయా పంచాయతీల్లో గల సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. గృహాలు, పంట నష్టం, వంటి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ఉన్నతాధికారులకు నివేదించాలని ఆయన సూచించారు.

## పాఠశాలను సందర్శించిన డీఈవో



కసింకోట జూలై, 26, ప్రభాతవార్త

శిక్ష సప్తాహ వార్షికోత్సవంలో భాగంగా అనకాపల్లి డిఈఓ కె వెంకట లక్ష్మమ్మ జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని డిజిటల్ మరియు స్కిల్ ను పరిశీలించుటకు తరగతి గదిలోని ఐ ఎఫ్ పి బోర్డులను ఉపయోగించి జరుగుతున్న పాఠాలను సైన్స్ ల్యాబ్ లో పరికరాల ప్రదర్శనను మరియు ఒకేషనల్ ట్రేడ్లలో భాగంగా కాప్రాల్ మరియు డ్రెస్ మేకింగ్ ఎలక్ట్రానిక్స్ పరికరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల కిట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కసింకోట ఎంఈఓ 2 కేఎస్ఎన్ మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఎంఎస్ స్వర్ణకుమారి, డీఎస్ఓ కాళిదాసు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నక్కపల్లిలో కార్గిల్ విజయ్ దివాస్ ర్యాలీ..

విశ్రాంతి సైనికులకు సత్కారం..





నక్కపల్లి, జూలై, 26, ప్రభాతవార్త

బిజెపి కేంద్ర రాష్ట్ర కమిటీ ల పిలుపుమేరకు బిజెపితోపాటు కూటమి నాయకులు"కార్గిల్ విజయ్ దివస్ " ర్యాలీ ని నక్కపల్లి పట్టణంలో శుక్రవారం నిర్వహించారు. ముందుగా కార్గిల్ యుద్ధంలో విజయం సాధించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా , అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ ఆధ్వర్యంలో యుద్ధంలో అమరులైన జవాన్లకు నివాళులు అర్పిస్తూ పలువురు విశ్రాంతి సైనికులను ఘనంగా సత్కరించారు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "కార్గిల్ విజయ్ ర్యాలీ ప్రారంభమవుగా నక్కపల్లి జాతి రహదారి మీదుగా కొనసాగింది. స్థానిక కూటమి నాయకులు, కాలేజీ విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోసూరు శీను, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిరాజు, తోపాటు నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు కార్గిల్లో భారత సైనికులు చూపించిన చొరవ ఎన్నటికి మరుగు లేమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, భారతీయ జనతా పార్టీ టీడీపీ, జనసేన నాయకులు కూటమి నాయకులు , జోగినాయుడు మాస్టర్, వేముల వెంకటరమణ, కోసూరు నానిబాబు, దేవరపు లోవరాజు, సేనాపతి సూర్యారావు, నున్న నూకేష్, గణపతి, రాము,బంగారి శివ, కర్రివాసు, శివకృష్ణ, రవి, మాజీ సైనికులు నాయుడు, బోందలపు అప్పారావు, కోరుకోండి రమణ, వెంకటేష్ పాల్గొన్నారు.

## నందిగామలో వైద్య శిబిరం....




ఎటపాక, జూలై, 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని నందిగామ గ్రామంలో శుక్రవారం వరదలు సీజనల్ వ్యాధుల దృశ్య డి యం అండ్ యాచ్ ఓ జమల్ భాషా ఆద్వర్యం లో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.రోగులకు రక్త నమూనాలు సేకరించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని, ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమం లో చింతూరు ADMHO పుల్లయ్య గౌరీ దేవి పేట డాక్టర్ దేవి నాగ్ జడ్డంగి డాక్టర్ నాగార్జునయాచ్.వి.సత్య వాణి 104 శ్రీనివాస్ ,పైలట్ కనకరాజు, ఏ . యన్.యం.చిన్ని ,ఆశలు కామేశ్వరి సుజాత తదితరులు ఉన్నారు.


## 29న పైడిపుట్ట గ్రామంలో జాతీయ అల్లూరి సంఘం ఆత్మీయ సదస్సు

రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవికి అభినందన సత్కారం

అడ్డతీగల, జూలై, 26, ప్రభాతవార్త

జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం రంపచోడవరం డివిజన్ శాఖ ఆత్మీయ సదస్సు, రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన మిరియాల శిరీషాదేవికి అభినందన సత్కారం ఈనెల 29వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు అడ్డతీగల మండలం పైడిపుట్ట గ్రామంలో అల్లూరి సీతారామరాజు రచ్చబండ వద్ద జరుగుతుందని రంపచోడవరం డివిజన్ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్యక్షులు చోడిశెట్టి సుబ్బారావు, జాతీయ సంఘం కార్యదర్శి రామన శ్రీనివాసరావు తెలియజేశారు. సభకు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథులుగా రంపచోడవరం మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి, చిన్నం బాబు రమేష్ పాల్గొంటారని ప్రజలంతా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## నర్సీపట్నంలో కార్గిల్ విజయోత్సవ ర్యాలీ




నర్సీపట్నం జూలై, 26, ప్రభాతవార్త

నర్సీపట్నంలో శుక్రవారం ఉదయం విజయ్ దివాస్ పురస్కరించుకుని కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ శ్రీకన్య జంక్షన్ నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు జరిగింది. ఈ ర్యాలీలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ కో కన్వీనర్ వెలగా జగన్నాథ్ మాట్లాడుతూ పాకిస్తాన్ మీద భారత్ కార్గిల్ యుద్ధం గెలిచి నేటికీ 25 సంవత్సరాలు పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## గోదారమ్మా దోబూచులాట..భయాందోళన లో ప్రజలు.

పలు రహదారులు జలదిగ్బంధం - లినిత్యవసర సరుకులు కోసం ప్రజలు ఇబ్బంది.



ఎటపాక, జూలై, 26, ప్రభాతవార్త

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉగ్రరూపం దాల్చిడం తో పలు జాతీయ ప్రధాన రహదారులు జలదిగ్బంధ అయ్యాయి.దీంతో పలు గ్రామాలకు మండలాలకు సంబంధాలు తెగిపోయి రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. వాహనదారులు ,ప్రయాణికులు ,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల చుట్టు గోదావరి వరద నీరు చేరడం తో గ్రామస్తులు నిత్యసర సరుకులు కోసం ఇతరత్ర పనులు కు వెళ్ళడానికి అవకాశం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అధికారులు స్పందించి లోతట్టు ప్రాంతాల ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలి అని మండల వాసులు కోరుతున్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## నామినేటెడ్ పదవి గొంపకు దక్కే ఛాన్స్?



శృంగవరపుకోట, జూలై 26 ప్రభాతవార్త : త్వరలో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని కూటమి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో ఆ పదవులు ఎవరికి దక్కుతుందోనని ఆశావహులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి గొంపకృష్ణ వైపే అందరి చూపు పడింది. గొంపకృష్ణకు నామినేటెడ్ పదవికి అర్హుడని నియోజకవర్గంలో అప్పుడే చర్చ మొదలైంది. జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గంలో టీడీపీ పార్టీ నుంచి గొంపకృష్ణకు టిక్కెట్ దక్కలేని విషయం అందరికీ తెలిసిందే. ఇక ప్రస్తుతం నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో మరి గొంపకృష్ణకు నామినేటెడ్ పదవి దక్కే చాన్స్ ఉందని నియోజకవర్గంలో ప్రస్తుతం చర్చ జరుగుతోంది.

## అక్రమంగా కలప రవాణా



దత్తిరాజేరు, జూలై 26 ప్రభాతవార్త : మండలంలో టేకు కర్రలు అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఎక్కడిబడితే అక్కడే పోగుపోగులా దర్శనమిస్తున్నాయి. వ్యాపారస్తులు అధికారులకు జేబు నింపుతూ ఇష్టాను సారంగా అధికరేట్లుకు అమ్ముతున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో వంద కర్రలకు అనుమతులు తీసుకుని 200 కర్రలు వరకు నరికేస్తున్నారు. ఎవరైనా అడగితే తహశీల్దార్ కార్యాలయం నుంచే అనుమతి తెచ్చుకున్నామని కాగితాన్ని చూపుతున్నారు. సర్వే నెంబర్ మీద అనుమతి తీసుకని వేరే భూమి మీద కర్రలు కొడు తున్నారన్నారు. ఎన్ని కర్రలు కొట్టినా అదే కాగితం చూపిస్తున్నారు. దత్తి, టి.బూర్జవలస, చినకా దలలో ఎక్కువగా టేకు కర్రలు రాత్రి సమయంలోనే లారీలతో తరలిస్తున్నట్లు ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అదికారులు స్పందించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## వరుస క్రమంలో వరినాట్లుతో అధిక దిగుబడులు



పాచిపెంట, జూలై 26 ప్రభాతవార్త : వరినాట్లను సాంప్రదాయ పద్ధతిలో కాకుండా వరుసులలో నాటుకుంటే గాలి వెలుతురు బాగా సోకి తెగుళ్ళ ఉధృతి తగ్గడమే కాకుండా అంతర కృషికి కూడా వీలుగా ఉంటుందని ప్రతి ఐదు మీటర దూరం తరువాత 30 సెంటీమీటర్ల ఒక కాలిబాట విడిచి పెట్టాలని వ్యవసాయాధికారి కె. తిరుపతిరావు అన్నారు. మండలంలో గురివినాయుడుపేట గ్రామంలో వరి నాట్లను పరిశీలిస్తూ వరి నాటేటప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గణేష్, రైతులు పాల్గొన్నారు.

## మురికి కూపంగా వైటిసి గర్భిణీల వసతి గృహం



సాలూరు, జూలై 27 ప్రభాతవార్త : సాలూరు పట్టణం కూతవేటు ఊరం గుమడాం రహాదారి పక్కన ఉన్న వైటిసి వసతి గృహంలో గిరిజన హిల్ టాప్ ఏరియా గ్రామాల నుంచి వచ్చిన గర్భిణీ మహిళలకు సౌకర్యాలు లేక అవస్థలు పడు తున్నారని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.అప్పారావు ఆవేదన చెందారు. శుక్రవారం ఉదయం వైటిసి గృహాన్ని తన బృందంతో సందర్శిం చిన అనంతరం అప్పారావు మాట్లాడుతూ వసతి గృహం మురికి కూపంగా తలపిస్తుందని, బాత్రూంలు మురికి పట్టి కంపుకొడుతున్నాయని అలాగే గర్భిణీలకు ఇచ్చే పౌష్టికాహారం మెనూ సక్రమంగా లేదని, కనీసం మంచినీళ్ళు కూడా తాగేందుకు లేవన్నారు. వెంటనే ఐటిడిఎ ఉన్నతారులు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మర్రి శ్రీనివాసరావు, సుందరరావు, జానకీరావు పాల్గొన్నారు.

## ఘనంగా కార్గిల్ విజయ్‌దివాస్



పార్వతీపురం, జూలై 26 ప్రభాతవార్త : దేశరక్షణకు ప్రాణలర్పించిన వీర సైనికుల త్యాగాలు మరువలేనివాని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. భారతీయ యువమోర్చ, మాజీ సైనికుల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన విజయదివాస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. యుద్దంలో మరణించిన సైనికుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వారకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1999 జూలై 26వ తేదీన కార్గిల్ యుద్దంలో మన సైన్యం సాధించిన విజయానికి గుర్తుగా విజయ్‌దివాస్ జరుపుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ యువమోర్చ ప్రతినిదులు, మాజీ సైనికులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కలువలు శుభ్రంగా ఉంచాలి : కమిషనర్ రామలక్ష్మి



బొబ్బిలి, జూలై 26 ప్రభాతవార్త : కాలువలు శుభ్రంగా ఉంచిననాడే ఆరోగ్యంగా ఉండగలమని మున్సిపల్ కమీషనర్ ఎల్ రామ లక్ష్మి అన్నారు.శుక్రవారం స్థానిక క్షేత్రస్థాయిలో పరిశీలనలో బాగంగా ఇన్‌చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు,వార్డు శానిటేషన్, ఎన్విరాలమెంటల్ సెక్రటీలతో పూల్‌బాగ్ సచివాయ పరిదిలో యాతవీది, మహారాణి పేట, అప్పయ్య పుట, ఏరియాలో పర్యాటించారు.యాతవీధిలో కాలువలు పరిశీలించి డ్రైన్‌అవుట్లెను పరిశీలించి శుభ్రంగా ఉంచాలన్నారు. పిచ్చిమొక్కలు తొలగించాలని అన్నారు. వర్షాలు పడుతున్నం దున ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని డ్రైయిన్ల్ ఎప్పిటికప్పుడు శుభ్రంచేయక పోతే అనారోగ్యం వస్తుందని హెచ్చరించారు.రోడ్లుపై కొబ్బరిబొండాలు ఖాళీగా ఉన్నవి ఉంచారని వీరిపై చర్యలు తీసుకొవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో లోపాలు జరిగితే చర్యలు తప్పదు



రామభద్రపురం, జూలై 26 ప్రభాతవార్త : మండలంలోని ఉపాధి పనులు తీరుపై లోపాలు జరిగితే చర్యలు తీసుకుంటామని ఉపాధి పథకం ఎపిడిలు శారదదేవి, జనార్థన్లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఉపాధి పథకం సామాజిక ప్రజావేదిక కార్యక్రమం శుక్రవారం అధికారులు నిర్వహించారు. ఉపాధి పనుల్లో ఫీల్ట్ అసిస్టెంట్‌లు, ఉపాధి పనుల్లో పక్కదోవ పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మస్తర్లో లోపాలు, మొక్కలు సంరక్షణ లేక చనిపోవడం వలంటీర్లకు ఉపాధి పనులలో మస్తర్లు వేయడం, చెరువు పనుల్లో కొలతల్లో లోపాలు జరిగినట్లు సామాజిక బృందం ధృవీకరించి నివేదిక ప్రభుత్వానికి నివేదిస్తామని ఎపిడిలు తెలిపారు. ఈ సమావేవంలో ఎస్ఆర్పీ మన్మధరావు, వెంకటరమణ, ఎంపిడిఒ ఈశ్వరమ్మ, ఉపాధి ఏపివో త్రినాధరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకులతో మాజీ మంత్రి బొత్స సమావేశం



గరివిడి, జూలై 26 ప్రభాతవార్త : మాజీ మంత్రి వైకాపా సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ శుక్రవారం స్థానిక తన క్యాంపు కార్యాలయంలో చీపురుపల్లి నియోజకవర్గ నాయకులతో సమావేశమ య్యారు. స్థానిక రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు, నాయకులు యోగ క్షేమ సమాచారాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, కరచనాలతో ఆత్మీయతను పంచుకున్నారు. సమావేశంఒ మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్, నియోజకవర్గ నాయకులు కోర్ల విశ్వేశ్వరరావు, వాకాడ శ్రీను, ఇప్పిలి అనంత్, మీసాల విశ్వేశ్వరావు, కొణిశి కృష్ణంనాయుడు, సిరివూరి రమణమూర్తిరాజు, తాడ్డే వేణుగోపాల్‌నాయుడు, తాళ్లపూడి గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఎఫ్‌సి గోదాములను వినియోగంలోకి తేవాలి



విజయనగరం, జూలై 26 ప్రభాతవార్త ప్రతినిధి : రెండు వారాల్లో ఎంపిఎఫ్‌సి గొడౌన్‌లను వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అంబేద్కర్ ఆదేశించారు. జిల్లాస్థాయి ఇంప్లిమెంటేషన్ కమిటీ (డిఎల్‌ఐసి) సమావేశం శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో జరిగింది. వ్యవసాయ మౌళిక వసతులు కల్పన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఎంపిఎఫ్‌సి గోదాముల పరిస్థితి పెండింగ్ బిల్లులపై ఈ సమావేశంలో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో మొత్తం 44 ఎంపిఎఫ్‌సి గోదాముల నిర్మాణాన్ని చేపట్టగా, వీటిలో ఇప్పటి వరకు 23 భవనాలు నిర్మాణాన్ని పూర్తి చేశామని, జిల్లా ఇన్‌చార్జి సహకార అధికారి ఎస్.రామ్మూర్తి తెలిపారు. కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ ఇప్పటికే నిర్మాణం పూర్తయిన 23 భవనాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా వెంటనే వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని జాయంట్ కలెక్టర్ కె.కార్తీక్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ జెడి వి.టిరామారావు, ఉద్యానవనశాఖ డిడి జమదగ్ని, నాబార్డు డిడిఎం నాగార్జున, డిసిసిబి సీఈఒ ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయితీలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

### - దగ్గరుండి పర్యవేక్షిస్తున్న కమీషనర్ బాలాజీ ప్రసాద్



నెల్లిమర్ల,జూలై 26 ప్రభాతవార్త : నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలో పారిశుద్య కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయి. సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నగర పంచాయితీలోని అన్ని వార్డుల్లోనూ కాల్వల్లో పూడిక తీత పనులను కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ దగ్గరుండి చేయిస్తు న్నారు. శుక్రవారం కీర్తి వీధి, చందక వీధి ప్రాంతాల్లో కమీషనర్ పర్యటించి కాల్వలపై ఉన్న సిమ్మెంటు పలకలను తీసివేయాలని దుకాణదారులకు స్పష్టం చేశారు. చెత్తను రోడ్లపై పారేయకుండా పారిశుద్య వాహనాల సిబ్బందికి అందజేయాలని స్థానికులకు ఆయన సూచించారు. మొయిద జంక్షన్, శెగిడిపేట ప్రాంతాల్లో కాల్వలపై పలకలను తీయించి పూడికతీత పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారుస్తులు, దుకాణదారులు సహకరించాలని కమీషనర్ బాలాజీ ప్రసాద్ సూచించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇనస్పెక్టర్ ఉమాభాస్కర్, శానిటరీ కార్యదర్శులు, ఎమినిటీస్, ప్లానింగ్ కార్యదర్శులు, నగర పంచాయితీ పారిశుద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి



పాచిపెంట, జూలై 26 ప్రభాతవార్త : అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి శివ ప్రసాద్ ప్రజలకు సూచించారు. మన పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మండలంలోని శుక్రవారం పి.కోనవలస సచివాలయం పరిధిలో పద్మాపురం సచివాలయం పరిధిలో పారిశుద్ధ్య వారోత్సవాలు భాగంగా పై గ్రామాల్లో పారిశుద్ధ్యం కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పి.కోనవలస గ్రామంలో కిరాణా దుకాణంలో ఖాళీగా ఉన్న డ్రింకు సీసాలను పరిశీలించి సీసాలలో అడుగున డ్రింకు ఉంచచరాదని దుకాణ యజమానికి ఆయన సూచించారు. అఆగే ఉంచడం వల్ల దోమలు చేరి పలు వ్యాధులు ప్రబలుతాయన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సందర్శించారు. అనంతరం అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని కోరారు.

## విద్యార్ధులు సైనికుల వలే క్రమశిక్షణతో మెలగాలి

### - సెంచూరియన్‌లో కార్గిల్ విజయ్ దివస్



నెల్లిమర్ల, జూలై 26 ప్రభాతవార్త : విద్యార్ధులు సైనికుల వలే క్రమ శిక్షణతో మెలగాలని సెంచూరియన్ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి పిలుపు నిచ్చారు. శుక్రవారం సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో సిఎస్ఆర్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్‌దివస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి మాట్లాడుతూ స్వార్ధం ఎరుగని సైనికుల త్యాగాలు మరువలేనివని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ సైనికుల దేశభక్తిని కొనియాడారు. సైనికులు సరిహద్దు ప్రాంతాల్లో గస్తీ కాయడం వల్ల మనం ప్రశాంతంగా ఉండగలుగుతున్నామన్నారు. విద్యార్ధులు వాఘా బోర్డర్, కార్గిల్ స్థలాలను సందర్శించాలని అన్నారు. అనంతరం మాజీ సైనికులు, సెక్యూరిటీ సూపర్‌వైజర్ లక్ష్మణదాసును సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొపెసర పిఎసవి రమణారావు,ఎంఎల్ఎన్ ఆచార్యులు, ఎన్‌సిసి అధికారి డాక్టర్ సతీష్,ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర ఆర్ఎస్ వర్మ, ప్రోగ్రామ్ అధికారులు డీన్ సన్నిదయాళ్,ఎం.శ్రావణి, నారాయణతో పాటు పలువురు ఎన్‌సిసి,ఎన్ఎస్ఎస్ విద్యార్దులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ

మెంటాడ, జూలై 26 ప్రభాతవార్త : మండలంలోని గుర్ల తమ్మిరాజుపేట ఫీల్డ్ అసిస్టెంట్‌ను పలు అవకతవకలు పాల్పడ్డారన్న ఫిర్యాదు మేరకు జిల్లా నీటిపారుదల శాఖ సహాయ సంచాలకులు అరుణ విచారణ జరిపారు. చలుమూరు వెంకటరావు ఏపీవో చిన్నప్పయ్య జెఈ దుర్గాప్రసాద్ టెక్నికల్ అసిస్టెంట్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ మిగులు సీట్లుకు 27న ఇంటర్వ్యూలు

బొబ్బిలి, జూలై 26 ప్రభాతవార్త : బొబ్బిలి ప్రభుత్వ ఐటిఐలో మిగులు సీట్లుకు ఆన్‌లైన్ చేసుకొన్నావారు అడ్మిషన్లుకు ఈనెల 27న 8గంటకు ఒరిజినల్ షర్టిఫికేట్లు తీసుకొని హజరు కావాలని ప్రిన్సిపాల్ జివి రమణారావు తెలియజేసారు. ముందుగా వచ్చి షర్టిఫికేట్లు పరిశీలన చేస్తారన్నారు.

## 4,595 కేజీల బియ్యం సీజ్.. వేలం వేసిన అధికారులు

చీపురుపల్లి, జూలై 26 ప్రభాతవార్త : మండలంలో ఇంతవరకు అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన సీజ్ చేసిన బియ్యాన్ని శనివారం ఉయయం వేలం వేయనున్నట్లు మండల సిఎస్‌డిటి రామారావు గురువారం విలేకర్లకు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు చీపురుపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా గల సివిల్ సప్లయి గొడౌన్ శనివారం ఉదయం 10 గంటలకు నుంచి మద్యాహ్నం ఒంటి గంటవరకు వేలం వేయనున్నట్లు ఆయన తెలిపారు. వేలం పాట నిర్వహించనున్న రైల్వేస్టేషన్ ఎదురుగా సివిల్ సప్లయి గొడౌన్ వద్ద వేలంలో పాల్గొనే ముందు సంబందిత అధికారులకు రెండు వేల రూపాయలు డిపాజ్ చెల్లించి తగు రశీదు పొంది వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## ఎంఆర్ఎన్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



మక్కువ, జూలై 26 ప్రభాతవార్త : మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మావుడి రంగు నాయుడు జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న పద్మశ్రీ థియేటర్ వద్ద మావుడి రంగునాయుడు యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో ఎం.ఆర్.ఎస్. యూత్ సభ్యులు వంద మందికి పైగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొంటారని ఎంఆర్ఎస్ యూత్ సభ్యుడు ఉపేంద్ర అన్నారు.

## ఏడు వాహనాలు వేలం పాట

గరుగుబిల్లి, జూలై 26 ప్రభాతవార్త : మండలంలోని వివిధ సందర్భాలలో పట్టుబడ్డ ఐదు ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు మొత్తం ఏడు వాహనాలు వేలంపాట 2024 జూలై 28 తేదీన ఉయం పది గంటలకు గరుగుబిలి పోలీస్టేషన్ ఆవరణలో వేలంపాటు నిర్వహించనున్న ఎస్ఐ అమ్మనరావు తెలిపారు. ఆసక్తి గలవారు ఆధార్ కార్డుతో తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

## అసెంబ్లీలో వైద్య సమస్యలపై ప్రస్తావించిన ఎమ్మెల్యే



కురుపాం/గుమ్మలక్ష్మీపురం, జూలై 26 ప్రభాతవార్త : గత కొన్ని రోజులుగా ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తొలిసారిగా అసెంబ్లీలో గళం ఎత్తారు. ఈ సమావేశంలో కురుపాం నియోజకవర్గంలో గల ప్రజలు ఎదుర్కొంటున్న వైద్య సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించారు. ప్రదానంగా వర్షకాలం సీజన్ కావడంతో గిరిజన ప్రాంతంలోని డయేరియా, మలేరియా, విషజ్వరాలు ప్రబలుతున్నాయని దీనికి అవసరమైన మందులు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సామాజిక ఆరోగ కేంద్రాల్లో అందుబాటులో లేకపోవడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వాసుపత్రిలో పాము కాటుకు మందులు లేకపోవడంతో ఇద్దరు విద్యార్థులు మృతి చెందడం జరిగిందని గుర్తు చేశారు. దీని ఫలితంగా ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య భద్రత కరువైందని ప్రభుత్వం తిరిగి ప్రభుత్వ ఆశ్రమం పాఠశాలలో ఎఎన్ఎంలను నియమించాలని ఎమ్మెల్యే జగదీశ్వరి అసెంబ్లీలో కోరారు.

## అమ్మవారికి ఆషాడమాస సారే సమర్పణ



చీపురుపల్లి, జూలై 26 ప్రభాతవార్త : చీపురుపలి మండలం శ్రీకాకుళం రోడ్డు నందు వెలసి ఉన్న ఉత్తరాంధ్ర ఇలవేల్పు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ కనకమహలక్ష్మి అమ్మవారి ఆషాడ మాసం సారి సమర్పించే కార్యక్రమం శుక్రవారం ఉదయం అత్యంత వైభవంగా కనుల పండువుగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి సూర్య ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి అంగరంగ వైభవంగా అమ్మవారికి ఆషాడ మాసం సారి సమర్పణ కార్యక్రమం అత్యంత వైభోపేతంగా నిర్వహించారు. అమ్మవారికి తమ తమ ఇళ్ల నుంచి భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో ఘటాలు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గద్దే బాబూరావు, తెలుగుదేశం పార్టీ మండలశాఖ అద్యక్షుడు రౌతు కామునాయుడు, గద్దె అనురాగ్, బాబురావు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి సూర్యప్రకాష్, ఆలే కమిటీ వైస్ చైర్మన్ నూరు వెంకటకుమార్‌స్వామి, వర్తక సంఘం ప్రతినిధులు నూరు కామేష్, ఎస్.వి.జి శ్రీనివాస్ భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాడ్మింటన్ విజేత శ్రీనివాసరావుకు ఘన సత్కారం

### - రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని గ్రామ పెద్దల ఆకాంక్ష



నెల్లిమర్ల,జూలై 26 ప్రభాతవార్త : విజయనగరంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి బాడ్మింటన్ పోటీల్లో 50 ప్లస్ కేటగిరీలో పాల్గొని విజేతగా నిలిచిన జరజాపుపేట గ్రామానికి చెందిన క్రీడాకారుడు తాడుతూరి శ్రీనివాసరావును ఆ గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. గ్రామంలోని సత్యజ్ఞానానంద ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావును దుశ్శాలువ, పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, వక్తలు మాట్లాడుతూ శ్రీనివాసరావు త్వరలో జరుగునున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడంతో పాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికకావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో పాటు టిడిపి నాయకులు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి,మద్దిల సూరిబాబు, జనసేన నాయకులు ఎం.ఎం.నాయుడు, నల్లి బంగారు చంద్రశేఖర్, తుమ్ము వెంకటరమణ,డొంక కృష్ణ, అవనాపు మురళీకృష్ణ,సుంకర ముత్యాలనాయుడు,వైసిపి నాయకులు కనకల హైమావతి, అవనాపు విజయ్‌బాస్కర్, సత్తిబాబు, సాధన యువజన సంఘం ప్రతినిధులు పోలుబోతు దుర్గాప్రసాద్, పసుమర్తి వెంకటరమణ తదితరులు ఎరుబోతు సన్యాసిరావు,పలువురు బాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మంత్రి కొండపల్లి నేడు జిల్లాకు రాక



విజయనగరం, జూలై 26 ప్రభాతవార్త ప్రతినిధి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం జిల్లాకు రానున్నారు. ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ అతిధి గృహంలో ఆయన అందుబాటులో ఉంటారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆయన గజపతినగరంలోని పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. మళ్ళీ సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు ఆయన విజయనగరంలోని జిల్లాపరిషత్ అతిది గృహంలో ఉంటారు.

## ప్రభుత్వం మద్యం షాప్‌ని వేరేచోటికి మార్చాలి



దత్తిరాజేరు, జూలై 26 ప్రభాతవార్త : దత్తిరాజేరు ప్రభుత్వం మద్యం షాపును వేరో చోటకు మార్చాలని గ్రామస్తులు అన్నారు. ఊరు మద్యలో మద్యం దుకాణం పెట్టడం వల్ల షాపు చుట్టుపక్కల ఉన్న కుటుంబాలకు ఇబ్బందిగా ఉందన్నారు. మద్యం తాగేసిన గ్రామస్తులు సీసాలు అక్కడే పడేస్తున్నారని పగిలి కాళ్లకు గుచ్చుకుని ఇబ్బంది కరంగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిల్వ ఉన్న చెత్తను తొలగించి షాపును వేరే చోటకి మార్చాలని చుట్టుపక్కల ప్రజలు కోరుతున్నారు.

## పెదఘూశీలలో ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు



మక్కువ, జూలై 26 ప్రభాతవార్త : మార్కొండపుట్టి పంచాయతీ పరిధిలోని పెదఘూశీ గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మ రంగా చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి పోలి రాజు గ్రామంలో వెంటే ఉండి మురుగు నీరుపై యాంటీ లార్వా ఆపరేషన్ ముందును పిచికారి చేయించారు. శుక్రవారం కారణంగా ఫ్రైడే డ్రైడేను అందరూ తప్పనిసరిగా పాటించాల్సిందిగా ఆరోగ్య శాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సిక్కు, మహిళా పోలీస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సీత, ఆశా వర్కర్లు సిహెచ్‌డబ్ల్యులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన బొలెరో వ్యాన్.. డ్రైవర్ మృతి



దత్తిరాజేరు, జూలై 26 ప్రభాతవార్త : దత్తిరాజేరు మండలంలోని మరడాం జాతీయ రహదారి వద్ద బొలెరో వ్యాన్ అదుపుతప్పి బుచ్చయ్య చెరువులోకి దూసుకువెళ్లడంతో డ్రైవర్ మృతి చెందాడని, మరొక్కరికి గాయాలు అయ్యాని ఎస్.బూర్జువలస ఎస్ఐ లక్ష్మిప్రసన్నకుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. గజపతినగరం నుంచి రామభద్రపురం వైపు వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ లొడగల పైడి నాయుడు (35) మృతి చెందాడు. శివకుమార్ అనే వ్యక్తికి గాయాలవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వ్యక్తి మారికవలస గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం తరలించారు. ఎస్.బూర్జువలస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమరవీరుల త్యాగాలు నేటి యువతరానికి ఆదర్శం కావాలి

వీరఘట్టం, జూలై 26 ప్రభాతవార్త :




కార్గిల్ అమరవీరుల త్యాగాలు నేటి తరం యువతకు ఆదర్శం కావాలని ఎస్సై ఫక్రుద్దీన్ అన్నారు. శుక్రవారం శ్రీగాయత్రి స్కూల్ అండ్ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయదివాస్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. రక్షణకు ప్రాణాలర్పించిన వీర సైనికుల త్యాగాలు మరువలేనివని కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికుల సాహసాన్ని త్యాగాలను యువతకు తెలియజేయల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. 1999 జూలై 26వ తేదీన కార్గిల్ యుద్ధంలో మన సైన్యం సాధించిన విజయానికి గుర్తుగా విజయ దివాస్ జరుపుకుంటున్నట్లు తెలిపారు. దేశ రక్షణకు సైనికులు తమ ప్రాణాలు అర్పించారని, పాకిస్తాన్ దురాక్రమణను తిప్పికొట్టారన్నారు. సైనికులు వారి కుటుంబ సభ్యులు చేసిన త్యాగాల ఫలితంగా దేశం లోపల మనం ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. మనమంతా సైనికుల త్యాగాలను మననం చేసుకోవల్సిన అవసరం ఉందని, దేశ రక్షణ, అభివృద్ధికి యువత పాటుపడాలని తెలిపారు. ముందుగా గాయత్రి కాలేజీ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ లోకేష్, ప్రిన్సిపాల్ సింహాచలం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్ ద్వారా విత్తనాలు వేసే పద్ధతి



బూర్జ, జూలై 26 ప్రభాతవార్త :

మండలంలోని తుడ్డలి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా డ్రమ్ సీడర్ ద్వారా వరి విత్తనాలు జల్లే విధానాన్ని వ్యవసాయశాఖ ఏడి బొడ్డేపల్లి రాజగోపాల్, ప్రకృతి వ్యవసాయ మేనే జర్ రేవతి శుక్రవారం రైతులకు క్షేత్రస్థాయిలో వేస చూపించారు. ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ప్రతి రైతు ఆధునిక పద్ధతులను అవగాహన చేసుకుని ప్రకృతి వ్యవసాయాన్ని చేసినట్లయితే అధిక లాభాలను ఆర్జించవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు సచివాలయ వ్యవసాయ శాఖ సహాయకురాలు సాయి తేజ దొడ్డలి సర్పంచ్ ప్రతినిధి గణపతిరావు, రైతులు ఉన్నారు.

## కాలుజారి మొదటి అంతస్థు నుంచి జారిపడిన విద్యార్థి

కోటబొమ్మాళి, జూలై 26 ప్రభాతవార్త :



స్థానిక కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న వడ్డాపు పూజ ప్రమాదవశాత్తు గురువారం రాత్రి మొదటి అంతస్తు నుంచి కాళ్లు జారి కింద పడింది. దీంతో పూజను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించి పూజ కాలు విరిగిందని ఇక్కడ ఎక్స్‌రే సదుపాయం లేనందున శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అక్కడ నుంచి పూజ తల్లిదండ్రులు మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం మెడికవర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

## తహశీల్దార్ ప్రసాదరావుకు ఆత్మీయ వీడ్కోలు



పాతపట్నం, జూలై 26 ప్రభాతవార్త :

స్థానిక తహశీల్దార్ వైఎస్‌వివి ప్రసాద రావుకు రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన విశాఖ జిల్లా నుంచి ఎన్నికల నేపథ్యంలో పాత పట్నంకు బదిలీపై వచ్చారు. ఎన్నికలు పూర్తికావడంతో రాష్ట్ర ప్రభుత్వం ముందు ఎక్కడ పని చేశారో అక్కడికే పోస్టింగ్ ఇస్తూ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయన విశాఖ జిల్లాకు బదిలీపై వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పాతపట్నం తన కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

## రైల్వే అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో కొల్లు చిరంజీవులు ఘన విజయం

పాతపట్నం, జూలై 26 ప్రభాతవార్త :



ఈస్ట్‌కోస్ట్ రైల్వేలో గురువారం అర్బన్ బ్యాంకు డెలిగేట్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పిడబ్ల్యుఐలు, గేట్ కీపర్‌లు, ట్రాక్ మన్‌లు, క్లర్క్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శుక్రవారం ఆముదాలవలసలో ఎన్నికల కౌంటింగ్ జరిగింది. అనంతరం ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో నౌపడ నుంచి గుణుపూర్ పరిధిలోని ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ అభ్యర్థి కొల్ల చిరంజీవులు శ్రామిక్ కాంగ్రెస్ అభ్యర్థిపై భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. మొత్తం 120 ఓట్లుకు గాను 82 ఓట్లు సాధించారు. భారీ విజయం సాధించిన కొల్ల చిరంజీవులకు శ్రీకాకుళం ఏడిఇఎన్ బివిఎస్ మూర్తి విజయపత్రం అందజేశారు. చిరంజీవులకు నౌపడ నుంచి గుణుపూర్ వరకు గల రైల్వే ఉద్యోగులు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిరంజీవిలు మాట్లాడుతూ ఇంత భారీ మెజార్టీతో నన్ను గెలిపించిన మీ అందరికీ రుణపడి ఉంటానని అన్నారు. మీ అందరికీ అందు బాటులో ఉంటానని, మీకు ఏ కష్టం వచ్చినా, సమస్యలు వచ్చినా తోడుగా ఉంటూ పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## బ్లేడ్‌లెస్ సాంకేతికలతో నూతన శ్రేణి ఏసీలను ప్రవేశపెట్టిన శామ్‌సాంగ్ ఇండియా

టెక్కలి, జూలై 26 ప్రభాతవార్త :

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శామ్‌సంగ్ తన తాజా ఆవిష్కరణ చిల్డ్ వాటర్ ఇండోర్ కేటగిరిలో కొత్త విండ్-ఫ్రీ ఎయిర్ కండిషనర్‌లను ఆవిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త శ్రేణిలో విండ్-ఫ్రీ 360 డిగ్రీ బ్లేడ్‌లెస్ టెక్నాలజీని చిల్డ్ వాటర్ ఆధారిత క్యాసెట్ యూనిట్లలో కలిగి ఉంది. ఇది వినియోగదారులకు డైరెక్ట్ కోల్డ్ డ్రాఫ్ట్ అసౌకర్యం లేకుండా అత్యుత్తమ కూలింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. కొత్త ఫ్యాన్ కాయిల్ యూనిట్ విండ్‌ఫ్రీ ఏసీలు, వాటర్ పైపులు, అనుబంధ వాల్వ్‌లను ఉపయోగించి సెంట్రల్ చిల్డ్ వాటర్ సిస్టమ్ కనెక్ట్ చేయబడ్డాయి. ఈ హైడ్రానిక్ ఫ్యాన్ కాయిల్ యూనిట్లు పెద్ద ప్రదేశాలను వేడి చేయడానికి లేదా చల్లబర్చడానికి కాయిల్స్ ద్వారా వేడి లేదా చల్లటి నీటిని ప్రసరింపజేస్తాయి. ఈ యూనిట్లను సామ్‌సంగ్ ఎయిర్ కూల్డ్, వాటర్ కూల్డ్ చిల్లర్‌లతో ఉపయోగించవచ్చు.

## మండలంలో 18 గ్రామాలకు రోడ్లు మంజూరు చేయాలి



కంచిలి, జూలై 26 ప్రభాతవార్త :

మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో కలిసి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును అమరావతిలో కలిసి కంచిలి మండలంలో పలు సమస్యలు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. ముఖ్యంగా మండలంలో 18 గ్రామాలకు రోడ్లు మంజూరు చేయాలని, ఆర్టీసీ బస్సు సౌకర్యం, గతంలో అర్హత ఉండి తిత్లీ డబ్బులు రాని శ్రీరాంపురం పంచాయతీ రెవెన్యూ గ్రామం కావాలని తదితర వాటి గురించి వినతిపత్రం అందజేశారు. బసవపుట్టుగ-బసవ కొత్తూరుకు రోడ్డు, జాడుపూడి కాలనీ నుంచి గొల్లపుట్టుగ, జాతీయ రహదారి నుంచి చిన్నకొజ్జిరియా గొనపవీధి వరకు రోడ్డు, మకరాంపురం నుంచి కొరికానపుట్టుగ మీదుగా జన్నిపుట్టుగ వరకు రోడ్డు, ఆర్అండ్‌బి రోడ్డు నుంచి ఒరియా నారాయణపురం మీదుగా తలతంపర వరకు రోడ్డు, ఆర్అండ్‌బి రోడ్డు నుంచి ప్రధానపుట్టుగ, తలతంపర నుంచి లండపుట్టుగ మీదుగా సామంతపుట్టుగ వరకు రోడ్డు, జాతీయ రహదారి నుంచి బలియాపుట్టుగ మీదుగా పాత్రపడ వరకు రోడ్డు, ఆర్అండ్‌బి రోడ్డు నుంచి చొట్రాయిపురం, పోతిగుద్ది, ఉప్పరపేట, చిలకలమెట్ట వరకు రోడ్డు, జలంత్రకోట నుంచి మాణిక్యపురం వరకు రోడ్డు, జలంత్రకోట నుంచి మధుపురం కాలనీ, మధుపురం వరకు రోడ్డు, గొల్లకంచిలి నుంచి బురదపాడు మీదుగా అరవసరియాపల్లి వరకు రోడ్డు, మఠంసరియాపల్లి ఆర్అండ్‌బి రోడ్డు నుంచి అరవసరియాపల్లి వరకు రోడ్డు, మఠంసరియాపల్లి ఆర్అండ్‌బి రోడ్డు నుంచి ఏపీ మోడల్ స్కూల్ మీదుగా ధవలేశ్వరం వరకు రోడ్డు, ఉప్పర బొనమాలి నుంచి జెన్నాఘాయి వరకు రోడ్డు, పోలేరు నుంచి గంగాధరపురం వరకు రోడ్డు, పెద్దశ్రీరాంపురం శివాలయం నుంచి ఆర్అండ్‌బి రోడ్డు వరకు రహదారి, అంపురం నుంచి ఘాటి వరకు రోడ్డు మంజూరు చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు.

## లచ్చయ్యపేటలో 60 మందికి వైద్య పరీక్షలు

బూర్జ, జూలై 26 ప్రభాతవార్త :



మండలంలోని కంట్లం పంచాయతీ పరిధిలో ఉన్న లచ్చయ్యపేట గ్రామంలో గుత్తావలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి పైడి రోజా ఎఫ్‌డిపి నిర్వహించి 60 మందికి వైద్య సేవలు అందించారు. వీరిలో కొంత మందికి షుగర్, బిపి వంటి పరీక్షలు కూడా నిర్వహించారు. గర్భిణీలకు ప్రత్యేక వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి తాగునీటి బోర్లు, బావులు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, మురికి కాలువలు వద్ద బ్లీచింగ్ వేయించి పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ రోజా అవగాహన కల్పిస్తూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయని, ప్రతి ఒక్కరు కూడా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల న్నారు. కాచి వడబోసిన నీల్లు మాత్రమే తాగాలని, పాచి పదార్థాలు భుజించరాదని, చేపలు, మాంసాహారాలకు దూరంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో సర్పంచ్ సురపు సుధీర్, సూపర్‌వైజర్లు కె.పద్మావతి, ఎస్.సూర్యనారాయణ, హెల్త్ ఇన్‌స్పెక్టర్ అప్పల, ఎఎన్ఎం సత్యవతి, అంగన్వాడీ టీచర్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజాం పాలకొండ రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు



రాజాం, జూలై 26 ప్రభాతవార్త :

గత వైసీపీ ప్రభుత్వం నిర్వాకంతో రాజాం నుంచి పాలకొండ వెళ్లే రోడ్లు గుంతలుగా ఏర్పడి చెరువులు తలపించే విధంగా తయారయ్యాయి. ఎన్నికల ముందు గత ప్రభుత్వం ఈ రోడ్లకు 20 కోట్లు మంజూరు చేసి పనులు ఆరంభించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ రోడ్ల విషయంలో పట్టణవాసులు వాహనదారులు చాలా ఏళ్లుగా ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కనీసం తాత్కాలిక మరమ్మతులు చేయలేని స్థితిలో ఉండడంతో నరకయాతన అనుభవించామని ఆవేదన చెందారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం సాధించడంతో స్థానిక మాజీ మంత్రి రాజాం తెదేపా ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ ఆదేశాల మేరకు పాలకొండ రోడ్డు తాత్కాలిక మరమ్మతులు చేయాలని ఆర్అండ్‌బి అధికారులకు ఆదేశించడంతో శరవేగంగా పనులు ప్రారంభించి రోడ్లను బాగు చేసే పనిలో నిమగ్నమయ్యారు. రోడ్లును బాగు చేసినందుకు గాను స్థానికులు, వాహనదారులు, కూటమి ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మొబైల్ ఫోన్లతో విలువైన సమయం వృధా

వీరఘట్టం, జూలై 26 ప్రభాతవార్త :



మొబైల్ ఫోన్ వలన విలువైన సమయం దుర్వినియోగం అవ్వడమే కాకుండా, విద్యార్థుల యొక్క ఏకాగ్రత కోల్పోయి భవిష్యత్తు నాశనం అవుతుందని ఎస్సై ఫక్రుద్దీన్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాలలో లెక్చరర్ చెప్పిన పాఠాలు, సూచనలు జాగ్రత్తగా విని ఆచరిస్తే మంచి విజయం సాధించి ఇటు తల్లిదండ్రులకు, అటు గ్రామానికి మంచి పేరు తీసుకు రావచ్చని అన్నారు. సినిమాలలో కనిపించే హిరోల కంటే పోటీ పరీక్షల్లో కష్టపడి ఉద్యోగాలు సాధించిన కళ్ల ముందున్న ఉపాధ్యాయులను గుర్తించి గౌరవించి వార బాటలో నడవాలన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జిఎస్‌వి త్రినాధ, అధ్యాపకులు, మాచర్ల కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్గిల్ విజయ దివాస్ వేడుకలు



ఇచ్ఛాపురం, జూలై 26 ప్రభాతవార్త :


కార్గిల్ విజయదివాస్ సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో వీరమరణం పొందిన సైనికులకు నివాళులు అర్పించారు. సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్ఎం రషీదాసుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీంఖాన్, పీఈటీలు కైలాస్ పండా, రాము తదితరులు పాల్గొన్నారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కతకృష్ణమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కేసీపూరి, ఉపాధ్యాయులు సురేఖ పట్నాయక్, శంకర్, శ్రీధర్, తేజష్, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ సైనికోద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విజయ దివాస్ వేడుకలు నిర్వహించారు. స్వర్ణభారతి ఇంగ్లీష్‌మీడియం విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, బిఎల్.నారాయణ, విశ్వనాథరెడ్డి, శంకర్, మహదేవరెడ్డి, ఢిల్లేస్, సాహు, దుర్గయ్య, జగన్నాధ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ బాలల పురస్కారాలకు

## దరఖాస్తుల గడువు ఆగస్టు 31 వరకు పొడిగింపు

### - ఏపీ ఎస్సీపిసిఆర్ సభ్యులు గొండు సీతారం

ఆముదాలవలస, జూలై 27 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లాలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న 5-18 ఏళ్ల లోపు వయస్సు గల బాలల నుంచి కేంద్ర ప్రభుత్వ స్త్రీ, శిశు సంక్షమ శాఖ సారధ్యంలో రాష్ట్రపతి చేతుల మీదుగా వచ్చే ఏడాది జనవరి 26న జాతీయ ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలల పురస్కారాలను ప్రధానం చేసేందుకు ధరఖాస్తులను జూలై 31 చివరి రోజుగా ప్రభుత్వం గడువు విధించింది. ఈ గడువు పెంపు చేయాల్సిందిగా దేశ వ్యాప్తంగా అందిన విజ్ఞప్తులను పరిశీలనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 31 వరకు ధరఖాస్తుల స్వీకరణకు గడువు కల్పించిందని అన్నారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, విద్య, ధైర్య సాహసాలు, పర్యావరణం,క్రీడలు, కళలు సాహిత్యం, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మొదలైన వాటిలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న భారతదేశ సంతతికి చెందిన బాలలు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో ధరఖాస్తులు చేసుకునేందుకు విరివిగా బాలలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అన్ని జిల్లాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సీతారాం తెలిపారు.

## నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



కోటబొమ్మాళి, జూలై 26 ప్రభాతవార్త :

మండలం సరియాబొడ్డపాడు పంచాయతీ బడ్డిపేట గ్రామానికి చెందిన టెక్కలి నియోజకవర్గ టీడీపీ నాయీబ్రాహ్మణ సాధికారిక కమిటీ కన్వీనర్ పట్నాన భాస్కరరావు శుక్రవారం అమరావతిలో రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గత వైకాపా పాలనలో నాయీబ్రాహ్మణులు చాలా ఇబ్బందులు పడ్డారని ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. వెంటనే మంత్రి అచ్చెన్నాయుడు స్పందించి నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిరని భాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణులు అప్పన్న, కృష్ణారావు తదితరులు ఉన్నారు.

## సామాజిక కార్యక్రమాలతో ఆనందం

ఆముదాలవలస, జూలై 26 ప్రభాతవార్త :



మున్సిపాలిటీలో ఉన్న కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధలకు, వృద్ధులకు, వికలాంగులకు అన్నప్రసాదం కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఫౌండర్ చిగురుపల్లి చిన్ను మాట్లాడుతూ భవిష్యత్తు తరానికి సామాజిక కార్యక్రమాలతో ఆనందం కలుగుతుందని అన్నారు. సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. అనంతరం కొత్తకోట వారివీధిలో నివశిస్తున్న పేడాడ అవినాష్ పుట్టినరోజు సందర్భంగా పలువురికి అన్న ప్రసాదంతో పాటు పలు రకాల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బమ్మిడి రాము, హరీష్, సాయి, రామారావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## అమర జవాన్‌లకు కేంద్ర మంత్రి ఘన నివాళి



శ్రీకాకుళం, జూలై 26 ప్రభాతవార్త :

కార్గిల్ విజయ్ దివాస్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యుద్ధవీరులకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నివాళులర్పించారు. ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ దగ్గర ఆయన శుక్రవారం రజిత్ జయంత్ వర్మ పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతదేశం గర్వంగా సాయుధ దళాల పరాక్రమాన్ని గుర్తించుకున్న రోజని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సైనికులకు నివాళులు అర్పించారు. దేశ రక్షణ కోసం సైనికులు చేసిన త్యాగాలు గుర్తు చేసుకుంటూ ఆయా కుటుంబాలకు తాను కుటుంబ సభ్యుడిలా ఒక సోదరుడిలా అండగా ఉంటానని తెలిపారు.

### విధులకు డుమ్మాకొడుతున్న సచివాలయ సిబ్బంది

## పట్టించుకోని ఉన్నతాధికారులు..!

సంతబొమ్మాళి, జూలై 26 ప్రభాతవార్త :



మండలంలో నరసాపురం సచివాలయంలో శుక్రవారం సిబ్బంది లేకపోవడంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సచివాలయంలో ఉండవల్సిన ఏ సిబ్బంది లేకపోవడం గమనార్హం. సచివాలయంలో 11 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా ఒకరు మాత్రమే మహిళా పోలీస్ దర్శనమిస్తున్నారు. సచివాలయ వ్యవస్థతో గ్రామాలలో ఎన్నో సేవలు అందించి ప్రజలకు మేలు చేయాల్సిన సచివాలయ సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరించడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థాయిలోని సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ లక్ష్యాన్ని సిబ్బంది నీరు గారుస్తున్నారు. ఎవరికి ఏ పని అవసరమైనా సిబ్బందికి ఫోన్ చేస్తేనే వస్తున్నారని లేకపోతే కనిపించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినా సచివాలయ సిబ్బంది మాత్రం ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. దీనిపై ఎంపీడీఓ ప్రేమలీలను వివరణ కోరగా సచివాలయాన్ని పరిశీలించి తగు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

## ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేయాలి



కంచిలి, జూలై 26 ప్రభాతవార్త :

రాష్ట్రంలో మిగిలి ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని గత ప్రభుత్వంలో నిలుపుదల చేసిన పథకాలను తిరిగి మరల కొనసాగించాలని అలాగే ఎస్సీ కార్పోరేషన్‌కు నిధులు మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపాటి పూర్ణచంద్రుడు కోరారు. ఈ మేరకు శుక్రవారం అమరావతిలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కలిసి వినతిపత్రం అందించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## నేడు సీజ్ చేసిన పిడిఎస్ బియ్యానికి వేలం పాట

రాజాం, జూలై 26 ప్రభాతవార్త :

రాజాం సంతకవిటిలో అక్రమంగా పట్టుబడ్డ 19 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని వేలం వేస్తున్నట్లు సివిల్ సప్లయ్ డిటి చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు 2వేలు ధరావత్తు చెల్లించి స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్లు వద్ద సాయంత్రం 4 గంటలకు జరిగే వేలంపాటకు రావాలని సూచించారు.

## ఉచిత పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

### - పశువైద్యాధికారి కిరణ్ కుమార్



కోటబొమ్మాళి, జూలై 26 ప్రభాతవార్త :

వివిధ స్వచ్ఛంద సంస్థలు గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న పశువైద్య శిబిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలం చౌదరి కొత్తూరు గ్రామంలో ఇంటాస్ ఫార్మాస్యూటికల్స్ వారి సౌజన్యంతో డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 112 తెల్లజాతి పశువులకు లంపి స్కిన్ వ్యాధి, ఉచిత ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాలు, 23 ఆవులకు గర్భ సంబంధిత చికిత్సలు, 18 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమాయ సంచాలకులు డాక్టర్ మందా లోకనాథం, పారా సిబ్బంది ముకుందరావు, నారాయణరావులు, ఇంటాస్ ఫార్మా స్యూటికల్స్‌లో బొవిక్యూరా డివిజన్ నుంచి బాలకృష్ణ, ఫెర్టిలైఫ్ డివిజన్ నుంచి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు : ఎస్ఐ



వీరఘట్టం, జూలై 26 ప్రభాతవార్త :

మద్యం తాగి ఎవరైనా వాహనాలు నడిపితే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఫక్రుద్దీన్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో వివిధ కూడలిలో తమ సబ్బందితో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల పలు ప్రమాదాలకు తావిస్తుందని ఇది ఎన్నో కుటుంబాలకు నిరాశ కలిగిస్తుందని, దీని వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసును నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అంతేకాకుండా వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని ఆయన అన్నారు.

## నాణ్యమైన విత్తనాలతోనే వ్యవసాయాభివృద్ధి

వీరఘట్టం, జూలై 26 ప్రభాతవార్త :




నాణ్యమైన విత్తనాలు ఎంపికతోనే వ్యవసాయ అభివృద్ధి జరుగుతుందని దీనిని రైతులు గుర్తెరగాలని ఏడి ఏ.శ్రీనివాస్, భారతి, శారదలు అన్నారు. శుక్రవారం మండలంలోని విక్రమపురం, కిమ్మి గ్రామాల్లో గ్రామీణ విత్తనాభివృద్ధి, ప్రకృతి సేద్యంపై ఏర్పాటు చేసిన సదస్సుల్లో వారు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు అందజేసిన ఫౌండేషన్ విత్తనాలతో రైతులు స్వయంగా విత్తనాలను తయారు చేసుకోవాలని వారన్నారు. అయితే మెలకవలు పాటించడంతో పాటు మూడు పర్యాయాలు కేలీలను ఏరి వేయాలని వారు సూచించారు. దీని వలన నాణ్యమైన సర్టిఫైడ్ విత్తనాలను తయారు చేసుకునేందుకు వీలుంటుందన్నారు. చిట్టపుడివలస గ్రామంలో ఆర్ఎస్‌కెలో 25 ఎకరాల్లో ఎంటియు 1064 ఫౌండేషన్ విత్తనాలను అందజేయడం జరిగిందని వారు తెలిపారు. అలాగే కిమ్మి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా పంటలు పండించేటప్పుడు మెలకువలు పాటించాలని, ఆధునిక పద్ధతిలో వ్యవసాయాన్ని చేయాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని, తద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిటిసి, డిఆర్‌సిల నుంచి ఏడిఎలు శ్రీనివాస్, శారద, భారతిలతో పాటు స్థానిక మండల వ్యవసాయశాఖ అధికార జక్కు సౌజన్య, సర్పంచ్ గురాన రామ్మోహన్‌నాయుడు, విక్రమపురం మాజీ సర్పంచ్ మాచర్ల వెంకటరమణ, సింహాచలం, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

27-7pg10.qxdo/p:27-7pg10.qxd 1/1/02 6:18 AM Page 1



# విశ్వ క్రీడల్లో తెలుగు తేజాలు



## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి 8 మంది

**న్యూఢిల్లీ:** పారిస్‌లోని సెన్ నదిపై అట్టహాసంగా ప్రారంభమైన ఒలింపిక్స్-2024లో తెలుగు తేజాలు వెలుగులు వెదజల్ల నున్నాయి. ఒలింపిక్స్ చరిత్రలో స్టేడియంలో కాకుండా ఆరుబయట నదిలో ఓపెనింగ్ సెర్మనీని నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ నుండి 16 క్రీడాంశాల్లో 69 పతక ఈవెంట్లలో 117 మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. వీరిలో 70 మంది పురుషులు, 47 మంది మహిళ అథ్లెట్లు ఉన్నారు. ప్రపంచ వేదికపై భారత్ ఖ్యాతిని మరింత చాటాలని వీరంతా పట్టులతో ఉన్నారు. కాగా భారత్ నుండి పాల్గొన్న అథ్లెట్లలో 8 మంది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు కావడం విశేషం. వీరు బరిలోకి దిగి ఒత్తిడి అధిగమిస్తే చాలు పతకం సాధించడం ఖాయమే. తెలుగు తేజాల్లో భారత్ స్టార్ షట్లర్ పివీ సింధు హ్యాట్రిక్ ఒలింపిక్ పతకంపై కన్నేసింది. హైదరాబాద్‌లో పుట్టిన సింధు 2016 రియో ఒలింపిక్స్‌లో రజతం, 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గిన ఈమె ఈ సారి కూడా పోడియంపై చోటే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. అయితే ఇటీవల జరిగిన కామెన్వెల్త్ గేమ్స్‌లో గాయపడిన సింధు పునరాగమనంలో గొప్పగా రాణించ లేకపోతోంది. కానీ పారిస్‌లో తన సత్తా చాటి పతకాన్ని దక్కించుకోవాలనే పట్టుదలతో ఉంది. ఇక బ్యాడ్మింటన్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి తూర్పు గోదావరికి చెందిన సాత్విక్‌పై ఎన్నో ఆశలు ఉన్నాయి. చిరాగ్ శెట్టితో కలిసి ఈ సీజన్‌లో ఎన్నో సంచలనాలను సృష్టించాడు. కామెన్వెల్త్‌లో డబుల్స్ విభాగంలో సాత్విక్-చిరాగ్ జోడీ స్వర్ణం, వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం, ఫ్రెంచ్ ఓపెన్‌లో తొలి సూపర్-750 సిరీస్ టైటిల్‌తో పాటు, ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 సిరీస్‌ను ఈ జోడీ నెగ్గింది. ఈ క్రమంలో పారిస్‌లో పతకమే లక్ష్యంగా ఈ జోడీ బరిలోకి దిగుతోంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్‌కు చెందిన నిఖత్ జరీన్ పారిస్ ఒలింపిక్స్‌లో పతకమే ధ్యేయంగా బరిలోకి దిగుతోంది.

బాకింగ్స్‌లో రెండు సార్లు వర్ల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది. కామెన్వెల్త్‌లో స్వర్ణంతో పాటు, ఆసియా క్రీడల్లో బ్రాంజ్ మెడల్‌ను సాధించింది. అలాగే టేబుల్ టెన్నిస్‌లో హైదరాబాద్‌కు చెందిన ఆకుల శ్రీజ పారిస్ ఒలింపిక్స్ బరిలో నిలిచింది. డబ్ల్యూటీటీ కంటెండర్ సింగ్స్ టైటిల్ సాధించిన తొలి భారత్ టీటీ ప్లేయర్‌గా రికార్డు సృష్టించింది. పారిస్ ఒలింపిక్స్‌లో సింగిల్స్, డబుల్స్ ఈవెంట్స్‌లలో పోటీ పడుతోంది.

మరో హైదరాబాదీ అమ్మాయి ఈషా సింగ్ షూటింగ్ విభాగంలో పోటీపడుతోంది. ఇక 100 మీటర్ల హర్డిల్స్‌లో ఎపిలోని విశాఖపట్నంకు చెందిన యర్రాజి జ్యోతి బరిలోకి దిగుతోంది. ఒలింపిక్స్‌లో 100 మీటర్ల హార్డిల్స్‌లో పోటపడుతున్న తొలి భారత అథ్లెట్‌గా ఆమె రికార్డులకు ఎక్కింది. ఆసియా, అంతర్జాతీయ పోటీల్లో 10 పతకాలు, రెండు కామన్వెల్త్ పతకాలు, జాతీయ పోటీల్లో 10 పతకాలను సాధించింది. 4+400 రిలే ఈ వెంట్‌లో ఎపిలోని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన దండి జ్యోతిక శ్రీ భారత్‌కు ప్రాతినిధ్యం వహించనుంది. రెండు అంతర్జాతీయ పతకాలు, ఆరు జాతీయ పతకాలు సాధించింది.

కాగా ఎపి లోని విజయవాడకు చెందిన ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ గత ఏడాది ఆసియా క్వాలిఫయర్స్‌లో సత్తాచాటి ఒలింపిక్స్ బెర్తు పట్టేశాడు. గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తున్నాడు. ఆర్చరీలో దేశానికి తొలి పతకం లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాడు.



# మహిళల ఆసియా కప్ ఫైనల్స్‌కు టీమిండియా

### 10 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిన బంగ్లాదేశ్

**న్యూఢిల్లీ:** మహిళల ఆసియా టి20 కప్-2024లో టీమిండియా హవా కొనసాగుతోంది. గ్రూప్ దశలో హ్యాట్రిక్ విజయాలతో అజేయంగా నిలిచిన భారత్ మహిళల జట్టు సెమీ ఫైనల్లోనూ అదే జోరును కొనసాగించింది. డంబ్లూ వేదికగా శుక్రవారం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఆల్ రౌండ్ ప్రదర్శనతో బంగ్లాదేశ్‌ను భారత్ చిత్తుగా ఓడించింది. 10 వికెట్ల తేడాతో గెలుపొంది ఫైనల్‌కు దూసుకెళ్లింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 81 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని హర్మన్ ప్రీత్ కౌర్ సేన 11 ఓవర్లలోనే ఒక్క వికెట్ కోల్పోకుండా 83 పరుగులతో ఛేదించింది. ఓపెనర్లు స్మృతి మంధాన 39 బంతుల్లో 55 పరుగులు, 9 ఫోర్లు, ఒక సిక్స్‌తో చెలరేగింది. ఇక షఫాలీ వర్మ 28 బంతుల్లో 26 పరుగులు, 2 ఫోర్లు చేసి మ్యాచ్‌ను ముగించింది. ఇక బంగ్లా పతనాన్ని శాంచిన బౌలర్ రేణుకా సింగ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 80 పరుగులు చేసింది. కెప్టెన్ నిగర్ సుల్తానా 32 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఓపెనర్లు దిలారా అక్తర్ 4 బంతుల్లో 6 పరుగులు, ముర్షిదా ఖతున్ 9 బంతుల్లో 4 పరుగులు, ఇషామ్ తంజిమ్ 10 బంతుల్లో 8 పరుగులు, రుమనా అహ్మద్, రబియా ఖతున్ చెరో ఒక్కొక్క పరుగు, రితు మోని 5 పరుగులు, షోర్నా అక్తర్ 19 పరుగులు చేయగా, నహిదా అక్తర్, మర్ఫా అక్తర్ ఒక్క పరుగు కూడా చేయకుండా ఔటయ్యారు.

టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేస్తూ ప్రత్యర్థిని ఉక్కిరి బిక్కిరి చేశారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 80 పరుగులకే బంగ్లాదేశ్ జట్టు కుప్పకూలింది. రేణుకా సింగ్, రాధా యాదవ్ చెరో 3 వికెట్లు, పూజా వస్త్రకార్, దీప్తి శర్మ తలో 1 వికెట్ పడగొట్టారు. కాగా ఈ టోర్నీలో ఓటమి లేకుండా దూసుకెళుతున్న టీమిండియా తాజా విజయంతో ఫైనల్‌లో అడుగు పెట్టింది. ఇక రెండో సెమీఫైనల్ విజేతతో టీమిండియా ఆదివారం ఫైనల్‌లో తలపడనుంది.

# ఆటగాళ్ల కొనుగోలు బడ్జెట్ రూ.130 కోట్లు!




### రిటైన్ చేసుకునందుకు 6 గురికి మాత్రమే ఛాన్స్

### 31న ఫ్రాంచైజీలతో బిసిసిఐ భేటీ

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 మెగా వేలం మరి కొద్ది నెలల్లో జరనుంది. ప్రతీ మూడేళ్లకు జరిగే ఈ మెగా వేలంలో ఆటగాళ్ల కొనుగోలుకు ఫ్రాంచైజీల బడ్జెట్‌ను 120 నుండి 130 కోట్ల రూపాయల వరకూ పెంచే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. దీంతో పాటు ఆటగాళ్ల రిటైన్ల సంఖ్య, వేలం కాల పరిమితి తదితర అంశాలపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కీలక మార్పులు చేసే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈ మేరకు వీటికి సంబంధించిన డిమాండ్లను ఇప్పటికే ఫ్రాంచైజీలు బిసిసిఐ ముందుంచాయి. ఈ నేపథ్యంలో వీటిపై చర్చించేందుకు ఈ నెల 31వ తేదీన ఫ్రాంచైజీలతో బిసిసిఐ సమావేశాన్ని నిర్వహించనుంది. ఇందులో మొత్తం 10 ఫ్రాంచైజీల యజమానులు పాల్గొనున్నారు. ఈ సమావేశ ఎజెండాను ఇప్పటికే ఫ్రాంచైజీల నిర్వహకులకు పంపించింది. ఈ సమావేశం జరిపే వేదిక ఇంకా ఖరారు కానప్పటికీ ముంబయిలోని వాంఖడే స్టేడియం కాంప్లెక్స్‌లోని బిసిసిఐ ప్రధాన కార్యాలయం క్రికెట్ సెంటర్‌లో ఏర్పాటు చేసే వీలుంది. కాగా 2022లో మారిన నిబంధన ప్రకారం ఐపీఎల్ 2018 మెగా వేలం సమయంలో ఫ్రాంచైజీలు 5 గురు ఆటగాళ్ల వరకూ రిటైన్ చేసుకోవచ్చు. ఇందులో వేలం నుండి నేరుగా 3 గురు ఆటగాళ్లను, మిగిలిన ఇద్దరిని రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) కార్డ్‌ను ఉపయోగించి తీసుకోవచ్చు. అయితే 2022లో గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీలు కొత్తగా ప్రవేశించాయి. దీంతో నిబంధనల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఆర్‌టీఎం కార్డ్ ఆప్షన్ తొలగించారు. కేవలం 4 గురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు. అయితే ఇప్పుడు ఈ సంఖ్యను 8 మందికి పెంచాలని తాజాగా ఫ్రాంచైజీలు డిమాండ్ చేస్తున్నాయి. కానీ రిటైన్ చేసుకునే ఆటగాళ్ల సంఖ్యను 5 లేక 6 గురికి పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఫ్రాంచైజీలు డిమాండ్ చేస్తున్నట్లు ప్రతీ జట్టుకు 8 మంది ప్లేయర్లను ఉంచుకునే అవకాశం ఇస్తే ఇతర దేశాలు, భారత్‌కు చెందిన 80 మంది బెస్ట్ ప్లేయర్లు వేలం భాగం అయ్యే అవకాశాలు ఉండవు. దీంతో మెగా వేలంపై ఆసక్తి పోయే వీలుందని బిసిసిఐ భావిస్తోంది. అలాగే ఈ సమావేశంలో ఫ్రాంచైజీల బడ్జెట్‌ను పెంచే వీలుంది. గత వేలంలో ఆస్ట్రేలియా ఆటగాళ్లు మిచెల్ స్టార్క్, పాట్ కమ్మిన్స్ వరుసగా 24.75 కోట్ల రూపాయలు, 20.50 కోట్ల రూపాయలకు అమ్ముడు పోయారు. టోర్నమెంట్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాళ్లుగా నిలిచారు.

# రంజీ ట్రోఫీ టీమ్ కెప్టెన్‌గా రుతురాజ్

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ-2024-25 సీజనుకు గాను మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఎంసిఎ) 28 సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసింది. ఈ సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జట్టుకు కెప్టెన్‌గా స్టార్ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్‌ను నియమించింది. గత సీజన్‌లో మహారాష్ట్ర జట్టుకు సారథ్యం వహించిన కేదార్ జాదవ్ ఈ ఏడాది జూన్‌లో అన్ని ఫార్మాట్ల క్రికెట్లకు గుడ్ బై చెప్పేశాడు. ఈ క్రమంలోనే మహారాష్ట్ర జట్టు కెప్టెన్‌గా రుతురాజ్ ఎంపికయ్యాడు. గత రంజీ సీజనులో మహారాష్ట్ర జట్టు దారుణ ప్రదర్శన కనపరచింది. దీంతో ఈ ఏడాది సీజనులో కొత్త కెప్టెన్, కోచ్‌తో మహారాష్ట్ర బరిలోకి దిగింది. మహారాష్ట్ర జట్టుకు హెడ్ కోచ్‌గా సులక్షణ కులకర్ణి వ్యవహరించనున్నాడు. గతంలో తమిళనాడు జట్టుకు సులక్షణ కోచ్‌గా పనిచేశాడు. ఇక రుతురాజ్ కెప్టెన్‌గా అనుభవం ఉంది. అతడు ఇప్పటిక మహారాష్ట్ర జట్టుకు పరిమితి ఓవర్ల క్రికెట్‌లో సారథ్యం వహిస్తున్నాడు. అదే విధంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూర్ కింగ్స్ టీమ్‌కు కెప్టెన్‌గా కూడా రుతురాజ్ ఉన్నాడు. అంతేకాకుండా అతడి సారథ్యంలోనే భారత్ జట్టు ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సొంతం చేసుకుంది. రుతురాజ్ చివరగా భారత్ తరపున జింబాబ్వే సిరీస్‌లో ఆడాడు. ఈ సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన కనపరచినప్పటికీ శ్రీలంక పర్యటనకు అతడికి భారత్ జట్టులో చోటు దక్క లేదు. అతడిని కాదని రియాన్ పరాగ్, శివమ్ దూబే వంటి వారికి చోటు ఇవ్వడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఐదు రోజుల వరుస నష్టాల అనంతరం దలాల్ స్ట్రీట్‌లో మళ్లీ కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. ఐటి స్టాక్స్ సూచీలను ముందుకు నడిపించాయి. ముఖ్యంగా కనిష్టాల వద్ద కొనుగోళ్ల వ్యూహం, ఇన్ఫోసిస్, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి స్టాక్స్ రాణించాయి. ఈ క్రమంఒలనే సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ 24,800 ఎగువన ముగిసింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్‌ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6.92 లక్షల కోట్లు పెరిగి రూ.456.74 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ 80,158.50 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కొనుగోళ్ల ఉత్సాహంతో ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,427.18 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 1,292.92 పాయింట్లు జంప్ చేసి 81,332 పాయింట్ల వద్ద స్థిరపడింది.



నిఫ్టీ కూడా 428.85 పాయింట్లు పెరిగి 24,834.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.64గా ఉంది. నెస్లే ఇండియా మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 81.95 డాలర్లు, ఔన్స్ బంగారం ధర 2,372 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ రెండో త్రైమాసికంలో అంచనాలను మించి రాణించడం వంటి స్టాక్స్‌లో కొనుగోళ్ల ఉత్సాహానికి కారణమైంది. సాధారణంగా ఐటి కంపెనీలకు మెజారిటీ ఆదాయం అమెరికా నుంచే వస్తుండడం ఇందుకు నేపథ్యం. కనిష్టాల వద్ద కొనుగోళ్లు మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్ వంటి షేర్లు కలిపి సెన్సెక్స్ 500 పాయింట్ల మేర పరుగులు తీయడానికి కారణమయింది.

## బోనస్ షేర్లను ప్రకటించిన రాధాకిషన్ దమానీ

**ముంబై, జులై 26:** రాధాకిషన్‌దమానీ ఇన్వెస్ట్ చేసిన విఎస్‌టి ఇండస్ట్రీస్ తన పెట్టుబడిదారులకు పెద్ద శుభవార్త వెల్లడించింది. ప్రస్తుతం కంపెనీలో షేర్లు కలిగిఉన్న వ్యక్తులకు 10:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇవ్వడానికి ఆమోదించింది. కంపెనీ ప్రతి ఒక్క షేరుకు 10 బోనస్ షేర్లను అందించాలని నిర్ణయించింది. కంపెనీ తన ఇన్వెస్టర్లకు ఉచితంగా బోనస్ షేర్లను బహుమతిగా ఇవ్వడం ఇదే తొలిసారి. ఇందు కోసం రికార్డు తేదీని ఆగస్టు 30గా నిర్ణయించింది. ప్రముఖ ఇన్వెస్టర్ల రాధాకిషన్ దమానీ విఎస్‌టి ఇండస్ట్రీస్‌పై పెద్ద పందెం వేశారు. రాధాకిషన్ దమానీ ఇటీవలే విఎస్‌టి ఇండస్ట్రీస్‌లో తన వాటాను తగ్గించుకున్న విషయం విదితమే. వాస్తవానికి కంపెనీ బోనస్ షేర్ల ప్రకటనకు ముందు దమానీ కంపెనీలో ఉన్న 2.26 శాతం వాటాను బ్లాక్ డీల్స్ ద్వారా విక్రయించింది. విఎస్‌ఇలో వాటాలను విక్రయించిన తర్వాత కూడా దమానీకి 35శాతంను కలిగిన అతిపెద్ద వాటాదారుడిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం దమానీ కంపెనీలో 5,35,185 షేర్లను కలిగి ఉన్నారు. దమానీ తనపెట్టుబడి సంస్థలైన బ్రైట్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్స్, డెరైవ్ ట్రేడింగ్ అండ్ రిసార్ట్స్, దమానీ ఎస్టేట్ అండ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా విఎస్‌టి ఇండస్ట్రీస్‌లో వాటాలను హోల్డ్ చేస్తున్నారు. వాస్తవానికి కంపెనీ బోనస్ షేర్లను ప్రకటించిన తర్వాత కంపెనీ షేర్లలో మంచి పెరుగుదల నమోదైంది. సిగరెట్, పొగాకు ఉత్పత్తుల పరిశ్రమకు అనుబంధంగా ఉన్న విఎస్‌టి ఇండస్ట్రీస్ షేర్లు శుక్రవారం ఏడు శాతానికి పైగా పెరిగి రూ.4,290కి చేరాయి. దీనికి తోడు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో పొగాకు ఉత్పత్తులపై పన్ను రేట్లను పెంచకపోవడంతో ఈ రంగంలోని కంపెనీల షేర్లు భారీగా లాభపడ్డ విషయం విదితమే.



## వచ్చే పదేళ్లలో ఈ ఉద్యోగాలుండవ్

### లింక్డ్‌ఇన్ సహ వ్యవస్థాపకుడి అంచనా

**న్యూఢిల్లీ, జులై 26:** వచ్చే పదేళ్లలో 9 టూ 5 ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రభావం ఉందని లింక్డ్‌ఇన్ సహ వ్యవస్థాపకులు రీడ్ హాఫ్‌మన్ అన్నారు. 2034 నాటికి ఏఐ మానవ జీవితాన్ని మరింత సులభతరం చేస్తుందని ఆయన తెలిపారు. ఆ క్రమంలో వర్క్‌ఫోర్స్ విధానంలో చాలా మార్పులు వస్తాయన్నారు. ఏఐ ఉపయోగంతో మానవులకు పని భారం తగ్గవచ్చని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇలాంటి సమయంలో మరింత సృజనాత్మకతపై దృష్టి పెట్టాలన్నారు. వాటిలో ప్రధానంగా ఏఐ పద్ధతులు, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, ఆటోమేషన్ వంటి అనేక అంశాలను నేర్చుకుని మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. అలా చేయడం ద్వారా ఒకే సమయంలో అనేక చోట్ల పని చేసుకునే వెసులుబాటు వస్తుందన్నారు. ఇదే సమయంలో డేటా గోప్యత వంటి సమస్యలు కూడా ఆందోళన కలిగించే అవకాశం ఉందన్నారు.



# భారత్‌లో ఐప్యాడ్ తయారీ!

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, జులై 26:** భారత్‌లో ఆపిల్ ఉత్పత్తులను తయారు చేస్తున్న ఫాక్స్‌కాన్ తన కార్యకలాపాలను విస్తరించాలని యోచిస్తోంది. ప్రస్తుతం తమిళనాడు యూనిట్‌లో ఆపిల్ ఐఫోన్‌లను తయారుచేస్తున్న కంపెనీ త్వరలో ఐప్యాడ్‌లను కూడా అసెంబుల్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ఈ మేరకు త్వరలో కంపెనీ నుంచి ప్రకటన విడుదల కావొచ్చని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారులు తెలిపారు. ఆపిల్ భారత్‌లో మరిన్ని ఉత్పత్తులను తయారుచేసేందుకు ఆసక్తిగా ఉందని గతంలోనే ప్రకటించింది. ఇప్పటికే ముంబై, ఢిల్లీలో ప్రత్యేకంగా ఆపిల్ అవుట్‌లెట్లను ప్రారంభించింది. తమిళనాడులో ఫాక్స్‌కాన్ ద్వారా ఐఫోన్‌లను తయారు చేస్తోంది. ఆ యూనిట్‌లోని పరికరాల్లో కొన్నింటిని అప్‌గ్రేడ్ చేసి ఐప్యాడ్‌లను తయారు చేయవచ్చని నిపుణులు సూచించినట్లు తెలిసింది. అందుకు సంస్థ కూడా ఆమోదం తెలిపిందని కొందరు అధికారులు చెప్పారు. త్వరలో దీనిపై కంపెనీ స్పష్టతనిచ్చే అవకాశం ఉంది. ఆపిల్ ఉత్పత్తుల తయారీకి సంబంధించి పూర్తిగా చైనాపైనే ఆధారపడకుండా విభిన్న ప్రదేశాలను ఎంచుకుంటున్నారు. అందులో భాగంగా ఐప్యాడ్ తయారీలో కొంత భాగాన్ని గత సంవత్సరంలో వియత్నాంకు మళ్లించారు. తమిళనాడులో కొత్త యూనిట్ కోసం భారత్‌కు చెందిన ఓ సంస్థ రూ.1,200 కోట్లు వెచ్చిస్తున్నట్లు ఫాక్స్‌కాన్ ఫిబ్రవరిలో ప్రకటించింది. బడ్జెట్ 2024-25లో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 20శాతం నుంచి 15శాతానికి తగ్గిస్తున్నట్లు చెప్పారు. దాంతో దేశీయ తయారీకి ప్రోత్సాహం లభించనుంది. ఆపిల్ సంస్థ ఫాక్స్‌కాన్ ద్వారా భారత్‌లో ఐప్యాడ్‌ల ఉత్పత్తి ప్రారంభిస్తే స్థానికంగా మరింత మంది ఉపాధి పొందుతారని నిపుణులు చెబుతున్నారు. దాంతోపాటు అంతర్జాతీయంగా భారత్‌లో తయారైన

## ఎస్‌కెవిఎన్ లిమిటెడ్ షేర్ల ర్యాలీ

**ముంబై, జులై 26:** ఎనర్జీ రంగంలో పనిచేస్తున్న అనేక కంపెనీల షేర్లు ప్రస్తుతం స్వర్ణయుగాన్ని చూస్తున్నాయి. ఈ కంపెనీలకు బంగారు సమయం ఇంకా ముందుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమం లో కంపెనీలు భారీ ఆర్డర్లను చేజిక్కించుకుంటూ ముందుకు సాగుతున్నాయి. ఎనర్జీ కంపెనీ ఎస్‌జెవిఎన్ లిమిటెడ్ షేర్లు శుక్రవారం ఇంట్రాడేలో దాదాపు 14శాతం లాభపడ్డాయి. వాస్తవానికి ఈ భారీ పెరుగుదలకు కారణం కంపెనీ రూ.14వేల కోట్లు విలువైన కొత్త ఆర్డర్ పొందటమని తెలుస్తోంది. వాస్తవానికి ఈశాన్య రాష్ట్రాల నుంచి కంపెనీ ఈ మెగా ఆర్డర్ పొందింది. మిజోరం ప్రభుత్వం డార్జ్ లూయి పంప్డ్ స్టోరేజీని కంపెనీకి అప్పగించినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్స్‌లో ఎస్‌జెవిఎన్ లిమిటెడ్ తెలిపింది. తువై నదిపై కంపెనీ 2400 ఎండబ్ల్యూ పనిని పొందిం ది.

## చైనాలో తగ్గిన ఐఫోన్ విక్రయాలు..

**బీజింగ్, జులై 26:** స్మార్ట్‌ఫోన్ దిగ్గజం ఆపిల్ ఐఫోన్ అమ్మకాలు చైనాలో క్రమంగా తగ్గుతున్నాయి. ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడిసి) డేటా ప్రకానం, చైనీస్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో తీవ్రమైన పోటీ కారణంగా నాలుగు సంవత్స రాలలో మొదటిసారిగా ఆపిల్ మొదటి ఐదు ర్యాంకుల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది అక్కడి స్థానిక కంపెనీల నుంచి వస్తున్న పోటీ కారణంగా ఐఫోన్ విక్రయాలు గతంతో పోలిస్తే చాలా వరకు తగ్గాయి. జూన్ త్రైమాసికంలో మొత్తం చైనా స్మార్ట్‌ఫోన్ షిప్‌మెంట్‌లు సంవత్స రానికి 8.9శాతం పెరిగి 71.6 మిలియన్ యూనిట్లకు చేరుకోగా, వీటిలో వివో, హువాయి, గ్జియామీ వంటి కంపెనీల వాటా ఎక్కువగా ఉంది. హువాయి, గ్జియామీ పుంజుకోవడంతో ఆపిల్‌కు తీవ్ర దెబ్బ తగిలింది. చైనా ప్రభుత్వ డేటా ప్రకారం, ఏప్రిల్, మేలో ఆపిల్ షిప్‌మెంట్‌లో 40శాతానికిపైగా పెరుగుదల ఉండగా, స్థానిక కంపెనీలకు ఆదరణ పెరగడంతో గతనెలలో ఐఫోన్ విక్రయాలు పడిపోయాయి.










Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.